RNI.No.TELTEL/2000/00272

ASHISH MEDIA SERVICES (AMS)
You can download news from our 'AMS News Agency'
Logon to our website and registar.
www.ashishmediaservices.blogspot.com
Contant No. :9247698676

Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 28 ‖ సంచిక :61 ‖ హైదరాబాద్ ‖ సోమవారం, మార్చి 24, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12

## శ్రీరామనవమి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలను
# ఘనంగానిర్వహించాలి

- అంచనాకు మించి భక్తులు వేడుకలకు హాజరయ్యే అవకాశం భారీ ఏర్పాట్లు చేయండి
- వేడుకలకు సిద్ధమవుతున్న మిథిలా స్టేడియం పరిశీలన ప్రజా పాలనలో సర్వమతాల సముద్ధరణకు ప్రభుత్వం కట్టుబడిఉంది.
- తెలంగాణ ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని చాటేలా దేవాలయాల అభివృద్ధి రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



భద్రాచలం : దక్షిణ అయోధ్య అయిన భద్రాచలంలో సీతా రాముల కల్యాణ ఉత్సవాన్ని తెలుగు రాష్ట్రాల్లో కోట్లాది ప్రజలు భక్తి తో వీక్షిస్తారని , ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ మొదటి వారంలో జరిగే శ్రీ రామనవమి మహోత్సవానికి తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని , ఈసారి అంచనాకు మించి భక్తులు కూడా ఎక్కువగా హాజరయ్యే అవకాశం ఉందని కావున ఎవరికీ అసౌకర్యం కలగకుండా భారీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నవమి ఏర్పాట్ల పై మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్ అండ్ బి, విద్యుత్, ఆర్ డబ్ల్యూ ఎస్, శానిటేషన్, హెల్త్, రవాణా, ఫైర్, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులను నవమికి జరుగుతున్న ఏర్పాట్లపై వివరాలను అడిగి మంత్రి తెలుసుకున్నారు. అంతకు ముందు నవమి వేడుకలకు సిద్ధమవుతున్న మిథిలా స్టేడియాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్, అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని చాటేలా దేవాలయాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు తెలంగాణ అన్ని జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. అందుకనుగుణంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మూడు రోజుల్లో మాడవీధుల విస్తరణకు అవసరమైన స్థల సమీకరణకు డబ్బులు చెల్లించి, శ్రీరామనవమి రోజున ముఖ్యమంత్రి చేతుల మీద గా మాడవీధుల విస్తరణ పనులు ప్రారంభోత్సవ కార్యక్రమం చేపడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

వేసవి అధికంగా ఉన్నందున మంచినీటి కేంద్రాలు, మజ్జిగ పంపిణీ కేంద్రాలను అధికంగా ఏర్పాటు చేయాలన్నారు. స్నానఘట్టాలను, ఆలయ పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర స్థాయి అధికారులు, వివిధ రంగాల ప్రముఖులు హాజరుకానున్న నేపథ్యంలో పార్కింగ్ కు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. వేడుకలకు హాజరయ్యే అతిథులందరికీ కావాల్సిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వీలైనన్ని ఎక్కువగా ప్రాథమిక చికిత్సా కేంద్రాలు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. కల్యాణం అనంతరం స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా దర్శన భాగ్యం కల్పించాలని తెలిపారు. ట్రాఫిక్ కు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అగ్ని ప్రమాదం జరగకుండా ముందుగానే ఫైర్ ఇంజన్లు అందుబాటులో ఉంచుకుని నవమి ఉత్సవాలను అట్టహాసంగా జరపాలని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక ఆర్డీవో దామోదర్ , వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రాములోరి పెండ్లికి రండి..

## సీఎంకు భద్రాచలం సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అర్చకులు, అధికారుల ఆహ్వానం

హైదరాబాద్ :శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో నిర్వహించబోయే సీతారామచంద్రస్వామి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలకు రావాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆ దేవస్థానం అర్చకులు,

అధికారులు ఆహ్వానించారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో వారు ఆదివారం హైదరాబాద్‌లో సీఎంను కలిసి ఈ మేరకు ఆహ్వానించారు. ముఖ్యమంత్రితోపాటు ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును కూడా వారు ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... ఆలయ అభివృద్ధికి సంబంధించి అవసరమైన భూసేకరణ, ఇతర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, భద్రాచలం ఆలయ ఈవో రమాదేవి, ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

# కేరళ రాజధాని తిరువంతపురంలో దళిత ప్రగతి సదస్సు

- ♦ దళిత ప్రగతి సదస్సును ప్రారంభించిన కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్
- ♦ హాజరైన మంత్రి సీతక్క
- ♦ మంత్రి సీతక్క మాట్లాడుతూ..
- ♦ నమస్కారం కేరళ, కేరళ గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్....




హైదరాబాద్ : ఈ రోజు మీ ముందు నిలబడి, అణగారిన మరియు బలహీన వర్గాల వాణి వినిపించడానికి గర్విస్తున్నాను. ఒక ఆదివాసి మహిళా గా మా అణగారిన వర్గాలు ఎదుర్కొనే కష్టాలు, అన్యాయాల్ని ప్రత్యక్షంగా ఎదుర్కొన్న నేను, ఈ రోజు మీ ముందు అధికారానికి ఉదాహరణగా నిలబడ్డాను.

మూడు సార్లు ఏంఎమ్మెల్యే గా గెలవడమే కాదు, ఈ రోజు పంచాయత్ రాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్, మహిళా స్త్రీ సంక్షేమం మంత్రి గా ఉన్నాను. ఈ ప్రయాణంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నాను.

మనం దళితుల హక్కుల కోసం మాట్లాడుతున్న ఈ సమయంలో, మన పోరాటాలు సమానత్వం, సామాజిక న్యాయం మాత్రమే ఉండకూడదు. మనం సమాజం లోతుగా చొచ్చుకొని ఉన్న వ్యవస్థీకృత అణచివేత పైన పోరాడాల్సిన సమయం వచ్చింది. అదే సమయంలో మనం సాధించిన విజయాల్ని సంబరంగా చేసుకోవలసిన అవసరం కూడా ఉంది. ఆ విజయాలు ఎంత చిన్నవి అయినా సంబరంగా జరుపుకోవాలి, ఎందుకంటే అమరుల త్యాగాల్ని, వారు సాధించిన విజయాల్ని స్మరించాల్సిన అవసరం ఉంది. అయ్యంగర్ పోరాటం మొదలు నంగేలీ వరకు ఎన్నో పోరాటాలు చేశారు. వారు భావి తరాల బాగు కోసం పని చేశారు. ఈ దేశ దళిత ఆదివాసులుగా, మనకి ఒక గొప్ప ప్రతిఘటన మరియు విప్లవ చరిత్ర ఉంది. బ్రిటిష్ మొదలు ఈ రోజు కి మార్పు కోసం చేస్తున్న అస్తిత్వ ఉద్యమాలు అందులో భాగమే. ఈ చరిత్ర నుండి మనం స్ఫూర్తి పొంది, సమసమాజం కోసం పోరాడాల్సిన అవసరం ఉంది. మానవాళి చరిత్రలో, దళితులుగా మనం ఎన్నో చీకటి రోజుల్ని చూసాం. కానీ, ప్రతీసారి ఎదురొడ్డి నిలబడ్డాం. పోరాట పటిమను ఒకరికి ఒకరం సహాయం చేసుకుంటూ భావి తరాలకు మంచి భవిష్యత్ కోసం పాటుపడదాం.

# పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

- ఇజ్రాయెల్ దాడిలో హమాస్ కీలక రాజకీయ నేత హతం
- హమాస్ రాజకీయ నాయకుడు సలాహ్ అల్‌బర్దావిల్, ఆయన భార్య హతం
- బందీలను విడిచిపెట్టకుంటే గాజాలోని భూభాగాలను ఆక్రమిస్తామని హెచ్చరిక
- తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఇజ్రాయెల్‌కు హమాస్ హెచ్చరిక

దైర్ అల్‌బలాహ్ (గాజా స్ట్రిప్) : కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందన్న కారణంతో హమాస్‌పై వరుస దాడులతో విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్ తన జోరును మరింత పెంచింది. తాజాగా శనివారం రాత్రి పొద్దుపోయిన తరువాత దక్షిణ గాజా స్ట్రిప్ పరిధిలో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో హమాస్‌కు చెందిన కీలక రాజకీయ నాయకుడు, అక్టోబర్ 7 నాటి ఊచకోత సూత్రధాని సలాహ్ అల్‌బర్దావిల్ సహా కనీసం 19 మంది పాలస్తీనియన్లు హతమయ్యారు. హమాస్ ఈ విషయాన్ని ధ్రువీకరించింది. ఇజ్రాయెల్ దాడుల్లో హమాస్ గ్రూప్ రాజకీయ కార్యాలయంలో సభ్యుడుగా ఉన్న బర్దావిల్, ఆయన భార్య మరణించినట్లు పాలస్తీనా మీడియా తొలుత వెల్లడించింది. ఆ తరువాత హమాస్ మీడియా సలహాదారు తాహెర్ అల్ నోనో కూడా సోషల్ మీడియా ద్వారా ఈ విషయాన్ని నిర్ధారించారు.



బర్దావిల్, ఆయన భార్య వారి స్థావరంలో ప్రార్థనలు చేస్తున్న సమయంలో ఇజ్రాయెల్ జరిపిన క్షిపణి దాడుల్లో మరణించినట్లు అల్ నోనో తెలిపారు. ఇజ్రాయెల్, హమాస్ మధ్య జరిగిన తొలి దశ కాల్పుల విరమణ ఉల్లంఘనకు గురైందంటూ ఇజ్రాయెల్ మళ్లీ కాల్పులతో విరుచుకుపడుతోంది. గత మంగళవారం గాజాపై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో 400 మందికి పైగా మృతి చెందారు. వారిలో ఎక్కువ మంది మహిళలు, చిన్నారులే ఉన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం మార్పులను హమాస్ తిరస్కరించడంతోనే దాడులకు ఆదేశించినట్లు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తెలియజేశారు. కాగా, ఇజ్రాయెల్ దాడులను హమాస్ తీవ్రంగా ఖండించింది. ఇందుకు ప్రతిగా ఇజ్రాయెల్ భారీ మూల్యం చెల్లించుకోవలసి ఉంటుందని హమాస్ హెచ్చరించింది. కాగా, గురువారం ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 85 మంది మృతిచెందారు. బందీలను విడిచిపెట్టకుంటే గాజాలోని భూభాగాలను ఒక్కొక్కటిగా ఆక్రమిస్తామని ఇజ్రాయెల్ రక్షణ శాఖ మంత్రి కాట్జ్ హమాస్‌ను హెచ్చరించారు. ఇది ఇలా ఉండగా, హమాస్‌తో పొత్తు ఉన్న యెమెన్‌లోని ఇరాన్ మద్దతు ఉన్న తిరుగుబాటుదారులు ఇజ్రాయెల్‌పై మరొక క్షిపణి ప్రయోగించారు. దీనితో వైమానిక దాడుల సైరన్లు మోగాయి. ఆ క్షిపణిని అడ్డుకున్నామని, ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టం గురించిన సమాచారం ఏదీ లేదని ఇజ్రాయెలీ మిలిటరీ తెలియజేసింది.

# వాణిజ్య ఒప్పందాలు వాస్తవం

## కానీ భారత్ ప్రథమం ఎల్లప్పుడూ
## యుఎస్‌తో బిటిఎపై విదేశాంగ మంత్రి జైశంకర్



ముంబయి : వాణిజ్య ఒప్పందాలకు సంబంధించి భారత ప్రభుత్వం ప్రస్తుతం మూడు ప్రధాన సంప్రదింపుల్లో పాల్గొంటున్నదని, వాటిలో ఒకటి యునైటెడ్ స్టేట్స్‌తో అని విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ ముంబయిలో 'బిజినెస్ టుడే మైండ్స్ 2025' సదస్సులో చెప్పారు. 'ప్రపంచ ఆర్థిక వ్యవహారాల సంప్రదింపుల సంగతికి వచ్చినప్పుడు వాణిజ్య ఒప్పందాలు ఎల్లప్పుడూ ప్రధాన స్థానం ఆక్రమిస్తుంటాయి. ఇది ఇప్పుడు మరింతగా ఉన్నది. ఈ వాస్తవాన్ని భారత్ గుర్తించి తీరాలి. ప్రస్తుతం మేము ముఖ్యంగా మూడు ప్రధాన సంప్రంపుల్లో ఉన్నాం యూరోపియన్ యూనియన్ (ఇయు), యునైటెడ్ కింగ్‌డమ్ (యుకె)లతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్‌టిఎలు), యునైటెడ్ స్టేట్స్ (యుఎస్) ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బిటిఎ)పై చర్చలు సాగుతున్నాయి. ఈ వారమే మేము న్యూజిలాండ్‌తో కూడా సంప్రదింపులు ప్రారంభించాం.మరి కొన్ని కూడా జరగబోతున్నాయి' అని మంత్రి తెలియజేశారు. ప్రతీకార టారిఫ్‌లు విధిస్తామని యుఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదరించిన తరువాత భారత్ ప్రయోజనాలకే అగ్ర ప్రాధాన్యం ఇస్తామని కేంద్రం పునరుద్ఘాటించింది. సునిశిత టెక్నాలజీలను భారత్ పొందే విషయంలో అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుందని జైశంకర్ చెప్పారు. 'భారత్ ప్రథమం' విధానాన్ని తాము అనుసరిస్తామని జైశంకర్ మరొకసారి చెప్పారు. 'వికసిత్ భారత్ లక్ష్యంగా ఈ విషయంలో భారత్ ప్రథమం దృక్పథంతో ముందుకు సాగుతాం. ఈ సంబంధాల్లో ఇప్పటి వరకు అందుకోని సామర్థ్యాలను సాధించే అవకాశం గురించి కూడా ఆలోచనలు ఉంటాయి. ఇంతకు ముందు మా ఎఫ్‌టిఎలలో చాలా వరకు ఆసియా ఆర్థిక వ్యవస్థలతో ఉన్నాయి. వాటిలో అనేకం పోటీ లక్షణంతో ఉన్నాయి. గల్ఫ్, పాశ్చాత్య ఆర్థిక వ్యవస్థలతో సంప్రదింపుల ద్వారా సమతూకం సాధించడం ఆర్థికంగా లాయకీ కావడమే కాకుండా వ్యూహాత్మకం కూడా' అని మంత్రి వివరించారు. పరస్పర ప్రయోజనకర వాణిజ్య ఒప్పందానికి వచ్చేందుకు 'వివిధ స్థాయిల్లో' యుఎస్ ప్రభుత్వంతో భారత్‌తో సంప్రదింపులు సాగిస్తూనే ఉంటుందని విదేశాంగ మంత్రిత్వశాఖ (ఎంఇఎ) అధికార ప్రతినిధి రణ్‌ధీర్‌జైశ్వాల్ శుక్రవారం తెలియజేశారు.

# చెన్నై లక్ష్యం 156



చెన్నై: చిదంబరం స్టేడియంలో ముంబయి ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య జరుగుతున్న మ్యాచ్ ఎంఐ 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 155 పరుగులు చేసింది. చెన్నై ముందు 156 పరుగుల లక్ష్యాన్ని ముంబయి ఉంచింది. ముంబయి బ్యాట్స్‌మెన్లలో ఎవరూ దూకుడుగా బ్యాటింగ్ చేయకపోవడంతో స్వల్ప స్కోరు నమోదు చేసింది. ఎంఐ బ్యాట్స్‌మెన్లలో తిలక్ వర్మ(31), సూర్యాకుమార్ యాదవ్(29), దీపక్ చాహర్(28 నాటౌట్), నమన్ ధీర్(17), రైన్ రిక్లటన్(13), విల్ జాక్స్(11), మిచెల్ శాంట్నార్(11), రాబిన్ మింజ్(3), ట్రెంట్ బౌల్ట్(1), సత్యనారాయణ రాజు(1), రోహిత్ శర్మ(0) చేశారు. చెన్నై బౌలర్లలో నూర్ అహ్మద్ నాలుగు వికెట్లు,

ఖలీల్ అహ్మద్ మూడు వికెట్లు, నాథన్ ఎలిస్, రవిచంద్రన్ అశ్విన్ చెరో ఒక వికెట్ తీశారు.

# సంపాదకీయం

## భరత మాత ముద్దు బిడ్డలు

షహీద్ దివస్.. నేడు ఈ వీరుల త్యాగాలకు దేశం గర్విస్తోంది. భరతమాతను దాస్యశృంఖాల నుంచి విడిపించడానికి అసమాన పోరాటం చేసిన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను నాటి బ్రిటిష్ ప్రభుత్వం అన్యాయంగా ఉరికంబం ఎక్కించింది. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ముగ్గురు యోధులు బలి దానం చేసిన రోజు. 23 ఏళ్లకు ఉరికంబం ఎక్కిన వీరుల త్యాగాలు ఎప్పటికే ఆదర్శమే. విప్లవం ద్వారా మాత్రమే స్వాతంత్ర్యం లభిస్తుందని నమ్మిన తొలితరం విప్లకారుడు భగత్ సింగ్. చిన్న వయసులోనే ఆ ముగ్గురు వీరులు దేశం కోసం ప్రాణత్యాగం చేశారు. ఉరిని కూడా ఆనందంగా స్వీకరించి బలిదానం చేసిన రోజు. ఆ వీరులు ప్రాణత్యాగం చేసిన నాటి రోజునే వారి జ్ఞాపకార్థం షహీద్ దివస్‌గా జరుపుకుంటున్నాం. ఆ ముగ్గురూ భగత్ సింగ్, సుఖ్‌దేవ్ థాపర్, శివ్‌రామ్ రాజ్‌గురులు. బ్రిటిష్ పాలన అంతం కావాలని వారికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేపట్టి 23 ఏళ్ల వయసులోనే ప్రాణత్యాగం చేసిన ఈ ముగ్గురు వీరులు నాటి తరానికే కాదు, నేటి యువతకు కూడా ఆదర్శం. ఉరికంబం ఎక్కడానికి ముందు కూడా తమ ముఖంలో చిరునవ్వు చెరగనివ్వని ఈ యోధు లు, చావును కూడా ఎంతో ఆనందంగా స్వీకరించారు. 1931 మార్చి 23న ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉన్న లాహెూర్ లోని సెంట్రల్ జైల్లో ఉరి తీశారు. వారి మృతదేహాలను రహస్యంగా హుస్సేనివాలాకు తరలించారు. భరత మాతను బ్రిటిషర్ల చెర నుంచి విడిపించి దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవకారుల్లో భగత్‌సింగ్ ఒకరు. అందుకే ఆ విప్లవ వీరుడిని షహీద్ భగత్ సింగ్‌గా పిలుస్తారు. 1907 సెప్టెంబరు 28న ప్రస్తుత పాకిస్థాన్‌లోని లాహెూర్‌లో జన్మించిన భగత్ సింగ్ చిన్నవయసులోనే జాతీయోద్యమంలో పాల్గొన్నారు. తనకు వివాహం చేయాలన్న తల్లిదండ్రుల నిర్ణయం తెలుసుకున్న భగత్, ఆ ప్రయత్నాన్ని మానుకోమని ఉత్తరం రాసిపెట్టి ఢిల్లీకి చేరారు. దైనిక్ అర్జున్, ప్రతాప్ లాంటి పత్రికల్లో కొంతకాలం పనిచేసిన భగత్ సింగ్‌కు ఆ సమయంలోనే గణేష్ విద్యార్థి, బటుకేశ్వరదత్ లాంటి విప్లవకారుల సహచర్యం లభించింది. విప్లవం ద్వారా మాత్రమే స్వాతంత్ర్యం సిద్ధించగలదని భావించిన భగత్ సింగ్ 'నౌ జవాన్ భారత్ సభ' ను 1924లో స్థాపించారు. భగత్ సింగ్, సుఖదేవ్, భగవతీ చరణ్‌లు ఆ సమయంలో తమ రక్తంతో ప్రమాణ పత్రంపై సంతకం చేశారు. అప్పుడే కాన్పూర్‌లో వరదలు రావడంతో సహాయ కార్యక్రమాల్లో పాలుపంచుకున్న భగత్ సింగ్‌కు చంద్రశేఖర్ ఆజాద్‌తో పరిచయం ఏర్పడింది. తరువాతి కాలంలో వారు ప్రాణ స్నేహితులుగా మారారు. నౌ జవాన్ భారత సభ ద్వారా యువతను ఆకర్షించడమే కాకుండా వారిలో స్వాతంత్ర్య కాంక్షను రగిలించారు. చిన్నతనంలో ఐరోపా విప్లవ ఉద్యమాల గురించి చదివి సామ్యవాదానికి ఆకర్షితులయ్యాడు. ఈ స్ఫూర్తితో హిందూస్థాన్ గణతంత్ర సంఘంలో ముఖ్య నాయకుల్లో ఒకరిగా ఎదిగారు. ఆ తర్వాత ఈ సంస్థను హిందూస్థాన్ సామ్యవాద గణతంత్ర సంఘంగా మార్చారు. రాజకీయ ఖైదీలకు సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ జైలులో 64 రోజుల నిరాహార దీక్షను చేపట్టడం ద్వారా భగత్ సింగ్ అఖండ భారతావని మద్దతును కూడగట్టుకున్నాడు. పంజాబ్ కేసరి లాలా లజపతిరాయ్ మరణానికి కారణమైన పోలీస్ అధికారి స్కాట్స్ హత్యకు భగత్ సింగ్ వేసిన పథకం విఫలమైంది. స్కాట్స్ అనుకుని మరో ఎస్ఐ సాండర్స్‌ను హత్య చేశారు. 1929 ఏప్రిల్ 8న పార్లమెంట్ హాల్‌లో పొగబాంబు విసరడంతో భగత్ సింగ్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగిపోయింది. తన స్వాతంత్ర్య కాంక్షను తెలియజేయడానికే బాంబు వేశాం తప్ప, ఎవరినీ హత్య చేయడానికి కాదంటూ ధైర్యంగా న్యాయస్థానంలోనే ఆయన ప్రకటించారు. భగత్ సింగ్‌తోపాటు సుఖ్‌దేవ్, రాజ్‌గురులు కూడా ఈ దాడిలో పాల్గొన్నారు. పార్లమెంట్ హాల్లో మనుషులు లేని ప్రదేశంలోని సాధారణ బాంబు విసిరి భారతీయుల మనోగతాన్ని తెలియజేయాలన్నదే ఈ వీరులు ప్రధానోద్దేశం. అయితే దీన్ని తీవ్రంగా పరిగణించిన బ్రిటిష్ ప్రభుత్వం విచారణ త్వరగా పూర్తిచేసి ఉరిశిక్షను అమలు చేసింది. తన కొడుకును కేసునుంచి బయటపడేయడానికి భగత్ సింగ్ తండ్రి చాలా ప్రయత్నించారు. అయితే తండ్రి ప్రయత్నాలను వారించిన ఆయన, దీని వల్ల ప్రయోజనం ఉండదని తెలిపాడు. మమ్మల్ని విడిచిపెట్టే ఉద్దేశం బ్రిటిష్ ప్రభుత్వానికి లేదు కాబట్టి దీనిపై దొంగ సాక్ష్యాలను సృష్టించి విచారణను వేగంగా పూర్తిచేయడానికి ఏర్పాటు చేస్తుందంటూ తెల్లదొరల అంతరంగాన్ని ముందే పసిగట్టి తండ్రికి తెలియజేశారు భగత్‌సింగ్. అనుకున్నట్టుగానే ఈ ముగ్గురు వీరుల్ని బ్రిటిష్ ప్రభుత్వం దోషులుగా నిర్ధారించి ఉరికంబం ఎక్కించింది. మార్చి 23 న సెంట్రల్ జైలులో సాయంకాలం 7.33 గంటలకు విప్లవ వీరులను ఉరి తీశారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ ఉరితాడును ముద్దాడి, ప్రాణత్యాగం చేశారు. నిబంధనల ప్రకారం ఆ సమయంలో ఉరిశిక్ష అమలులో లేదు. అందుకే వారి మృతదేహాలను జైలు వెనుక గోడలు పగులగొట్టి రహస్యంగా తీసుకెళ్లి సట్లెజ్ నదీ తీరాన దహనం చేశారు. మృతదేహాలు ప్రజల కంటబడితే ఉపద్రవం ముంచుకొస్తుందనే ఇలా చేశారు. ఈ అమరవీరుల త్యాగం ఎప్పటికీ వృథా కాదు, ఓ అమరుడా ఎల్లవేళలా ప్రతి భారతీయ గుండెల్లో ఉంటారు మీ త్యాగం అందుకో మా ప్రత్యేక జోహార్లు.

# క్షయపై ఉన్న అపోహలను పారదోలాలి... క్షయ పట్ల అవగాహన అవసరం


ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 24 న నిర్వహిస్తారు. భయంకర మైన అంటు వ్యాధైన టీబీ (క్షయ) దేశంలో ప్రతి సెకనుకు ఒక్కరికి సోకుతున్నదని, ప్రతిరోజు 1000 మంది క్షయ వ్యాధితో మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. భారత ప్రభుత్వం 1962 నుండి క్షయవ్యాధి నివారణకు ప్రత్యేకమైన చర్యలను తీసుకోవడం ప్రారంభించింది. 1882, మార్చి 24న డా. రాబర్ట్ కోచ్ అనే శాస్త్రవేత్త క్షయ వ్యాధికారక సూక్ష్మ క్రిములను (మైకోబ్యాక్టీరియమ్ టూబరిక్లోసిస్) మొదటి సారిగా కనుగొన్నాడు. 1982లో అంతర్జాతీయ క్షయ, ఊపిరితిత్తుల వ్యాధుల వ్యతిరేక యూనియన్, రాబర్ట్ కోచ్ క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను కనుగొని 120 సంవత్సరాలు కావస్తున్నాయి. ఐరోపాలో క్షయ బ్యాక్టీరియా 7 వేల ఏళ్ల క్రితమే మనుగడ సాగించినట్లు, అత్యంత ప్రాచీన క్షయ కేసు 7వేల ఏళ్ళ క్రితమే ఉన్నట్లు స్జెగెడ్ విశ్వ విద్యాలయానికి చెందిన పరిశోధకులు మురియెల్ మాసన్ పరిశోధనలో వెల్లడైంది. హైపర్ ట్రోఫిక్ పల్మనరీ ఆస్టియోపతి (హెచ్‌పీవో) అనే వ్యాధికి వేల సంవత్సరాల క్రితం క్షయ కారణమనీ, పురావస్తు రికార్డుల్లో నమోదైన వివరాల ప్రకారం గుర్తించారు. ఈ అధ్యయనంలో భాగంగా పరిశోధకులు దక్షిణ హంగరీలో ఏడువేల సంవత్సరాల క్రితంనాటి ప్రదేశంలో 71 మానవ అస్థిపంజరాలను పరీక్షించారు. వీటి ఆధారంగా ఇన్ఫెక్షన్లు, జీవక్రియ సంబంధ వ్యాధులకు సంబంధించి పలు కేసులను గుర్తించారు. కొన్ని అస్థిపంజరాల్లో హెచ్‌పీవోకు సంబంధించిన సంకేతాలు కూడా గుర్తించడంతో క్షయ అప్పట్లోనే ఉన్నట్లు భావిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) గణాంకాల ప్రకారం ప్రపంచంలో మూడొంతుల మంది క్షయ వ్యాధిగ్రస్తులు భారతదేశంలోనే ఉన్నారు. టీబీ కారణంగా ఇండియాలో ఏటా 4,80,000 మరణాలు సంభవిస్తున్నాయి. భారత ప్రభుత్వ గణాంకాల ప్రకారం క్షయ కారణంగా దేశంలో రోజుకి 1,300 మంది చనిపోతున్నారు. గత 50 ఏళ్లుగా టీబీని నివారించేందుకు ఇండియా పోరాటం చేస్తున్నప్పటికీ అది అంతం కావడం లేదు. అందుకే ఇప్పటికీ దీన్ని 'సైలెంట్ కిల్లర్' అని పిలుస్తున్నారు. క్షయ అనగానే దగ్గు గుర్తుకు రావడం సహజం, తద్వారా కేవలం ఊపిరి తిత్తులకు మాత్రమే క్షయ వ్యాధి కలుగుతుందని అనేకమంది భావిస్తుంటారు. కానీ క్షయ వ్యాధి అనేది, శరీరంలో ఏ భాగానికైనా రావొచ్చు. చర్మం, గర్భాశయం మొదలైనవి. అదే విధంగా మెదడుకు కూడా క్షయవ్యాధి సోకుతుంది. తద్వారా మెదడులోని రక్తనాళాలు వాపునకు గురవడం జరుగుతుంది. దీనిని మెనింజైటిస్ క్షయ వ్యాధిగా కూడా పిలుస్తారు. క్షయ రోగాన్ని ఒకప్పుడు ప్రాణాంతకమైన వ్యాధిగా పరిగణించే వారు. కానీ క్రమేపీ దాన్ని నిరోధించటం, నివారించటం మొదలైంది. మైకో బాక్టీరియం క్షయ అనే బ్యాక్టీరియా వల్ల క్షయవ్యాధి వస్తుంది. ఇది సాధారణంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది. అయితే ఇది శరీరంలోని ఏదైనా అవయవానికి కలిగి ఉంటుంది. క్షయ అనేది నయం చేయగల మరియు నివారించగల వ్యాధి. ఊపిరితిత్తుల టిబి దగ్గు, తుమ్ము లేదా బిందువుల ద్వారా ఉమ్మివేసినప్పుడు ఇది వ్యక్తి నుండి వ్యక్తికి గాలి ద్వారా వ్యాపిస్తుంది. టిబి ఉన్న వ్యక్తి దగ్గు, నిరీక్షణ, హిమోప్టిసిస్, జ్వరం, రాత్రి చెమటలు, ఆకలి లేకపోవడం లేదా 2 వారాల కన్నా ఎక్కువ బరువు తగ్గడం వంటి లక్షణాలను కలిగి ఉంటుంది. క్షయవ్యాధి నిర్ధారణ మరియు చికిత్స పూర్తిగా ఉచితం మరియు జాతీయ టిబి ఎలిమినేషన్ ప్రోగ్రామర్ (ఎన్‌టిఇపి) చేత సమన్వయం చేయబడుతుంది. మెదడు క్షయ వ్యాధి కారకాలు ప్రధాన%శీ%గా...ఎక్కువ మద్యం సేవించడం, ఎయిడ్స్, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండడం, డయాబెటిస్ మెల్లిటస్ (రక్తంలో చక్కర నిల్వలు అమాంతం పెరిగి పోవడం, ఇన్సులిన్ స్థాయిలు హీనంగా తగ్గిపోవడం) తదితరాలు కారకాలుగా ఉంటాయి. సాధారణంగా ఎక్స్-రే, గళ్ళ పరీక్షలతో 60% నుంచి 70 శాతం కేసుల్లో టి.బి అని నిర్ధారించవచ్చు. వీటితో నిర్దారణ కాకపోతే అప్పుడు సెరోలజీ, పీసీఆర్, మాంలో వంట్ పరీక్షలు చేయించాల్సి ఉంటుంది. ఇవేగాక అవసరాన్ని బట్టి సీటీస్కాన్, టోన్స్కాన్, బయాప్సీ వంటి పరీక్షలు చేయించాలి. మెదడు క్షయ వ్యాధిని తగ్గించుకునే చికిత్సలో ప్రధాన భాగం ఆహార ప్రణాళికలలో మార్పులు చేయడమే. శరీరంలో రోగ నిరోధక శక్తి తత్వాలు పెరిగే కొలదీ, రోగాన్ని ఎదుర్కొనే శక్తిని శరీర ౦ పొందగలదు. కావున ఈ వ్యాధికి గురైన వారు తమ ఆహార ప్రణాళికలో తాజా పండ్లు, కాయగూరలు, మరియు ఆరోగ్యకర ప్రోటీన్ నిల్వలు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు డైటీషియన్ సలహా మేరకు తీసుకొనవలసి ఉంటుంది. తద్వారా త్వరగా కోలుకునే అవకాశ%శీ% ఉన్నది.

మెనింజెటిస్ క్షయ వ్యాధి సమస్యలు అత్యంత జటిల ౦ గా ఉంటాయి. కొన్ని సందర్భాలలో ప్రాణాంతకం కూడా కావొచ్చు.

చికిత్సా సమయంలో ముఖ్యంగా పండ్లనే ఎక్కువ తీసుకొనవలసి ఉంటుంది. చికిత్స పూర్తయిన తర్వాత డాక్టర్ సలహా మేరకు పాలను కూడా తీసుకొనవచ్చు. పాలలో అత్యధిక మోతాదులో కాల్షియం నిల్వలు ఉంటాయి, కావున మెదడు క్షయ వ్యాధికి గురైన వారికి మంచి ఆహారంగా సూచించ బడుతుంది. క్షయ వ్యాధి ఉన్న రోగి దగ్గినప్పుడు క్షయ క్రిములు గాలి ద్వారా వ్యాపిస్తాయి. క్షయ వ్యాధి గ్రస్తుడు దగ్గినపుడు, అతని ఊపిరితిత్తుల నుండి వచ్చే కఫం ద్వారా ఈ బాక్టీరియా గాలిలో చేరి, దగ్గరలో ఉన్న ఆరోగ్యవంతమైన మనిషి పీల్చే గాలితోపాటు అతని ఊపిరితిత్తుల లోనికి ప్రవేశించి జబ్బుకు పునాది వేస్తుంది. కనుక వ్యక్తిగత శుభ్రత, పరిసరాల శుభ్రత, ఇళ్లలో గాలి, వెలుతురు మొదలైనవి బాగా ఉండేలా చూసుకోవాలి. దగ్గినప్పుడు, తుమ్మిన ప్పుడు చేతి రుమాలు అడ్డంగా పెట్టుకోవాలి. ఎక్కడపడితే అక్కడ ఉమ్మేయ కూడదు. ఉమ్మి వేయడానికి మూత ఉన్న కప్పు ఉప యోగించాలి. మంచి పోషకాహారం తీసుకుని వ్యాధి నిరోధక శక్తిని పెంపొందింప జేసుకోవాలి.

2025 నాటికి టిబిని అరికట్టడం లక్ష్యంగా చికిత్స మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించడం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చు. దీర్ఘకాలిక సీక్వెల్ ప్రారంభ రోగ నిర్ధారణ మరియు చికిత్స ద్వారా నివారించవచ్చు. క్షయవ్యాధి చికిత్స, వైద్య సేవలు, ప్రాథమిక ఆరోగ్య కార్యక్రమాలలో భాగంగా ఆరోగ్య కేంద్రాలలోనే అందు బాటులో ఉన్నాయి. ప్రస్తుతం రివైజ్డ్ టి.బి. కంట్రోలు ప్రోగ్రాంను ప్రభుత్వం అమలు పరుస్తోంది. క్రమం తప్పకుండా పూర్తి మోతాదులో మందులు వేసుకున్నట్టయితే క్షయ వ్యాధిని పూర్తిగా నయం చేసు కోవచ్చు. క్షయరోగి క్రమం తప్పకుండా, ఆపకుండా కనీసం ఆరునెలలపాటు మందులు వేసుకొనవలసి ఉంటుంది. కొంతమంది రోగులకు ఒక సంవత్సరం పాటు మందులు ఇవ్వవలసి ఉంటుంది. వైద్యులను సంప్రదించిన తరువాతనే వారి సలహా మేరకు మాత్రమే మందులు వేసుకొనడం ఆపివేయాలి.

# అసమాన వాగ్గేకారుడు ముత్తుస్వామి



వాతాపి గణపతిం భజే అన్న కీర్తన వినని వారుండరంటే అది అతిశయోక్తి కాదేమో. వాతాపి తోనే చాలామంది విద్వాంసులు తమ సంగీత కచేరీలను ప్రాంభించడం చూస్తాం. అయితే ఈ కీర్తన ముత్తుస్వామి దీక్షితుల విరచితమని చాలామంది సంగీత ప్రియులకు తెలియక పోవచ్చు.

ముత్తుస్వామి దీక్షితర్ (1775 – 1835) కర్ణాటక సంగీత త్రయంలో ఒకరైన వాగ్గేయకారుడు. దీక్షితార్, త్యాగరాజ (1767 – 1847), శ్యామ శాస్త్రి (1762 – 1827) లను సంగీత త్రిమూర్తులుగా పిలుస్తారు. కర్ణాటక సంగీతంలో దీక్షితార్ కుటుంబానికొక ప్రత్యేక స్థానం వుంది. సంగీత త్రిమూర్తుల్లో ఒకరుగా చెప్పుకుంటున్న ముత్తుస్వామి దీక్షితార్ తండ్రి రామస్వామి దీక్షితార్ ప్రముఖ సంగీత విద్వాంసుడు. ఈయన 'అష్టోత్తర శత రాగ రత్నమాలిక' అనే అతి పెద్ద కృతిని స్వరకల్పన చేసాడు. ఇది రాగయుక్తంగా ఆలాపనలతో పాడడానికి ఓ రోజు పైగా పడుతుందని అంటారు. అటువంటి సంగీత విద్వాంసుడింట, వార్షిక వసంతోత్సవ సమయం అయిన ఫాల్గుణ మాసంలో, రామ స్వామి దీక్షితర్, సుబ్బలక్ష్మి అంబాళ్ పుణ్య దంపతుల సంతానంగా మార్చి 24, 1775లో పుట్టాడు. ముద్దు కుమారస్వామి దయవలన జన్మించిన ఆయనకు ముద్దుస్వామి దీక్షితర్ అని ఇతని తల్లిదండ్రులు పేరు పెట్టారు. ముద్దుస్వామి దీక్షితర్ కాలక్రమేణా ముత్తుస్వామి దీక్షితర్‌గా పిలువ బడ్డాడు. సంగీత, వ్యాకరణ, జ్యోతిష, వాస్తు, మాంత్రిక, వైద్య విద్యలలో ఆరితేరిన పండితుడు. మొత్తం 500లకు పైగా కీర్తనలు రాసాడు. కర్ణాటక సంగీతంలో ఏడు ప్రాథమిక తాళాల్లో కృతులు చేసిన ఏకైక స్వరకర్త. వీరు డెబ్భై రెండు మేళకర్త రాగాలలో(ఇవి వేరే డెబ్భై రెండు మేళకర్త రాగాలు) కృతులు రచించారు. ఆయన ఈస్ట్ ఇండియా కంపెనీ కలనల్ బ్రౌన్ సూచన మేరకు దీక్షితార్ ఇంగ్లీష్ బాణీలకు సంస్కృతంలో వచనాన్ని రాసిన ప్రతిభాశాలి. హైదరాలీ అకృత్యాలతో తంజావూరు చుట్టుపక్కల వూళ్ళన్నీ ధ్వంసమయి పోతే, రామస్వామి దీక్షితార్ స్వస్థలమైన విరించిపురం వదిలి తిరువద మర్దూరు మకాం మార్చారు. అక్కడ నుండి తిరువారూర్ వచ్చి స్థిరపడ్డారు. ముత్తుస్వామి దీక్షితార్ పుట్టింది తిరువారూర్లోనే. ముత్తుస్వామి వీణా విద్వాంసుడు. వీణా విద్వాంసుడు కావడం చేత గమకాల యొక్క గొప్పతనం దీక్షితార్ కూర్పులలో అద్భుతంగా కనిపిస్తుంది. ఆయన కృతులు తెలుగు కంటే ఎక్కువగా సంస్కృతంలో రాయబడ్డాయి. కొన్ని కృతులు మణి ప్రవాలం (తమిళము, సంస్కృతాల సమ్మేళనం)లో కూడా రాయబడ్డాయి. "గురు గుహ" అనేది అయన మకుటం. భక్తి శ్రద్ధలుగల గుణగణాలను బాల్యంలోనే అయన ప్రదర్శించాడు. తన తండ్రి వద్ద తెలుగు, సంస్కృతంతో పాటు శాస్త్రీయ సంగీతాన్ని కూడా ఆయన అభ్యసించాడు. సంగీతంపై వెలువడిన "వెంకటామఖి" సుప్రసిద్ధ గ్రంథం "చతుర్ధండి ప్రకాశికై" ను అధ్యయనం చేశాడు. కావలసిన మేరకు మన ధర్మ గ్రంథాల పరమైన జ్ఞానాన్ని కూడా సంపాదించ గలిగాడు. ముత్తుస్వామికి మద్రాసులోని ఈస్ట్ ఇండియా కంపెనీ వారి ఫోర్ట్ సెయింట్ జార్జ్లో పాశ్చాత్య సంగీత కళాకారులతో పరిచయం ఏర్పడింది. ఈస్ట్ ఇండియా కంపెనీ కలనల్ బ్రౌన్ సూచన మేరకు దీక్షితార్ ఇంగ్లీష్ బాణీలకు సంస్కృతంలో వచనాన్ని రాసారు . పాశ్చాత్య సంగీతంతో దీక్షితార్ కుటుంబం అనుబంధం వల్ల లభించిన చాలా ముఖ్యమైన ప్రయోజనం వయోలిన్‌ను సాధారణ కచేరీ సాధనంగా స్వీకరించడం. చిదంబరనాథ యోగి ముత్తుస్వామి దీక్షితర్‌ను కాశీకి తీసుకెళ్ళాడు. అక్కడ ఉపాసనా మార్గంలో ఉన్నపుడు, ముత్తుస్వామి ఉత్తరదేశపు సంగీతమైన హిందూస్తానీ కూడా నేర్చుకున్నాడు.


"శ్రీనాథాధి గరు గుహెూజయతి" అనే మాటలతో ప్రారంభమయ్యే తొలి కీర్తనను ఇతడు ప్రథమావిభక్త్యంతంగా సంస్కృతంలో రచించి రాగం కూర్చాడు. తిరుత్తణిలో వెలసిన శివుడి కుమారుడైన మురుగ భగవానుడి భక్తిపారవశ్యంలో లీనమైనప్పుడు పై సంకీర్తనను అతడు రచించాడు. కాశీ లో గడిపిన కాలంలో హిందుస్తానీ సంగీతం ఆయన సృజనాత్మకత పై తీవ్ర ప్రభావాన్ని చూపింది, ఇది హిందూస్థానీ రాగాల నిర్వహణలో మాత్రమే కాకుండా, సాధారణంగా రాగాల చిత్రణలో కూడా స్పష్టంగా కనిపిస్తుంది. తరువాత ప్రథమా విభక్తి మొదలుకొని సంబోధనా విభక్తి వరకు కల ఏడు విభక్తులతో ఏడు కీర్తనలు రచించాడు.

ఆయన కృతులలో నవగ్రహ కృతులు చాల ప్రసిద్ధి పొందాయి. ఈ కృతులను శ్రీ చక్ర ఆరాధనకు అంకితమిచ్చినప్పటికీ, వాటిని కమలంబ నవవర్ణ కీర్తనలు అంటారు. తిరువారూర్ మూల విరాట్టు దేవేరి అయిన కమలాంబని దీక్షితార్ జగజ్జననిగా కొలిచేవాడు. నవగ్రహ కీర్తనలు, నవవర్ణ కీర్తనలు ఆయన ప్రసిద్ధ సమూహ కూర్పులు. దీక్షితార్ రాగాలకు మాత్రమే కాకుండా తాళాలలో కూడా ప్రావీణ్యం కలవాడు. హిందూస్థానీ సంగీతం నుండి వీరు కర్ణాటక సంప్రదాయానికి ఆయన తెచ్చిన రాగాలు సారంగ, ద్విజావంతి మొదలైనవి. ఈయన యమునా కళ్యాణి (హిందూస్థానీ సంగీతానికి చెందిన యమన్) లో అనేక కీర్తనలను స్వరపరిచారు. వాటిలో రాగభావం, వైభవాల గొప్పతనం కోసం జంబుపతే ??మామ్ పాహి కీర్తన ఉదాహరణ. రాగముద్ర, రాజముద్ర, వాగ్గేయకార ముద్ర మొదలైన అష్టాదశ ముద్రలు ఆయన కృతులలో కనిపిస్తాయి. వాతాపి గణపతిం భజే, మహా గణపతిం, శ్రీనాథాది గురుగుహెూ, అక్షయలింగ విభో, బాలగోపాల, అఖిలాండేశ్వరి, రామచంద్రం భావయామి, చేత: శ్రీబాలకృష్ణం, శ్రీ వరలక్ష్మి, సిద్ధి వినాయకం, త్యాగరాజ యోగవైభవం, హిరణ్మయీం, అన్నపూర్ణే, అరుణాచలనాథం, ఆనందా మృతకర్షిణి, మామవ మీనాక్షి, మీనాక్షి మే ముదం దేహి, నీలకంఠం భజే, స్వామినాథ, శ్రీ సుబ్రహ్మణ్యాయ, పరిమళ రంగనాథం, మొదలైనవి ఆయన ప్రముఖ రచనలు. మదురై మీనాక్షి అమ్మన్ ఆలయాన్ని దర్శించాడు. అక్కడే అతడు "మీనాక్షి మేముదం దేహి, మామవ మీనాక్షి" అన్న కీర్తనలను వరుసగా పూర్వీ కళ్యాణి, వరాళి రాగాలలో ఆలపించారు. ధ్యాన యోగం, జ్యోతిష శాస్త్రం, మంత్ర యోగం, పురాణాల సారం మొదలైనవి దీక్షితుల కృతులలోని ప్రత్యేకతలు. శక్తి ఉపాసనలోని సూక్ష్మాలను వివరిస్తూ శ్రీ విద్యా తత్వ రహస్యంపై అయన ఎన్నో కీర్తనలను రచించాడు. అక్టోబర్ 21, 1835 న ఈ లోకాన్ని వదిలి వెళ్లాడు. ఎంతో జాగ్రత్తగా ఎన్నుకుని తన కృతులను నేర్పగా, వారు ఆయన సాంప్రదాయాన్ని కొన సాగించారు.

# కఠోర నియమాలు... రంజాన్ దీక్షలు

పండగ, పర్వం అంటే శుభవేళ, ఉత్సాహంగా జరుపుకునే ఉత్సవ సమయం అని అర్థం. పండుగలు మానవ జీవన స్రవంతిలో భాగమై, జాతీయతకు, సామూహిక జీవన విధానానికి, సంస్కృతి వికాసానికి దోహదపడుతున్నాయి. పండుగ అనేది ఏ మతానికి సంబంధించినది అయినా సరే, దాని వెనుక ఒక సందేశం, ఒక శాస్త్రీయత, ఒక సదాచారం దాగి ఉంటాయి. పండుగ మానవాళికి హితాన్ని బోధిస్తుంది. ముస్లిములు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది. ముస్లిములు చాంద్రమానం క్యాలెండర్ ను అనుసరిస్తారు. చాంద్రమాన అనుసరణీయ, ఇస్లామీయ క్యాలెండర్ తొమ్మిదవ నెల రంజాన్. క్రమశిక్షణ దాతృత్వం ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం. ముస్లిం సోదరులకు పరమ పవిత్రమైన రంజాన్ నెల సందర్భంగా, నెల రోజుల పాటు నిర్వహించనున్న ఉపవాస దీక్షలు... కఠోర నియమాలకు, దీక్షా దక్షతలకు ప్రబల నిదర్శనాలు. దివ్య ఖురాన్ అవతరించిన నెలలో విధిగా ఆచరించవలసిన నియమం ఉపవాస వ్రతం. ఉపవాసాన్ని "పార్సీ" భాషలో "రోజా" అంటారు. పరమ పవిత్రంగా ప్రత్యేక ప్రార్థనలతో, ఉపవాస దీక్ష కంకణులైన ధార్మికులు, భక్తి శ్రద్ధలతో అన్ని అలవాట్లకు దూరంగా ఉంటూ, నెల రోజులు దీక్షలో నిమగ్నమై ఉంటారు. "రంజాన్" పండగ పేరు కాదు. నెల పేరు. "రంజ్" అనగా కాలుట (జ్వలించుట) ఉపవాసము చేయుటచే, మను షులుచేయు పాపమును కాలి పోవునని భావము. నెల అంతయు, ఉదయం నుండి సూర్యా స్తమయం వరకు ఉపవాసం ఉండి, రోజా పాటిస్తూ రోజుకు 5 సార్లు నమాజ్ పఠిస్తూ, మసీదులలో ఎక్కువ సమయం గడుపుతారు. ఐదు సార్లు చేసే నమాజులు.....ఫజర్ (సూర్యోదయమునకు పూర్వము) జూహర్ ( మధ్యాహ్నం తర్వాత) అసర్ ( సూర్యాస్త మయానికి పూర్వము) మగరీబ్ (సూర్య సమయానికి ముందు చీకటి పడ్డాక) ఇషా (అర్ధరాత్రికి ముందు చేయాల్సిన సమాజులు. ఈ నెలలో రాత్రి చేయు ప్రత్యేక ప్రార్థనలు "తరావీహ్" అంటారు. నెలలో ఖురాన్ ను పూర్తిగా వరిస్తారు. ముస్లి సిద్ధాంతాలను విశ్వసించి పాటిస్తారు. ఆయన దూతలను హృదయ పూర్వకంగా విశ్వసించడం, రోజు 5 సార్లు నమాజు నమాజు పఠిచడం, పూర్తిగా ఉపవాస దీక్షను పాటించడం, పేదలకు దానం చేయడం మక్కా యాత్ర చేయడం, ప్రధాన సిద్ధాంతాలు. రోజా లో ఉండగా ఉమ్మిని మింగ రాదు. బీడీ, సిగరెట్ లాంటివి కాల్చడం చేయరాదు. మద్యం సేవించ రాదు. మందులు తీసుకొనరాదు. చాడీలు చెప్పుట, ఇతరులను దుర్భాషలాడడం, అబద్ధం చెప్పుట, చెడు పనులు చేయుట నిషిద్ధాలు, వీటిని పాటించ కుంటే, అల్లాహ్ దృష్టిలో తాను చేసిన వ్రతమునకు విలువ ఉండదు. బీదలకు సహాయం చేసి, వారి నుం దీవెనలు పొందాలి. సూర్యోదయానికి ముందు తినే ఆహారాన్ని "సహరీ" అంటారు. సూర్యాస్తమయం తర్వాత ఖర్జూరపు పండు గాని ఇతర ఫలాలను తీసుకోవడాన్ని "ఆఫ్తారీ" అంటారు. రంజాన్ మాసంలో మరొక విశేషం అత్యధిక దానధర్మాలు చేయడం. సంపాదనాపరులు, సంపన్నులైన వారు. రంజాన్ నెలలో పేదలను ఆదుకోవాలని ఖురాన్ బోధిస్తోంది. ఆస్తిలో నుంచి, నిర్ణీత మొత్తాన్ని, పేదలకు దానం చేయడాన్ని "జకాత్" అంటారు. దీనిని పేదల "ఆర్థిక హక్కు"గా పేర్కొంటారు. దీని ప్రకారం. ప్రతి సంవత్సరాంతంలో మిగిలిన, తన సంపద నుండి 30 శాతం చొప్పున ధన, వస్తు, కనకాది ఏవైనా, నిరుపేదలకు దానం ఇస్తారు. పేద వారు కూడా అందరితో పాటు పండుగను. జరుపుకోవడానికి, సంతోషంగా పాలుపంచుకు నేందుకు "జకాత్" ఎంతగానో ఉపయోగ పడుతుంది.

ఈద్ అసలు పేరు "ఈద్ – ఉద్– ఫితర్". ఫితర్ అంటే దానము. జకాత్ తో పాటు 'ఫిత్రా దానానికి" రంజాన్ నెలలో ఎంతో ప్రాముఖ్యత ఉంది. మూడు పూటలా తిండికి, ఒంటినిండా బట్టకు నోచుకోని పేదవారు, అభాగ్యులకు, పండగ సందర్భంలో దానం చేయాలని, ఇస్లాం మతం



బోధిస్తోంది. "ఫిత్రా దానం" అని పిలుస్తారు. ఉపవాస వ్రతాలు విజయవంతం కావడానికి, దేవుని పట్ల కృతజ్ఞతగా, పేదలకు ఫిత్రా దానం చేయడం. ఫిత్రా దానాన్ని విధిగా నియ మించడానికి కారణం, ఉపవాస వ్రత నియమాన్ని పాటించే సమయంలో హృదయంలో కలిగే చెడు భావనలు, తలంపులు, ఆలోచనలు, నోటి నుండి వెలువడే అసత్యాలు, అనాలోచిత పొరపాటు, అన్నీ క్షమించ బడతాయని, మహమ్మద్ అనుచరుడు అబ్దుల్లా బిన్ మసూద్ ఉవాచ. రంజాన్ మాసంలో జరుపుకునే ఇస్తార్ విందులో, ఆత్మీయ స్వభావాలు ప్రస్ఫుటం అయితాయి. సామూహిక జీవన విధానానికి, విశాల ఆలోచన దృక్పథానికి, ఇఫ్తార్ విందులు నిదర్శనాలు. పవిత్ర ఆరాధనలకు, ధార్మిక చింతనకు, దైవభక్తికి, క్రమశిక్షణకు, ఇంద్రియ నిగ్రహమునకు, స్వీయ నియంత్రణకు దాతృత్వానికి, ఆలవాలమైన రంజాన్ మాంసం, మనిషి సత్ ప్రవర్తన దిశలో సాగడానికి, మార్గాన్ని సుగమం చేస్తుంది.

# ఆశా వర్కర్లను అరెస్టు చేసిన పోలీసులు.



వేంసూరు,మార్చి23, (వుదయం ప్రతినిధి )వేంసూరు మండల ఆశా వర్కర్స్ ను,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ ను సోమవారం హైదరాబాద్ లోని కోటి సెంటర్ లో గల వైద్య ఆరోగ్య శాఖ రాష్ట్ర కమిషనరేట్ వద్ద జరగనున్న మహాధర్నా కు వెళ్లకుండా ఆదివారం ముందస్తు అరెస్టు వేంసూరు పోలీసులు చేశారు.అరెస్టయిన వారిలో అరుణ,హిమాంజలి,సువార్త,హేమలత తదితరులు వున్నారు.

# మాజీ సీఎం కెసిఆర్ ని కలిసిన యువ నేత మహేష్ యాదవ్



కల్వకుర్తి మార్చి 23 (వు దయం ప్రతినిధి) కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం ఏక్వాయిపల్లి గ్రామం బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జెనిగలమహేష్ యాదవ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో మర్యాదపూర్వం కలిశారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ యువ నాయకులు జెనిగల మహేష్ యాదవ్ ను ముఖ్యమంత్రి అభినందించారు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వ వైఫల్యాలను ఎండ కట్టాలని సూచించారు రాష్ట్రంలో రాబోయేది టిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు పార్టీలో యువతకు ప్రాధాన్యం కల్పిస్తామని కెసిఆర్ పేర్కొన్నారు

# కార్యకర్త కుటుంబానికి అండగా కంభంపాటి పుల్లారావు.



నర్సంపేట మార్చి23(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణ మున్సిపాలిటీ పరిధి 13 వార్డ్ బిజెపి కార్యకర్త ఆవుల ప్రవీణ్ పరమపదించిన విషయం తెలుసుకొని నర్సంపేట బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కంభంపాటి పుల్లారావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి బియ్యం పంపిణీ చేశారు. కార్యకర్త కుటుంబానికి అండదండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నే జగన్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి పంజాలరాము , బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ కుమార్ గుప్తా, కనుక గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నాయిఓసురేష్ సన్మానం...



మెట్ పల్లి మార్చి 23 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణంలో గల జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్లో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జగిత్యాల జిల్లా నూతన అధ్యక్షులుగా నియతులైన నాయిని సురేష్ ని పూలమాల శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతరం జిల్లా సేవాదళ్ నూతన అధ్యక్షునిగా నియమితులైన నాయిని సురేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం మా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాజాల రాజగోపాల్, ఇల్లెందుల రమేష్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈకార్యక్రమంలో బీసీ నాయకులు బుర్ర మహేందర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు అబ్దుల్ జాకీర్ చరణ్ సింగ్ పట్టణ సేవాదళ్ అధ్యక్షులు పొన్నాల ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## మల్లన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి నర్సింగరావు




మేట్ పల్లి మార్చి 23 (వుదయం విలేఖరి) మెట్పల్లి మండలం కొండ్రికర్ల గ్రామంలో ఆదివారం మల్లన్న స్వామి జాతర సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ మల్లన్న స్వామి కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల లింగారెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు మల్లన్న స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో నిరుద్యోగ నిర్మూలన కోసం కృషి చేస్తా.!

- ప్రభుత్వేతర సంస్థల సహకారంతో యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాను
- నాయిని విశాల్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఎమ్మెల్యే నాయిని
- ప్రముఖ దిగ్గజ సంస్థ ఫాక్స్ కాన్ సంస్థ నేతృత్వంలో నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తుల స్వీకరణ



హనుమకొండ, మార్చి 23(వుదయం జిల్లా ప్రతినిధి) :హనుమకొండ జిల్లా నిరుద్యోగ యువతి,యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం రోజున హనుమకొండ వాగ్దేవి కాలేజ్ ఆవరణలో "నాయిని విశాల్ రెడ్డి ట్రస్ట్ "ఆధ్వర్యంలో ప్రముఖ దిగ్గజ సంస్థ ఫాక్స్ కాన్ నేతృత్వంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ మహిళలకు ప్రజా ప్రభుత్వంలో పెద్దపీట వేయడం జరిగిందని,ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేస్తుందన్నారు.కొత్త ఉద్యోగాల కల్పనకు ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తుందని వెల్లడించారు.ప్రభుత్వేతర ఉద్యోగాల భర్తీకి స్థానిక యువతకు ఉద్యోగ కల్పన అవకాశాలు కల్పించేందుకు విశాల్ రెడ్డి ట్రస్ట్ ద్వారా నాన్ ఐటీ ఉద్యోగాల భర్తీకి హైదరాబాద్ లోని ప్రముఖ మ్యానుఫ్యాక్చర్ సంస్థతో మొదలు మహిళా నిరుద్యోగ యువతులకు ఉపాధి కల్పన లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు.రానున్న రోజుల్లో ఐటీ, ఫార్మా, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఉపాధి అవకాశాల కల్పనపై దృష్టి సారించి ప్రముఖ కంపెనీలతో జాబ్ మేళలను ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.హనుమకొండలోని యువతులకు మొదటగా ఈ కార్యక్రమం నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించిన డాక్టర్ నాయిని గోదారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, బృందాన్ని ఎమ్మెల్యే నాయిని అభినందించారు.వరంగల్ పరిసర ప్రాంతాల యువతులకుఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం ముందుకు వచ్చిన ఫాక్స్ కాన్ సంస్థ ప్రతినిధి బృందాన్ని ప్రత్యేకంగా హనుమకొండ,వరంగల్ జిల్లా నిరుద్యోగుల తరపున శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ జాబ్ మేళా ద్వారా ఉద్యోగ కల్పనలు జరగాలని ఎమ్మెల్యే నాయిని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్కన్ సంస్థ ప్రతినిధి ఆనందం కుమార్,పరమేష్,పార్వతి వాగ్దేవి కాలేజ్ అధినేత దేవేందర్ రెడ్డి, యువతులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో



మేళ్లచెరువు/ హుజూర్నగర్ మార్చి 23 (వుదయం ప్రతినిధి): భగత్ సింగ్ 94 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మేళ్లచెరువు మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు . ఈ సందర్భంగా డివైఎఫ్ఐ మండల కార్యదర్శి భావన ఆదినారాయణ మాట్లాడుతూ. మండలంలో భగత్ సింగ్ ఆదర్శాలతో యువత పనిచేయాలని భగత్ సింగ్ ని ఆదర్శంగా ఆశయ సాధన కోసం అందరూ శ్రమించి తమ జీవన విధానంలో మార్పులు తీసుకురావాలని కోరారు. మండలంలో అనేక సిమెంట్ పరిశ్రమలు ఉన్నప్పటికీ పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదని వాటి సాధన కోసం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో యువత పనిచేయాలని. పరిశ్రమల వల్ల మండలంలో కాలుష్యం మాత్రం పెరుగుతుంది తప్ప అభివృద్ధి శూన్యమని . ఈ విషయాన్ని ప్రజల్లోకి నేటి యువత తీసుకువెళ్లాలని. సిమెంట్ పరిశ్రమల వల్ల అధిక కాలుష్యంతో గ్రామాలలో రోగాలు పెరిగిపోతున్నాయని ఫ్యాక్టరీల ద్వారా వచ్చే కాలుష్యం తగ్గించేందుకు ప్రత్యేకంగా స్థానికులతో కమిటీ ఏర్పాటు చేయాలని . స్థానికంగా సిమెంట్ పరిశ్రమలు ఉన్నప్పటికీ గ్రామాలలో యువతకు ఉద్యోగాలు లేక దూరప్రాంతాలకు వలస వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడిందని. స్థానిక ప్రజలు ఇప్పటికైనా మేలుకొని స్థానిక సంస్థలకు రావలసిన నిధులు, ఉద్యోగాలు వచ్చేవరకు పోరాడి గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్లాలని. గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మేడిపల్లి అశోక్ కుమార్, గురవయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ కుంజ రాము 20 వ వర్ధంతి ని జయప్రదం చేయండి

## మార్చి 27న చలో మోకాళ్లపెల్లి

## ఆదివాసి హక్కుల పోరాట సమితి “తుడుం దెబ్బ “పిలుపు



కొత్తగూడ మార్చి 23(వుదయం ప్రతినిధి ): ఆదివాసి ముద్దుబిడ్డ ప్రజా యుద్ధ వీరుడు ఆదివాసి లిబరేషన్ టైగర్స్ వ్యవస్థాపక కార్యదర్శి కామ్రేడ్ కుంజ రాము 20వ వర్ధంతిని జయప్రదం చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ పిలుపు నిచ్చారు. ఆదివారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో కామ్రేడ్ కుంజ రాము వర్ధంతి సభ ల పోస్టర్స్ ని తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు. అనంతరం తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ మాట్లాడుతూ ఆదివాసీలు ఇతర ప్రాంతాల వారితో సమానంగా వృద్ధి చెందాలంటే స్వయం పాలనా ఉద్యమాలు తప్పని సరి అని త్రికరణశుద్ధిగా నమ్మిన విప్లవ యోధుడు, ఆదివాసీ నాయకుడు కుంజ రాము అని నాటి ఉమ్మడి వరంగల్ జిల్లా పాఖాల కొత్తగూడ మండలంలోని మోకాళ్ళపల్లిలో నిరుపేద కోయతెగ కుటుంబంలో పుట్టిన కుంజ రాము పదిహేనేళ్ళ వయసులోనే విప్లవోద్యమబాటలో నడిచారని . 35 ఏళ్ళ పాటు సాగిన అజ్ఞాత ఉద్యమ జీవితంలో ప్రజాస్వామ్య, సామాజిక మార్పు కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనేక ఉద్యమాల రూపకల్పనలో క్రియాశీలకంగా వ్యవహరించారన్నారు. తుడుందెబ్బ, మాదిగ దండోరా, డోలి దెబ్బ, మోకు దెబ్బ, పూసల కేక వంటి అనేక కుల ఉద్యమాలను సంఘటితపరిచాడని స్వయం పాలన కోసం గెరిల్లా తరహా పోరాటమే శరణ్యమని భావించిన రాము 2004 సెప్టెంబర్ 30వ తేదీన ఆదివాసీ లిబరేషన్ టైగర్స్ అనే సంస్థను స్థాపించాడని తెలిపారు. ఆదిలాబాద్ నుంచి శ్రీకాకుళం వరకూ షెడ్యూల్డ్ ప్రాంతాలను ఐక్యం చేస్తూ ప్రత్యేక పరిపాలనా విధానాన్ని స్వయంపాలనను ఆదివాసీలకు అందించాలని తద్వారా ఆదివాసీ సమాజం విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక రంగాల్లో పురోగతి సాధించగలదని ఆయన త్రికరణశుద్ధిగా విశ్వసించాడు.జల్, జమీన్, జంగల్‌పై సర్వహక్కులు మావే అని గరించి మా గూడెంలో మా రాజ్యం కావాలని నినదించి తెగలను ఏకంచేసి పోరాడిన కొమురం భీం వారసుడు కుంజ రాము వారు అన్నారు.

అని ఈనెల 27న మొకాళ్లపెల్లి లో జరుగు కామ్రేడ్ కుంజ రాము 20వ వర్ధంతి సభకు ఆదివాసి సమాజం అంత కూడా కదంతొక్కి కదలాలని కోరారు.ఈ కార్యక్రమం లో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి భూర్కా యాదగిరి, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల రాము, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకటరత్నం, కుంజ పాపయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, దొర పటేల్ల సంఘం గంగారం మండల అధ్యక్షులు ,కార్యవర్గ సభ్యులు కుంజ కిరణ్ , మండల గౌరవ అధ్యక్షులు ఈర్ప రవికుమార్ పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి.

## ఎస్ ఎఫ్ ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, హన్మకొండ శ్రీధర్.



నర్సంపేట మార్చి23(వుదయం ప్రతినిధి): భగత్ సింగ్ 94 వర్ధంతిని పురస్కరించుకొని మాజీ ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి నాయకుల ఆధ్వర్యంలో వరంగల్ రోడ్డు కూడలిలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. తదనంతరం హనుమకొండ కాలోజీ కళాక్షేత్రంలో జరుగుతున్న (1970-2025) పనిచేసిన పూర్వ విద్యార్థి నాయకుల సమ్మేళనానికి తరలి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం చేసి దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ఉరి కంభం ఎక్కారని వారిని స్ఫూర్తిగా తీసుకొని భారతదేశంలో 1970 వ సంవత్సరంలో అధ్యయనం, పోరాటం, స్వాతంత్రం ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో ఎస్ఎఫ్ఐ ఆవిర్భవించి అనేక విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహించడమే కాకుండా సమాజం పట్ల బాధ్యతగా ఉన్న నాయకులను పౌరులను ఎస్ఎఫ్ఐ తయారు చేసిందని అన్నారు. నేటి యువతరం మరియు విద్యార్థులు భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు కోరబోయిన కుమారస్వామి, శ్రీనివాస్ రెడ్డి, అక్క పెల్లి సుధాకర్, ఇస్లావత్ నెహ్రూ, వంగ రమేష్, తాళ్ల సునీల్, పడిదం రాజేందర్, బానోత్ లక్ష్మణ్ నాయక్ ,బానోత్ వీరన్న పాలడుగుల కుమారస్వామి, రమేష్ , కందికట్ల వీరేష్, నరేష్ ,మధుకర్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శెట్టిబలిజల ఆరాధ్య దైవం “దొమ్మేటి



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వు దయం ప్రతినిధి (బోడపాటి వరప్రసాద్ ) రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ నిరక్షరాస్యత నిర్మూలనకు ఎనలేని సేవలు అందించిన స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి శెట్టి బలిజలకు ఆరాధ్య దైవంగా కొనియాడ బడుతున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలం దుగ్గుదుర్రు గ్రామంలో శెట్టిబలిజ జాతిపిత శ్రీ దొమ్మేటి వెంకటరెడ్డి గారి 172 వ జన్మదినం సందర్భంగా జరిగిన వేడుకలో మంత్రి సుభాష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత మంత్రి సుభాష్ దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర సంగ్రామంలో జాతీయోద్ధరణకు దొమ్మేటి వెంకటరెడ్డి విశేష కృషి చేశారన్నారు. ముఖ్యంగా చదువు యొక్క ఆవశ్యకతను దూరదృష్టితో ఆలోచించి వయోజన విద్యను ప్రోత్సహించడంతోపాటు, ఎన్నో ప్రాథమిక పాఠశాలలు, గ్రంథాలయాలు, రాత్రి పాఠశాలలు నెలకొల్పారని కొనియాడారు. చదువుతోనే సమానత్వం, ఆర్థిక పరిపుష్టి, జ్ఞాన సముపార్జన సాధ్యమని విద్యకు ప్రాధాన్యత ఇచ్చి, ఎన్నో పుస్తకాలు వ్రాశారన్నారు. కులాధిక్యత, అంటరానితనం ఎక్కువగా ఉన్న ఆ రోజుల్లో మనుషులంతా సమానమే అనే నినాదంతో కృషి చేశారన్నారు. ముఖ్యంగా బర్మాలో శెట్టిబలిజ సంక్షేమ సంఘం స్థాపించి, వారి అభివృద్ధికి బాటలు వేశారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, శెట్టిబలిజ సంఘాల పెద్దలు, పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్ రాజగురు సుఖ్ దేవ్ వర్ధంతి వేడుకలు...



కోరుట్ల మార్చి 23 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో ఆదివారం యువజన సంఘాల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్ రాజగురు సుఖ్ దేవ్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు ఈసందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం యువజన సంఘాల నాయకులు గాంధారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంగ్లేయుల దాస్య శృంఖలాల భారతదేశ విముక్తి కోసం చిన్న వయసులోనే తమ ప్రాణాలను తృణప్రాయంగా విడిచిన సమరయోధులని ఈ దేశం ఎప్పటికి వారిని మరవదన్నారు ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ దేశం కోసం చేసిన త్యాగాన్ని కొనియాడారు.ఈ ముగ్గురు మహనీయులు మనదేశానికి చెందిన వారు కావడం ప్రతి భారతీయునికి గర్వకారణమన్నారు

వారిని స్ఫూర్తిగా తీసుకుని యువత వారి ఆశయాలను కొనసాగించాలన్నారు ఈకార్యక్రమంలో కాసోజి ప్రశాంత్ గాంధారి శ్రీనివాస్ మల్యాల మారుతి కాసోజి ప్రతాప్ అల్లోటు ప్రమోద్ శ్రీకర్ శ్రీశాంత్ రాహుల్ వెంకటేష్ భరత్ రామ్ రోనీత్ తదితరులు పాల్గొన్నారు

## మల్లన్న స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



కోరుట్ల మార్చి 23 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం ఊట్పల్లి గ్రామంలో ఆదివారం శ్రీ మల్లన్న స్వామిని జాతర మహోత్సవం సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అనంతరం ఆయన మాట్లాడుతూ మల్లన్న స్వామి ఆశీర్వాదాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు మల్లన్న స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు

# నిరుపేద లారీ డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం

యాదాద్రి భువనగిరి/రాజాపేట, మార్చి 23 వుదయం ప్రతినిధి: రాజాపేట మండలం పుట్టగూడెం గ్రామానికి చెందిన ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మాలోత్ రాంజీ నాయక్ బీబీనగర్ మండలం జియపల్లి తండా కి చెందిన ధరావత్ లచ్చిరాం నాయక్ లారీ డ్రైవర్ వృత్తి రీత్యా ప్రమాదవస్తు టక్కర్ కాగా గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ చనిపోగా అంత్యక్రియలు చేయలేని స్థోమతలో ఉన్నారని తెలుసుకుని ఫోన్ పే ద్వారా తన వంతుగా అర్థిక సహాయం చేశారు.

# రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



కోరుట్ల మార్చి 23 (వుదయం ప్రతినిధి) మేడిపల్లి మండలం మాచాపూర్ గ్రామంలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవం సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ స్వామివారి ఆశీర్వాదాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ రెడ్డి భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నెగూడం మాజీ సర్పంచ్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నోటి దూల మాటలు ఉపసహరించుకోండి కేసిఆర్ :

## ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం



మధిర, మార్చి 23 (వుదయం ప్రతినిధి)కేసిఆర్ నోటి దూల మాటలు ఉపసహరించుకోవలని ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాధ%శీ% అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ లో నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి గెలిచి ముఖ్యమంత్రిగా తన ఐదేళ్ల పాలనలో చంద్రబాబు తన పదేళ్ల పాలనా కాలంలో తెలంగాణా ప్రాంతం లోను ఆంధ్రప్రాంతం లోనూ సంపదను సృష్టించిన విషయం మీకు తెలుసు అందులో టిడిపిలో వివిధ హోదాలలో పనిచేసిన మీకు భాగస్వామ్యం ఉన్నది. అది మరచి టీడీపీని నాయకులను పత్రికలను దృష్టిలో పెట్టుకొని దూషిస్తూ నిన్న ఎర్రవల్లి లోని మీ ఫాం హౌస్ లో మీ కార్యకర్తల సమావేశంలో గుంట నక్కల భాషను వాడి చేసిన వ్యాఖ్యలను టీడీపీ తీవ్రంగా ఖండిస్తున్నది. గతంలో మీరు మీ పార్టీయేతర పాలకులను సన్నాసులు దద్దమ్మలు తప్పుగా అన్నని నిజాం కదా అని అన్నారు. ముఖ్యంగా టీఆర్ఎస్ పేరుమార్చి బీఆర్ఎస్ అని పెట్టి దాని శాఖలను ఇతర రాష్ట్రాలలో పెట్టించిన మీరు ఆయా రాష్ట్రాలలో సంపదలను దోచుకోవటానికా అని అనుకొనే ప్రమాదమున్నది మీరు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ కమిటీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు,పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు, మధిర రూరల్ మండల అధ్యక్షుడు మార్నీడు పుల్లారావు, కార్యదర్శి మాదల నరసింహారావు, రాష్ట్ర నాయకురాలు మేడిపల్లి రాణి, మధిర వార్డ్ కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు పాశం రామనాథం, మేడ వెంకటేశ్వరావు, వనమా వెంకటి, నట్టు వెంకటేశ్వర్లు, మేడేపల్లి కిషోర్, బి రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం



జన్నారం,మార్చ్ 23(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని కొత్తూరుపల్లి గ్రామంలో పోచమ్మ దేవాలయ నిర్మాణానికి సహకరిస్తారని దేవునిగూడెం గ్రామానికి చెందిన గుర్రం జలేందర్ రెడ్డి అన్నారు. శనివారం దేవాలయ కమిటీ సభ్యులకు ఐదు వేల ఒక వంద పదహారు రూపాయల నగదుతో పాటు 60 సిమెంట్ బస్తాలు ఆయన విరాళంగా అందజేశారు. దీంతో జలంధర్ రెడ్డికి దేవాలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మధిర కళాకారులకు పుట్టినిల్లు: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్.



మధిర,మార్చి23(వుదయం ప్రతినిధి) మధిర కళాకారులకు పుట్టినిల్లుని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ పేర్కొన్నారు. ఆదివారం సీతారామాంజనేయ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాల ఏకపాత్రాభినయ కళా పోటీలను 3 రోజులు పాటు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మధిర ప్రాంతం కళాకారులకు పుట్టినిల్లుగా అభివృద్ధి చెంది ఎన్నో రాష్ట్రాల్లో కళా ప్రదర్శనలు చేసి బహుమతులను అందుకున్నారన్నారు. పెరుగుతున్న టెక్నాలజీలో నేటి తరానికి కళాకారుల ఆవశ్యకతను, గొప్పతనాన్నిఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ ప్రాంత కళాకారులు ఎన్నో రాష్ట్రాలలో కళా ప్రదర్శనను చేసి చరిత్రను, పౌరాణిక, ఏకపాత్ర అభినయాలు ఇలా ఎన్నో కలలను ప్రజలకు కళ్ళకు కట్టినట్లుగా ప్రదర్శించి ప్రజలను ఇప్పించగలిగారు. ఇలా భవిష్యత్తు తరాల్లో కూడా కళాకారుల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రభుత్వం కళాకారులను ప్రోత్సహించడంతో పాటు ఆర్థికంగా కూడా ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు, మధిర పట్టణ కార్యదర్శి పడకంటి మురళి, మండల కార్యదర్శి మందా సైదులు, తేలప్రోలు రాధాకృష్ణ వడ్రన్నపు మధు, పల్లికంటి వెలసన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు భగత్ సింగ్

## నారాయణపేటలో భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడుకలు



నారాయణపేట టౌన్ మార్చ్ 23 (వుదయం ప్రతినిధి) షహీద్ భగత్ సింగ్ 94 వర్ధంతి వేడుకలను నారాయణపేట జిల్లా కేంద్రంలో సిపిఐఎంఎల్ మాస్ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం కె. కాశీనాథ్ పి. వై . ల్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు మాట్లాడుతూ ఆనాడు దేశం కోసం అతి చిన్న వయసులోనే 23 ఏళ్ల వయసులోనే భారతదేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని వణుకు పుట్టించిన గొప్ప దేశభక్తుడు కామ్రేడ్స్ భగత్సింగ్ అన్నారు. అలాంటి భగత్ సింగ్ స్ఫూర్తితో నేటి యువత సామ్రాజవాదానికి కుల మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. ఆనాడు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవులు కలిసి అమెరికా సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా బ్రిటిష్ పాలకులకు వణుకు పుట్టించే విధంగా పోరాటాలు సాగించి దేశ స్వాతంత్రం లో ముందుండి ప్రాణాలు అర్పించిన గొప్ప దేశభక్తులు కామ్రేడ్ భగత్ సింగ్ రాజ్ గురుసుకుదేవులు అన్నారు. నేటి పాలకులు ఆనాడు దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలను తృణప్రాయం అర్పించి న షాహిద్ భగత్ సింగ్ రాజ్ గుర్ సుఖదేవ్ ల ఆశయాలను ఈనాటి పాలకులు తుంగలో తొక్కుతూ నేడు భారతదేశంలో అమెరికా సామ్రాజ్యవాదాని కుల మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ భారతదేశంలోని యువకులను అటువైపు మళ్ళిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి నారాయణ, సహాయ కార్యదర్శి అంజి, మండల కార్యదర్శి నరసింహులు,టౌన్ నాయకులు ఆలేనూర్ రామకృష్ణ, నజీర్, దేవేందర్, లక్ష్మణ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైన ప్రసాద్ కు సాయం చేసిన రవీందర్ నాయక్.



యాదాద్రి భువనగిరి/రాజాపేట, మార్చి 23 వుదయం ప్రతినిధి: రాజాపేట మండలం పుట్టగూడెం గ్రామానికి చెందినభూక్యా ప్రసాద్ నాయక్ సిద్ధిపేట ప్రభుత్వ పాఠశాలలో 9వ, తరగతి చదువుతూ ఇండియా అకాడమీలో మౌంటెన్ బై సైక్లింగ్ ఛాంపియన్షిప్ జాతీయ స్థాయిలో ఎంపికై ఈనెల 28, 29 తేదీలలో హర్యానా వెళ్తుండగా ఆదివారం తన వంతు 3000 రూపాయలు ఎన్.ఎస్. యు.ఐ. జిల్లా కార్యదర్శి మూడవత్ రవీందర్ నాయక్ ఆర్థిక సాయం చేసే అభినందించారు. ఈకార్యక్రమంలో భూక్యా గణేష్ నాయక్, భూక్యా వినోద్ నాయక్, భూక్యా ప్రవీణ్ నాయక్, శివ కుమార్ కుమార్ తదితరులు పాల్గున్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడుదాం మండల సిపిఎం కార్యదర్శి మంద సైదులు



మధిర,మార్చి23(వుదయం ప్రతినిధి)భగత్ సింగ్ 94వ వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పలు గ్రామాలలో నిర్వహించారు. ఆదివారం దెందుకూరు గ్రామంలో భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమంలో సిపిఎం మధిర మండల కార్యదర్శి మందా సైదులు పాల్గొని మాట్లాడుతూఆనాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి అనేకమంది అమరులుఅయ్యారన్నారు. భగత్ సింగ్, రాజు గురు సుఖదేవ్ లను బ్రిటిష్ ప్రభుత్వం ఉరితీసింది. మమ్ములను చంపగలరు కానీ మా ఆశయాలను లక్ష్యాలను ఎప్పటికీ చంపలేరు అని అన్నారు. దోపిడీకి గురయ్యే ప్రతి పేద వాళ్ళకి అండగా పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమే అని భారత కమ్యూనిస్టు ఉద్యమ స్థాపనలో భగత్ సింగ్ సహచరులు పనిచేయడం. భారత ప్రజానీకాన్ని కులాలకు మతాలకు అతీతంగా ఐక్యం చేసి ముందుకు నడిపించడం భగత్ సింగ్ వంటి విప్లవకారుల నుండి కమ్యూనిస్ట్ పార్టీ ఆదర్శాలను స్వీకరించిందని తెలియజేశారు. భగత్ సింగ్ అనుచరుడని అందుకు కమ్యూనిస్టులంతా గర్వపడుతున్నారని తెలియజేశారు. నాడు బ్రిటిష్ వాళ్లు భారతీయులపై చేసిన దాడులు కంటే నేటి ప్రభుత్వాలు భారతీయులపై చేస్తున్న దాడులు పన్నుల దోపిడీ ఎక్కువయ్యాయని వాటి ఫలితంగా రైతులు కూలీలు పేద ప్రజలు అప్పులు ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఈ ఆత్మహత్యలకు ప్రభుత్వాలే బాధ్యత వహించాలనిడిమాండ్ చేశారు. ఇబ్బందుల్లో ఉన్న ప్రతి ఒక్కరూ ఎర్రజెండా పట్టి ఉద్యమించాలి తప్ప ఆత్మహత్యలు చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. సిపిఎం మండల నాయకులు ఓట్ల శంకర్రావు యువజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎలిజాల గోపి నాథ్ గ్రామ కార్యదర్శిఅల్లూరి నాగేశ్వరరావు,అంజి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రేచినీలో షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం





బెల్లంపల్లి, మార్చి23 (వుదయం ప్రతినిధి) తాండూరు మండలంలోని రేచిని గ్రామంలో ఆదివారం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం అయింది. గ్రామస్తులు బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం దండే సత్తయ్య ఏ మల్లయ్య కుటుంబ సభ్యులు మొక్కులు చెల్లించుకునేందుకు రెబ్బన మండలంలోని ఓ దేవాలయంకు వెళ్లారు. మధ్యాహ్నం షార్ట్‌సర్క్యూట్‌తో ఇంట్లో నిప్పంటుకుంది. ఇంట్లో ఉన్న బీరువాలో సామాన్లు, వస్తువులు, దుస్తులు పూర్తిగా దగ్ధమయ్యాయి.

గ్రామస్థులు గమనించి నీటితో మంటలను చల్లార్చారు. అనంతరం బెల్లంపల్లి నుంచి వచ్చిన అగ్నిమాపక సిబ్బంది మంటలను పూర్తిగా ఆర్పివేశారు. ఇల్లు పూర్తిగా దగ్ధం కావడంతో ఇంట్లోని వస్తువులు, నగదు దగ్ధం అయింది. సత్తయ్య కుటుంబం కట్టుబట్టలతో బయటే ఉన్నారు.

బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు.

# రోడ్డు ప్రమాదంలో తల్లి కొడుకు మృతి

## బైకును ఢీకొట్టిన డీసీఎం వ్యాన్



మార్చి 23 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గాంధీనగరం జాతీయ రహదారిపై ఆదివారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది వివరాల్లోకెళితే ద్విచక్ర వాహనంపై నారావారి గూడెం గ్రామం నుండి స్వగ్రామానికి తిరిగి వెళుతున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని తల్లి కొడుకు అక్కడికక్కడే మృతి చెందారు మృతులు ఎన్టీఆర్ జిల్లా ముష్టికుంట్ల గ్రామానికి చెందిన అర్పపల్లి కృష్ణ (55) తన తల్లి సరస్వతి తో పాటు నారం వారి గూడెం గ్రామంలో బంధువులు ఇంటికి ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరిగి వెళుతున్న క్రమంలో వీరిని ఎదురుగా వస్తున్న డీసీఎం వాహనం ఢీకొట్టడంతో తల్లి కొడుకు మృతి చెందారు ప్రమాదానికి కారణమైన వాహనం సంఘటన స్థలంలో ఆగకుండా వెళ్ళిపోయింది దమ్మపేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు

# భగత్ సింగ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి.

**ఘనంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడుకలు.**
**భగత్ సింగ్ యూత్ కమ్యూనిటీ హాల్ భవన%శీ% ప్రారంభం.**
**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.**
**భగత్ సింగ్ యూత్ అధ్యక్షుడు దేవేందర్.**



ఖానాపురం మార్చి 23 వుదయం ప్రతినిధి. భగత్ సింగ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి భగత్ సింగ్ యూత్ కు యువతకు పిలుపునిచ్చారు. మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో భగత్ యువజన సంఘం ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి కార్యక్రమాని ఏర్పాటు చేసి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళుర్పించి భగత్ కమ్యూనిటీ హాల్ ను ఉమ్మడి జిల్లా ఓడిసిఎంఎస్ చైర్మన్ గూగులోతు రామస్వామినాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య, భగత్ సింగ్ యూత్ అధ్యక్షుడితో కలిసి మాజీ ఎమ్మెల్యే కమ్యూనిటీ హాల్ను ప్రారంభించారు. భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహానదానంను మాజీ ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మేకల కుమారస్వామి, భగత్ వ్యవస్థాపక అధ్యక్షుడు తక్కలపల్లి కరుణాకర్రావు, భగత్ యువజన సంఘం కార్యదర్శి కోడిమాల యాకస్వామి, కన్వీనర్ కోరే సుధాకర్, ఉపాధ్యక్షుడు కొనుక్కటి రమేష్, ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ చైర్మన్ కత్తులవెంకటేశ్వర్ రావు, వైస్ చైర్మన్ కొలుగురి దేవేందర్రావు, సభ్యులు పోతరాజు కరుణాకర్, కర్రె రమేష్, కోడిమాల సురేష్, కొనుక్కటి కరుణాకర్, కొనుకటి రాజు, జునుకల అశోక్, రాజబోయిన ప్రభాకర్, రాజన్న, తిరుమల్, జంగిలి వెంకన్న, సుదర్శన్, సోమయ్య గ్రామస్తులు ఆరెల్లి రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హనుమాన్ రైతు పరపతి సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం.

## అధ్యక్షుడు తక్కెళ్ళపల్లి బాబురావు.



ఖానాపురం మార్చి 22 వుదయం ప్రతినిధి. మండలంలోని రంగాపురం గ్రామంలోని శ్రీ హనుమాన్ రైతు పరపతి మార్కెటింగ్ సహాయ సహకార పొదుపు సంఘం నూతన అధ్యక్షుడుగా తక్కెళ్ళపల్లి బాబురావుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు, శ్రీ హనుమాన్ రైతు పరపతి మార్కెటింగ్ సహాయ సహకార పొదుపు సంఘం అధ్యక్షుడు తక్కలపల్లి బాబురావు, ఉపాధ్యక్షుడు బందారపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మాచర్ల నరేష్, సహాయ కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్, కోశాధికారి పొద్దుటూరి వాసుదేవ్, కార్యవర్గ సభ్యులు కంకల వెంకన్న, తక్కలపల్లి సంపత్ రావు,చిట్టబోయిన ప్రవీణ్, కూరెల్లి శరభయ్య తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# విద్యుత్ షాక్ ఒకరు మృతి...




పాపన్నపేట మార్చి23(వుదయం ప్రతినిధి): విద్యుత్ షాక్ కు గురై ఓ రైతు మృతి చెందిన సంఘటన మండల కేంద్రం పాపన్నపేటలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం...గ్రామానికి చెందిన బట్టి బాలయ్య (57) పొలాన్ని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కౌలు తీసుకున్న పొలం వద్ద బోరు మోటారు పని చేయకపోవడంతో దానిని రిపేర్ చేసేందుకు ఆదివారం పొలం వద్దకు వెళ్ళాడు. మోటారు స్టార్టర్ వద్ద రిపేర్ చేస్తుండగా విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. అటుగా వెళ్లిన స్థానికులు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. భార్య కిష్టమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

# పిల్ల పుట్టకముందే కుల్ల కడుతున్న విపక్షాలు

## ఎందరు ఏకమైన బిజెపిని ఎదుర్కోలేరు

## బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ



నారాయణపేట టౌన్ మార్చ్ 23 (వుదయం ప్రతినిధి)డిలిమిటేశన్ విషయంలో విపక్షాల పార్టీలు పిల్ల పుట్టక ముందే కుల్ల కుట్టినట్లు వ్యవహరిస్తున్నాయని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగు రావు నామాజీ ఒక ప్రకటనలో విమర్శించారు. అసలు కేంద్ర ప్రభుత్వం డిలిమిటేషన్ విషయంపై ఎలాంటి నిర్ణయం తీసుకాకున్నా దక్షణ భారత దేశం లోని విపక్షాల పార్టీలు రాద్ధాంతం సృష్టిస్తున్నాయనీ అన్నారు. చెన్నైలో జరిగిన విపక్ష పార్టీల సమావేశంలో పాల్గొన్న పార్టీలన్నీ ఒక దొంగల ముఠా అని అన్నారు. వారు సాధించిన అభివృద్ధి చెప్పుకోవడానికి ఏమీ లేక ప్రాంతీయ ద్వేషాలను రెచ్చ గొడుతున్నయని అన్నారు. ఆ సమావేశంలో పాల్గొన్న సి ఎం లు,పార్టీల నాయకులు పీకల్లోతు అవినీతిలో కూరుకున్న పార్టీలే నని అన్నారు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, పార్టీలు మద్యం కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్నయనే అన్నారు. వారి అవినీతి మరకలు బయట పడొద్దనే లేని పోని డిలిమిటేషన్ కు తెర తిశాయని అన్నారు

.ఎందరు ఎన్ని కుట్రలు చేసినా బిజెపి నీ అడ్డుకోలేరని స్పష్టం చేశారు. కాగా రాష్ట్రంలో కయ్యం ఆడుతూ కాంగ్రెస్,బి ఆర్ ఎస్ పార్టీలు అక్కడ ఎలా కలిశాయని ప్రశ్నించారు.

దీంతో బి ఆర్ ఎస్,కాంగ్రెస్ ఒక్కటేనన్న విషయం రుజువైందని అన్నారు. రానున్న రోజుల్లో ఆరెండు పార్టీల కు తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను

# మహనీయుల ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

**సేవాభారతి జిల్లా ఆధ్యక్షులు ఆకుతోట సాయిబాబు**

**సుభాష్ యూత్, ఆర్ ఎస్ ఎస్ ఆద్వర్యంలో రక్తదానం**



నాగర్ కర్నూల్ మార్చి 23(వుదయం ప్రతినిధి) దేశం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా ఆర్పించిన భగత్ సింగ్, రాజుగురు, సుఖ్ దేవ్ ల బలిదాన దివస్ మరిము ఆర్ ఎస్ ఎస్ సినియర్ ప్రచారక్ పటోళ్ళ రాంరెడ్డి వర్గంతి సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ఈదమ్మ గుడి దగ్గర సుభాష్ యూత్ మరియు ఆర్ ఎస్ ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం లో సుభాష్ యూత్ సభ్యులు ,ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు మరియు,ఈదమ్మ గుడి కాలని యువకులు 50 మందికి పైగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సేవాభారతి జిల్లా ఆధ్యక్షులు ఆకుతోట సాయిబాబు ప్రసంగిస్తూ రక్తం దానం చేసి ఆపద సమయంలో ఎంతోమంది జీవితాలను ఆదుకునే బాగ్యం దక్కినందుకు అదృష్టవంతులుగా బాపాంచాలని అన్నారు. రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని కోరారు. దేశంకోసం ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్, రాజుగురు, సుఖ్ దేవ్ లాంటి మహనీయుల ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంద పుల్లారెడ్డి, డాక్టర్ రోపిత్, ఆర్ ఎస్ ఎస్ విభాగ్ సంఘచాలక్ ఏమిరెడ్డి శ్రీనివాస్, విభాగ్ కార్యవాహ పత్తికొండ రాము, కార్యకర్తలు, మరియు యవకులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా రక్త దాన శిబిరం నిర్వహించిన భగత్ సింగ్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు రామకృష్ణ గౌడ్



అలంపూర్ మార్చి 23 (వుదయం ప్రతినిధి)అయిజ మండలం పర్దిపురం గ్రామంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన సభ నిర్వహించడం జరిగిందని భగత్ సింగ్ యూత్ రామకృష్ణ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఐజ ఎస్సై శ్రీనివాస్, భగత్ సింగ్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు రామకృష్ణ గౌడ్, తాహెర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్ చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని దేశ, రాష్ట్ర భవిష్యత్తు కోసం యువత నూతన పోరాటాలకు పూనుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో 40 మంది యువకులు తమ రక్తాన్ని దానం చేశారు. ఈ కార్యక్రమంలో రాజన్న యాదవ్, కురువ చంద్రన్న, శ్రీను యాదవ్, డబ్బమల్లన్న గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వినోద్

బెల్లంపల్లి, మార్చి23 (వుదయం ప్రతినిధి) అంధత్వ నివారణకు రాష్ట్ర ప్రభుత్వం కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు పంపిణీ చేస్తుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ అన్నారు. విద్యార్థుల్లో దృష్టి లోపాన్ని నివారించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఆదివారం బెల్లంపల్లి పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల విద్యార్థులకు నేత్ర వైద్య నిపుణులు అధికారులతో కలిసి కంటి అద్దాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆరోగ్య సమస్యలు తలెత్తకముందే విద్యార్థులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యల పట్ల వైద్యాధికారులు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం ఆర్ బి ఎస్





కే పథకం కింద విద్యార్థులకు కంటి సమస్యలు, అనిమియా ఇతర ఆరోగ్య సమస్యలను వైద్యనిపులతో గుర్తించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఆరోగ్య సమస్యలను అధిగమించాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత విద్య కోసం నియోజకవర్గంలో అన్ని రకాల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో అధికారులు నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ కుంజ రాము 20వ వర్ధంతి సభకు తరలిరండి.

**-తుడుందెబ్బ మండల అధ్యక్షుడు అలెం కృష్ణ.**

బయ్యారం (వుదయం ప్రతినిధి)మార్చ్ 23. బయ్యారం మండల కేంద్రంలో ఆదివాసీ లిబరేషన్ టైగర్ వ్యవస్థాపక కార్యదర్శి కుంజ రాము 20వ వర్ధంతి పోస్టర్ ను తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ అధ్యక్షత ఏర్పాటు చేసిన సమావేశంలో మండల అధ్యక్షుడు అలెం కృష్ణ ఆవిష్కరించారు.మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం మోకాళ్ల పల్లి గ్రామంలో మార్చ్ 27 న నిర్వహించే కామ్రేడ్ కుంజ రాము 20 వ వర్ధంతి సభ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని తుడుం దెబ్బ నాయకులు కోరారు.ఈ సందర్భంగా ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందబ్బా రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ మాట్లాడుతూ ఆదివాసి స్వయం పాలన కావాలని,ఐదో షెడ్యూలు ప్రకారం ఆదివాసీ లకు ప్రత్యేక రాష్ట్రం కావాలని వారు కోరారు.ఈ వర్ధంతి సభ కు ఆదివాసి సమాజం,ఆదివాసి విద్యార్థులు, మేధావులు, ఉద్యోగస్తులు, ప్రజా శ్రామికులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల రాము,రాష్ట్ర కార్యదర్శి బుర్కా యాదగిరి,తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకటరత్నం, తుడుం దెబ్బ బయ్యారం






మండల అధ్యక్షుడు అలెం కృష్ణ,కుంజ పాపయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో భగత్ సింగ్ రాజగురు సుఖదేవ్ లకు ఘన నివాళి



మధిర మార్చి 23 (వుదయం ప్రతినిధి)మధిర స్విమర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వతంత్ర సమర యోధులు భగత్ సింగ్ రాజగురు సుఖదేవ్ లకు ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రచార కార్యదర్శి లింగంపల్లి అప్పారావు మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్ పాత్ర గురించి ప్రస్తావిస్తూ ఉరితాడును ముద్దాడిన మహానుభావుడు అని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా కొంత మేరైనా భావితరాలకు భగత్ సింగ్, రాజగురు సుఖదేవ్ ల చరిత్ర తెలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి, చుక్కా రాంబాబు ఊటుకూరి భాస్కర్ రావు, గండూరి రాంబాబు, ఉప్పెర సాంబశివారెడ్డి, శీలం శ్రీనివాస్ రెడ్డి, ఆదూరి అబ్రహాం, అన్నపూర్ణ శాస్త్రి, ఇన్ స్టైల్ రాము, వెంకటేశ్వర రెడ్డి, వట్టే సైదులు, శాఖముడి బ్రహ్మయ్య, కొత్తూరు నరసింహ రావు, మాచర్ల శ్రీనివాస రావు, దాచే పల్లి రాము తదితరులు పాల్గొన్నారు

## ఆర్య వైశ్య ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు...




కుత్బుల్లాపూర్, మార్చి 23,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంబాద్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కల్వకుర్తి సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పాల వెంకటేష్ ముఖ్య అతిధులుగా నిజాంపేట్ సప్తపది ఫంక్షన్ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆర్య వైశ్య ఆఫీషల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి వారిని ఘనంగా సన్మానించి మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య ఆఫీషల్స్, ప్రొఫెషనల్స్ స్టేట్ ప్రెసిడెంట్ శిల్ప వందనపు, ప్రెసిడెంట్ శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కట్ట రవి, మేడ్చల్ జిల్లా వైశ్య మహిళా విభాగం ప్రెసిడెంట్ కవిత, ఐవిఎఫ్ ప్రెసిడెంట్ నవీన్ కుమార్, స్టేట్ కమిటీ సభ్యులు, ఆర్య వైశ్య ఆఫీషల్స్, ప్రొఫెషనల్స్ సభ్యులు సౌమ్య, మౌనిక, సురేష్, వినయ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల రెడ్డి మూడవ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన

### మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాల నర్సింహులు, మాజీ కౌన్సిలర్ సీఎం సురేష్



అలంపూర్ మార్చి 23 (వుదయం ప్రతినిధి) ఆదివారం అయిజ మున్సిపల్ పట్టణంలో స్వర్గీయ మాజీ ఎంపీపీ తిరుమల రెడ్డి మూడవ వర్ధంతి సందర్భంగా ఆయన శిష్యులు, అభిమానులు పులకుర్తి తిరుమల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అయిజ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ మాల నర్సింహులు, మాజీ కౌన్సిలర్ సీఎం సురేష్ మాట్లాడుతూ మాజీ ఎంపీపీ స్వర్గీయ పులకుర్తి తిరుమల్ రెడ్డి భౌతికంగా మన మధ్యలో లేకపోయినా కానీ ఆయన జ్ఞాపకాలు, ఆశలు, ఆలోచన విధానాలు, నిత్యం ఎప్పటికీ ఆదర్శం అని అన్నారు. రైతు కష్టాలను తెలుసుకొని అన్నదాతల కష్టాలను తీర్చిన రైతు బాంధవుడు పులకుర్తి తిరుమలరెడ్డి అని అన్నారు. నేటి యువతరానికి తిరుమలరెడ్డి రాజకీయ జీవితం ఆదర్శమని అన్నారు. అనునిత్యం అయిజ మండల ప్రజల శ్రేయస్సు కోసం పరితపించే గొప్ప నాయకుడు తిరుమల్ రెడ్డి అని అన్నారు. ఆయనే లేకపోయి ఉంటే రాజకీయంలో మేము ఎవరో కూడా తెలియదని అన్నారు. మాకు రాజకీయ భిక్ష పెట్టిన గురువర్యులు మహోద్దారకుడు నిత్యం మా మదిలో శ్రేయోభిలాషి పి.తిరుమల్ రెడ్డి అని అన్నారు. ఆయన ఎక్కడున్నా ఆయన ఆశయాలు ఆలోచన విధానాల కోసం ప్రజా శ్రేయస్ కోసం మేము పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సినియర్ నాయకులు ఉండేకరి మల్లయ్య, మాజీ వైస్ చైర్మన్ మాల నరసింహులు, మాజీ కౌన్సిలర్ సీఎం సురేష్ ,రఘునాథ్ రెడ్డి, చాకలి నరసింహులు, ఎరుకల వెంకటేశు, మురళి, చాకలి హుస్సేన్, బోయ లక్ష్మణ,మౌలా, అంజి, నేస వెంకటేశు, మేకల శ్రీను, గాండ్ల విజయ్, బోయ శ్రీను, వీర శేఖర్, తిమ్మప్ప, బుడజంగాల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అశ్వ మారెప్ప, బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షుడు మాల మల్లికార్జున్,ఎం. వీరేశ్, నరేష్, టిఫిన్ సెంటర్ అంజి, రాము, రియల్ ఎస్టేట్ దారులు, పట్టణ ప్రజలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి అరుణమ్మకు వినతిపత్రం అందజేసిన జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి

అలంపూర్ మార్చి 23 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లాలో గల వివిధ సమస్యలను ఆదివారం ఎంపీ అరుణమ్మ దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రంను జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి, అయిజ మండల అధ్యక్షుడు గోపాల కృష్ణ అందజేశారు. జిల్లాలోని ప్రధాన సమస్యలు వనపర్తి- మంత్రాలయం (%చీ.ఎ%-165) జాతీయ రహదారి మంజూరు చేయించుట గురించి, వనపర్తి నుండి కొత్తకోట మీదుగా జోగులాంబ గద్వాల జిల్లాలో గద్వాల అయిజ నాగలదిన్నె మీదుగా మంత్రాలయం వరకు నూతన జాతీయ రహదారి ప్రతిపాదనలు మీ ద్వారా కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించుట గురుంచి, చెన్నై - సూరత్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ వే ( N.H150-జ%) కు సర్వీస్ రోడ్డు మంజూరు చేయుట గురించి, జోగులాంబ గద్వాల జిల్లాలో 78 కిలోమీటర్ల మేర గల చెన్నై సూరత్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ వే పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు నేషనల్ హైవేకు అటు ఇటు రెండు వైపులా మిగులు భూమి ఉండడం వల్ల దారి ఇబ్బందికరంగా మారింది. కావున జోగులాంబ గద్వాల జిల్లాలో చెన్నై సూరత్ ఎక్స్ప్రెస్ వే కి అనుబంధంగా సర్వీస్ రోడ్డును కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెల్లి సర్వీస్ రోడ్డు మంజూరు చేయించుట గురించి, అలాగే



జోగులాంబ గద్వాల జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు మంజూరు చేయుట గురించి, జిల్లాలో వ్యవసాయాధారిత ప్రజలు సుమారు 80 శాతం దాకా ఉన్నారు. ఇక్కడ వ్యవసాయ ఆధారిత ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి లభిస్తుందని అందువలన కేంద్ర ప్రభుత్వం ద్వారా వ్యవసాయ ఆధారిత ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు మంజూరు చేయించుట గురించి, అయిజ పట్టణ సబ్ పోస్ట్ ఆఫీస్ ను ప్రధాన పోస్ట్ ఆఫీస్ గా అప్ గ్రేడ్ చేయించుట గురించి, జిల్లాలో రెండవ పెద్ద పట్టణమైన అయిజ పట్టణ సబ్ పోస్ట్ ఆఫీస్ ను ప్రధాన తపాలా కార్యాలయంగా అప్ గ్రేడ్ చేయించగలరని తెలుపుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐజ మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, లక్ష్మణ్ గౌడ్, పులికల్ రాజశేఖర్, ప్రదీప్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని చిత్రపటానికి పూలమాల వేసిన ఉమ్మడి జిల్లా ఓడిసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్.

ఖానాపురం మార్చి 23 వుదయం ప్రతినిధి.మండలంలోని బుదరావుపేట గ్రామానికి చెందిన జిల్లా అనుభవ వైద్యుల సంఘం అధ్యక్షుడు ఏనుగుతల వెంకటనారాయణ తండ్రి ఏనుగుతల మల్లయ్య ఇటీవలే మృతి చెందగ మృతిని చిత్రపటానికి ఉమ్మడి జిల్లా ఓడిసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్ పూలమాల వేసి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.



ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాపన్నపేటలో ఎంపీ జన్మదిన వేడుకలు

పాపన్నపేట మార్చి23(వుదయం ప్రతినిధి): మెదక్ ఎంపీ రఘునందన్ రావు జన్మదిన వేడుకలు ఆదివారం బిజెపి పాపన్నపేట మండల మాజీ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి నాయకులందరూ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.



ఈ సందర్భంగా బిజెపి మండల నాయకులు మాట్లాడుతూ రఘునందన్ రావు ఎంపీగా గెలిచినప్పటి నుంచి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని, మండలంలోని తొమ్మిది గ్రామాలకు 45 లక్షల రూపాయల సిసి రోడ్లు మంజూరు చేయించారని గుర్తు చేశారు. ఏడుపాయల వన దుర్గ మాత ఆశీస్సులతో ఎంపీ రఘునందన్ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బికొండ రాములు, మెట్టు దుర్గాప్రసాద్, నరేష్ ,భాగేష్ ,వడ్ల భాగేష్, సత్యం ,గౌస్ పాషా ,జగదీశ్వర్, సుధాకర్ ,చంద్రయ్య ,మల్లేశం, నర్సింలు ,సాయిబాబా, సాయిలు, మల్లేశం, రాజు, శ్రవణ్, చంద్రశేఖర్, చక్రపాణి, గోపాల్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిఎస్ సునంద హాస్పిటల్లో రెండు మోకాళ్ళ కీళ్ళ మార్పిడి



నారాయణపేట టౌన్ మార్చ్ 23 (వుదయం ప్రతినిధి) నారాయణ పేట పట్టణంలోని పిఎస్ సునంద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో మేనేజింగ్ డైరెక్టర్ డా. ప్రసాద్ శెట్టి,డా.దీపికా శెట్టి వారి వైద్య బృందం మోకాలి కీళ్ల మార్పిడి చికిత్స ను విజయవంతం చేసారు.వివరాల్లోకి వెళితే కొల్లాపూర్ కు చెందిన మాణిక్యమ్మ అనే 65 సంవత్సరాల వృద్ధురాలు గత కొన్ని రోజులుగా తీవ్రమైన మోకాలి నొప్పులతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరారు. కాగా డా. ప్రసాద్ శెట్టి వైద్య సేవలను గురించి తెలుసుకొని వారిని సంప్రదించగా ఆదివారం ఆపరేషన్ ద్వారా ఒకేసారి రెండు మోకాలి కీళ్ల మార్పిడి చేశారు. చికిత్స ను అతి తక్కువ ఖర్చుతో విజయవంతం చేయడంపట్ల మాణిక్యమ్మ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేసి డా. ప్రసాద్ శెట్టి డా. దీపికా శెట్టి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## తిరుమల్ రెడ్డి 3వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన సింగల్ విండో మాజీ అధ్యక్షుడు సంకాపురం రాముడు



అలంపూర్ మార్చి 23 (వుదయం ప్రతినిధి)కీ.శే. పులకుర్తి తిరుమల్ రెడ్డి తృతీయ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసిన సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు ఉత్తనూర్ గ్రామంలో కీ.శే. పులకుర్తి తిరుమల్ రెడ్డి విగ్రహానికి, అయిజ బి ఆర్ ఎస్ పార్టీ ఆఫీసు నందు వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తిరుమల్ రెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన ఆశయాలను మునుముందు కొనసాగిస్తామని తెలిపారు. అలాగే ఈ సందర్భంగా అయిజ ముస్లిం సోదరులకు సంకాపురం రాముడు అన్నదానం కార్యక్రమం చేయుటకు రూ.5000 అందచేసారు. ఈ కార్యక్రమంలో బింగ్గిదొడ్డి మాజీ ఎంపీటీసీ చిన్న రాముడు, నౌరోజీ క్యాంపు మాజీ సర్పంచ్ భద్రయ్య, కుటకనూర్ మాజీ సర్పంచ్ బిందాస్, బింగ్గిదొడ్డి నగేశ్, ఈడిగోనిపల్లిమాజీ సర్పంచ్ తాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగిలో కారు బీభత్సం

హైదరాబాద్,మార్చి23(వుదయం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా నార్సింగి ఔటర్ రింగ్ రోడ్డుపై కారు బీభత్సం సృష్టించింది. మితిమీరిన వేగంతో డివైడర్ ను కారు ఢీ కొట్టి అనంతరం పల్టీలు కొట్టుకుంటూ రోడ్డు పైకి దూసుకువచ్చి ఎదురుగా వస్తున్న టాటా సఫారి కారును ఢీకొట్టింది. క్యాబ్ లో ప్రయాణిస్తున్న డ్రైవర్ మృతి చెందాడు. టాటా సఫారి కారులో ప్రయాణిస్తున్న నలుగురు తీవ్రంగా గాయపడడడంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఓవర్ స్పీడింగ్ తోనే ఈ ప్రమాదం జరిగినట్టు గుర్తించారు.శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి గచ్చిబౌలి వెళుతున్న టాటా జైలో కారు నార్సింగి వద్దకు రాగానే అదుపు తప్పి డివైడర్ ను ఢీకొట్టింది. గచ్చిబౌలి నుండి ఎయిర్ పోర్ట్ వైపు తమ రూట్ లో వెళుతున్న టాటా సఫారీ కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కార్లు నుజ్జు నుజ్జుగా మారాయి. నార్సింగీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతి చెందిన క్యాబ్ డ్రైవర్ రాజేంద్రనగర్ మండలం శివరాంపల్లి కి చెందిన ఆనంద్ కాంబ్లీగా గుర్తించారు.

## అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అటవీ ప్రాంతంలో అక్రమార్కుల మట్టి తవ్వకాలు.?

జయశంకర్ భూపాలపల్లి మార్చి 23(వుదయం ప్రతినిధి) అటవీ ప్రాంతంలో సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే అక్రమార్కులు అటవీ ప్రాంతంలో మట్టి తవ్వకాలు జరిపారని భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ కోయాల్కర్ నిరంజన్ ఆరోపిస్తూ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఇటీవల పలిమెల మండలం లెంకలగడ్డ అటవీ ప్రాంతంలో జరిగిన మట్టి తవ్వకాలు అటవీ అధికారుల కనుసైగా లోనే జరిపారు అని ఆరోపించారు లెంకలగడ్డ అటవీ ప్రాంతంలో మట్టి తవ్వకాలు చేపట్టి గోదావరి నది లోనీ ఇసుక క్వారీ వరకు మొరము రోడ్డు నిర్మించుటకు రిజర్వ్ ఫారెస్ట్ లోని మొరము తవ్వకాలను చేపట్టారు అని అదేకకా అక్రమార్కులు అటవీ ప్రాంతంలోని చెట్లలను తొలగించరని తెలిపారు ప్రక్రియ అంత అధికారులతోపాటు అధికార పార్టీ అండ దండలతో కొనసాగిందాని ఆరోపించారు గ్రామ ప్రజల పిర్యాదు



చేస్తేనే అధికారులు సంఘటన స్థలం వద్దకు వచ్చి నామ మాత్రంగా జేసీబీ ని సీజ్ చేసి చేతులు దులుపుకున్నారు అని వెల్లడించారు సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ ఉంటే అక్రమార్కులు మట్టి తవ్వేవారా అని ప్రశ్నించారు అక్రమార్కులు తమ స్వలాభం కోసం పర్యావరణాన్ని నష్టం కలిగించే విధంగా అటవీ ప్రాంతంలో అక్రమాలకు పాల్పడ్డ వారిపై సంబంధిత శాఖ అధికారులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై ఉన్నత స్థాయి అధికారులు శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ విషయంపై వుదయం ప్రతినిధి పలమెల రేంజ్ అధికారికి వివరణ కొరడానికి ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.?

## వాణి నగర్ ఆర్య వైశ్య సంక్షేమ సంఘం అధ్యక్షులుగా పాపన్న నియమకం...

జగిత్యాల మార్చి 23 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ వాణి నగర్ ఆర్య వైశ్య సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా బొల్లం పాపన్న ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రాజేశుని శ్రీనివాస్ తెలిపారు



తనపై అత్యంత నమ్మకంతో గెలిపించిన సభ్యులందరికి పాపన్న కృతజ్ఞతలు తెలిపారు సంఘ అభివృద్ధికి ఎల్లా వేళలా కృషిచేస్తానన్నారు ఈకార్యక్రమంలో సభ్యులు నూనె శ్రీనివాస్ రాజెశుని జీవన్ కోట శ్రీనివాస్ తోపాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు

## నేడు తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్ర

జయశంకర్ భూపాలపల్లి మార్చి 23(వుదయం ప్రతినిధి)నేడు మహాదేవపూర్ మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఉదయం 7.00 గంటలకు నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్ర ను విజయవంతం చేయడానికి మండలంలోని ఉద్యమకారులందరూ తరలిరావాలని టఫ్ మండల అధ్యక్షులు సట్ల సత్యనారాయణ మండల ప్రధాన కార్యదర్శి కలికోట దేవేందర్,జిల్లా అధికార ప్రతినిధి ఎండీ అక్రమోద్దిన్ పిలుపునిస్తూ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా. చీమ శ్రీనివాస్,రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి,రాష్ట్ర కమిటీ తో పాటు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎదండ్ల గట్టయ్య హాజరుకానున్నారని తెలిపారు. మహాదేవపూర్ ఉమ్మడి మండలంలోని తెలంగాణ ఉద్యమకారుల అంతా ఉద్యమకారుల చైతన్య యాత్రలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# 10వ తరగతి పునాదిగా జీవితంలో ముందుకు సాగాలి

## మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు





మంచిర్యాల జిల్లా మార్చి23(వుదయం ప్రతినిధి): ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి పునాది వంటిదని, బలమైన పునాది నిర్మించుకుని భవిష్యత్తులో సమర్థవంతమైన దారిలో ముందుకు సాగాలని మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు అన్నారు.

ఆదివారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి జిల్లాలోని మందమర్రి, మంచిర్యాల లోని ప్రీ మెట్రిక్ వెనుకబడిన తరగతుల వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల రాజస్వ మండల అధికారి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి పునాది వంటిదని, బలమైన పునాది నిర్మించుకొని భవిష్యత్తులో మరింత ముందుకు సాగాలని అన్నారు. వసతి గృహాలలో విద్యార్థులు 10వ తరగతి వార్షిక పరీక్షలలో ఏకాగ్రతతో ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు. వసతి గృహాలలో విద్యార్థులకు సన్మార్గాన్ని సూచించేలా అధికారులు విధులు నిర్వహించాలని తెలిపారు. తనిఖీలలో సంక్షేమ అధికారులు, సంబంధిత అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బయటి వ్యక్తులు వసతి గృహాలలోకి రాకూడదని, వసతి గృహాలలో మూడు శాఖలకు చెందిన సంక్షేమ అధికారులు ఎల్లవేళలా విద్యార్థుల ప్రవర్తనను పర్యవేక్షిస్తూ వారిని క్రమశిక్షణలో ఉంచాలని, నూతన మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు.

విద్యను అభ్యసించేలా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలని, ఆ దిశగా సంక్షేమ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన దిశగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ తగు చర్యలు చేపట్టాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలందరూ సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించండి...

## జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్





కోరుట్ల మార్చి 23 (వుదయం ప్రతినిధి) రాయికల్ మెట్ పెల్లి జగిత్యాల పట్టణంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఆదివారం రాయికల్ మెట్ పెల్లి జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పనుల వసూలు ఎల్ఆర్ఎస్ పనులను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు

మెట్ పల్లి జగిత్యాల పట్టణంలో అత్యధికంగా పన్ను బకాయిలు ఉన్న షాపింగ్ మాల్ లను సందర్శించి రెండు రోజులలో బకాయిలు కట్టకుంటే సీజ్ చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు ఈనెల 31 వరకు ఉన్న గడువులో 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు గడువు లోపల అందరూ ఇంటి పన్ను బకాయిలు చెల్లించాలని లేదంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు పట్టణంలోని వార్డు అధికారుల లక్ష్యాలను నిర్దేశించి ప్రతి ఒక్క ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుడికి ఇంటి పన్ను బకాయిదారునికి ఫోన్ చేసి తప్పనిసరిగా మార్చి 31 లోపు ఫీజు చెల్లించేలా పటిష్ఠ కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు అత్యధిక బకాయిలు ఉన్న వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు బకాయిలు ఉన్న వారికి నోటీసులు జారీ చేయడం ఇంకా చెల్లించని వారి ఆస్తులను పురపాలక సంఘ చట్టం %-% 2019 ప్రకారం సీజ్ చేయడం వంటి చర్యలు తీసుకోవాలని స్పష్టంగా ఆదేశించారు పట్టణ అభివృద్ధి ప్రజల సహకారంతోనే సాధ్యమని అందరూ తమ ఆస్తి పన్నులను ఇతర మున్సిపల్ పన్నులను సకాలంలో చెల్లించాలని విజ్ఞప్తి చేశారు 100 శాతం పన్ను వసూలు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్ బిల్ కలెక్టర్లు వార్డు అధికారులకు సూచించారు ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు మున్సిపల్ కమిషనర్లు రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు

# మత యుద్ధోన్మాదాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

## ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



వరంగల్ మార్చి23( వుదయం ప్రతినిధి ) :స్వేచ్ఛ స్వాతంత్రం ప్రజాస్వామ్య పరిరక్షణకై వినాశనకర దోపిడి మతోన్మాద యుద్ధోన్మాద విధానాల పాలనను వ్యతిరేకిస్తూ సమ సమాజ స్థాపనకు ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయడమే ఏకైక ప్రత్యామ్నాయమని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు.వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని కారల్ మార్క్స్ కాలనీలో బైరబోయిన నరసయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అమెరికన్ సామ్రాజ్యవాదం పెచ్చరిల్లిపోతూ పాలస్తీనా ఇజ్రాయిల్ లాటిన్ అమెరికా లాంటి తదితర దేశాలలో యుద్ధాలను రెచ్చగొడుతూ వేలాది మంది ప్రాణాలను బలి తీసుకుంటుందన్నారు. ట్రంపు చర్యలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు వెనుకబడిన దేశాల అభివృద్ధికి పెను ప్రమాదంగా మారిందని అలాంటి అమెరికా ట్రంపు చర్యలకు మోడీ ప్రభుత్వం వత్తాసు పలకడం సిగ్గుచేటు అని అన్నారు. ఒకే దేశం ఒకే అంటూ జమిలి ఎన్నికల విధానానికి తెరలేపి నియోజకవర్గాల పునర్విభజన పేరుతో దక్షిణాది రాష్ట్రాలను నియంతృత్వంగా తమ స్వాధీనంలోకి తెచ్చుకునేందుకు మోడీ ప్రభుత్వం తాపత్రయపడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగం దారిద్ర్యం ఆకలి చావులు విపరీతంగా పెరిగి విద్యా వైద్యం కనీస వసతులు తగ్గిపోతున్నాయని ఇందుకు మోడీ ప్రభుత్వ వినాశనకర విధానాలే కారణమన్నారు. ప్రజల్లో వ్యతిరేకత రాకుండా మతం భాష ప్రాంతం లను ముందు పెట్టి రెచ్చగొట్టి తమ పబ్బం గడుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆశాజనకమైన హామీలను విస్మరించి తమ ఇష్టానుసారంగా పాలన కొనసాగిస్తున్నారని ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజకీయాలకు అతీతంగా ప్రజలందరిని సమీకరించి ఉద్యమించడమే ఏకైక ప్రత్యామ్నాయమని పిలుపునిచ్చారు.

ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి :

విప్లవ వీర కిశోరాలు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లా 94వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు ఎంసిపిఐ(యు) అద్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చిరుప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలను తృణప్రాయంగా వదిలిన భగత్ సింగ్ రాజ్ గురు దేవ్ జీవితాలు నేటి యువతకు ఎంతో ఆదర్శమని వారి అడుగుజాడల్లో ప్రమాదంలో ఉన్న దేశ సమైక్యత సమగ్రతను లౌకికత్వాన్ని కాపాడడానికి నడుం బిగించాలని పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా సంఘాల పట్టణ నాయకులు ఎండి ఆరిఫ్ చొప్పరి పద్మ పోలేపాక రాజు జన్ను విజయ కొర్ర బుచ్చయ్య రాజేందర్ అజయ్ సరోజన తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన సురభి నవీన్ జన్మదిన సంబరాలు...





కోరుట్ల మార్చి 23 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ జన్మదిన వేడుకలను కోరుట్ల పట్టణంలో గల స్వగృహంలో నిర్వహించారు ఈ సందర్భంగా నియోజకవర్గంలోని నలుమూలల నుండి భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు మహిళా సోదరులు విచ్చేసి సురభి నవీన్ కుమార్ జన్మదినం సందర్భంగా శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆ విచ్చేసిన నాయకులకు కార్యకర్తలకు సురభి నవీన్ కుమార్ భోజన వసతి ఏర్పాటు చేశారు అనంతరం సురభి నవీన్ కుమార్ మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా విచ్చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు మహిళామణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

# నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తాం...

## : కాంగ్రెస్ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, మార్చి 23,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ జి.పి.ఆర్ లేఔట్ లో మౌలిక సదుపాలయాలు సరిగా లేక కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరబాబు గౌడ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారి సమ్యసలను వివరించి వినతిపత్రం ఇచ్చారు. అంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ కమీషనర్ తో మాట్లాడి వీలైనంత త్వరలో సీసీ రోడ్, డ్రైనేజీ స్పెషల్ ఫండ్స్ ద్వారా వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, అంబ రెడ్డి, రాకేష్ రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మట్టి తవ్వకాలు, డి -వాటరింగ్ ప్రక్రియ పనులు వేగవంతం,

## నిరంతరాయంగా కొనసాగుతున్న సహాయక చర్యలు,

## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



నాగర్ కర్నూల్ మార్చి 23(వుదయం ప్రతినిధి) ఆదివారం ఎస్ఎల్బీసీ టన్నెల్ ఆఫీస్ వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో టన్నెల్ లోపల కొనసాగించవలసిన సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్ చర్చించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ . టన్నెల్ లో నీ %ఇ 1, ఇ% 2 ప్రదేశాలలో మట్టి తవ్వకాల, ఊట నీటిని బయటకు పంపే ప్రక్రియ నిరంతరాయంగా, వేగంగా జరుగుతున్నాయని,సహాయక బృందాలు పూర్తిస్థాయిలో సహాయక చర్యలు చేపడుతున్నట్లు, జిల్లా కలెక్టర్ తెలిపారు.టన్నెల్ లో నీ అత్యంత ప్రమాద ప్రదేశంగా భావిస్తున్న ప్రాంతంలో తప్పా మిగిలిన ప్రదేశాలలో సహాయక పనులను వేగవంతం చేసినట్లు వివరించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన సహాయక బృందాలు సంఘటన జరిగిన నాటి నుండి అవిశ్రాంతంగా ప్రతికూల పరిస్థితుల్లో 24 గంటల పాటు సహాయక చర్యలలో పాల్గొంటు టన్నెల్ లోపల ప్రమాదంలో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు జిల్లా యంత్రాంగం,సహాయక బృందాలు నిరంతరం శ్రమిస్తున్న తీరును జిల్లా కలెక్టర్ అభినందించారు.

టిబిఎం కత్తిరించిన భాగాలను పక్కకు తొలగిస్తూ వాటర్ జెట్ ద్వారా బురదను తొలగిస్తూ, ఎస్కవేటర్ల ద్వారా మట్టిని కన్వేయర్ బెల్ట్, గుండా బయటికి తరలించే ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. సహాయక బృందాల వారిగా అప్పగించిన పనిని వారు విజయవంతంగా పూర్తి చేస్తున్నట్లు వివరించారు. ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ ,దక్షిణ మధ్య రైల్వే బృందాలు నిరంతరం శ్రమిస్తున్నట్లు వివరించారు. ప్రమాద ప్రదేశం వరకు పూర్తిస్థాయిలో విద్యుత్తు ,వెంటిలేషన్, పనులను పునరుద్ధరించినట్లు తెలియజేశారు. సహాయక చర్యల్లో నిరంతరం పాలుపంచుకుంటున్న సహాయక బృందాలకు కావలసిన సదుపాయాలను వసతులను పర్యవేక్షిస్తూ వారికి ఏలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశంలో, ఎన్ డి ఆర్ ఎఫ్, అధికారులు డాక్టర్ హరీష్, ఎస్ డి ఆర్ ఎఫ్, హైడ్రా, దక్షిణ మధ్య రైల్వే అధికారులు, అన్వి రోబోటిక్స్ , జే పి, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# జన్మదినంసందర్భంగా పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన సురభి నగర్



కోరుట్ల మార్చి 23 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి



నవీన్ జన్మదినం సందర్భంగా కోరుట్ల పట్టణంలోని పలు దేవాలయాలను ఆలోచించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనం అందుకున్న కోరుట్ల నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువ మోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బీసీ కాలనీకి బోర్ మంజూరు...



కోరుట్ల మార్చి 23 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండలం ముత్యం పేట గ్రామంలో బీసీ కాలనీలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు బోర్ మంజూరు చేపియగా ఆదివారం బోర్ వేయడంతో ముత్యం పేట్ బీసీ కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేసి కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ రావు కు కృతజ్ఞతలు తెలియజేశారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సురభి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ మంజూరు...

## వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన సురభి నవీన్ కుమార్



కోరుట్ల మార్చి 23 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 29వ వార్డు ప్రజల అభ్యర్థన మేరకు సురభి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కోరుట్ల పట్టణంలోని టీచర్స్ క్లబ్ రోడ్డులో తన సొంత నిధులతో వారి ఫౌండేషన్ ద్వారా ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈకార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ తో పాటు 29వ వార్డు ప్రజలు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువ మోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం...

## ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటుంది...

## కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల మార్చి 23 (వుదయం ప్రతినిధి) అనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్యతరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు ఆదివారం కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోనీ కోరుట్ల పట్టణ మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి 11 లక్షల 54 వేల 500 రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి పంపిణీ చేశారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నాల అంజిరెడ్డి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్ పుప్పాల ప్రభాకర్ ఎంబేరి నాగభూషణం ఎంభేరి సత్యనారాయణ చిటిమేల్లి రంజిత్ గుప్తా ఎలిశెట్టి భూమారెడ్డి నేమూరి భూమయ్య తునికి సాయి చిట్యాల లక్ష్మీనారాయణ తెడ్డు విజయ్ తోట గంగాధర్ ఆరెల్లి వెంకటి పోతుగంటి శంకర్ గౌడ్ సోగ్రాభి జిందమ్ లక్ష్మీనారాయణ ముక్కెరలింబాద్రి గుగ్గిళ్ల సురేష్ గౌడ్ సరికెల్ల నరేష్ ధోడా రంజిత్ రెడ్డి మరిపెల్లి జనార్దన్ పల్లపు అశోక్ తేలు రాజకుమార్ యూట్యూబ్ రాజు తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం...

## స్వర్ణోత్సవ వేడుకలు...



కోరుట్ల మార్చి 23 (వుదయం ప్రతినిధి) కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1973–75 ఇంటర్మీడియట్ చదివి నేటికీ 50 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా కోరుట్ల పట్టణ సీఎంఆర్ గార్డెన్ లో ఆనాటి విద్యార్థులందరూ కలుస్తున్నారు ఈ స్వర్ణోత్సవ వేడుకలను సహాధ్యాయులందరి కుటుంబ సభ్యులతో కలిసి

ఆనందంగా గడిపారు ఆ నాటి సహాధ్యాయులందరి కుటుంబ సభ్యుల పరిచయం పెద్దలకు గురువులకు సన్మాన సత్కారాలు వదిలి వెళ్ళిన మిత్రుల జ్ఞాపకాలు ఆటలు పిల్లలతో పాటలు ఇలా అనేక కార్యక్రమాలు రోజంతా నిర్వహించి ఆనందంగా గడిపారు ఉదయం నుండి సాయంత్రం వరకు ఎక్కడికి వెళ్లకుండా ఒకే చోట కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు ఈ వేడుకల్లో తులసి కృష్ణమూర్తి మేడి కిషన్ చత్రపతి సింగిరెడ్డి నారాయణరెడ్డి బర్ల సాయన్న వనతడుపుల మురళి ఉయ్యాల నర్సయ్య చెన్న విశ్వనాథం పుప్పాల ప్రభాకర్ అశోక్ లతోపాటు ఆనాటి ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థులు విద్యార్థినీలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సురభి నవీన్ కుమార్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం...



కోరుట్ల మార్చి 23 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ జన్మదినం సందర్భంగా మెట్ పల్లి పట్టణ రాడ్య్ బ్లడ్ బ్యాంక్ లో రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ తోపాటు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువత మోర్చ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


# ఇంటి పన్ను 100 శాతం వసూలు చేయాలి...

## జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



మెట్ పల్లి మార్చి 23 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణంలోని పలు వార్డులలో పర్యటించి ఇంటి పన్ను పశువులను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ ఇంటి పన్ను 100% బస్సులు చేయాలని అధికారులను ఆదేశించారు పట్టణ ప్రజలందరూ మునిసిపాలిటీకి పండ్లు సకాలంలో చెల్లించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆర్వో మీర్జా అజ్మీతుల్లా బేగ్ ఆర్ ఐ అక్షయ్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# అమెరికాలో కాల్పులు.. తండ్రి, కుమార్తె మృతి



వర్జీనియా: అమెరికాలో జరిగిన కాల్పుల్లో భారత్‌కు చెందిన తండ్రి, కుమార్తె మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వర్జీనియాలోని ఓ డిపార్ట్‌మెంట్ స్టోర్‌లో పని చేస్తున్న ఊర్మి(24), ఆమె తండ్రి ప్రదీప్ పటేల్(56) దుండగుడు జరిపిన కాల్పుల్లో మృతి చెందారు. గురువారం ఉదయం మద్యం కోసం వచ్చిన దుండగుడు ముందురోజు రాత్రి స్టోర్ ఎందుకు మూసివేశారని పడ్డాడు. ఈ క్రమంలో అతను కాల్పులు జరపగా.. ప్రదీప్ పటేల్ అక్కడికక్కడే మృతి చెందాడు. దాడిలో గాయపడిన ఊర్మి ఆస్పత్రిలో చికిత్స పొందుతు మరణించింది. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# ప్రమాదాల నివారణకై హెచ్చరిక బోర్డులు స్పీడ్ బ్రేకర్లు ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు...

## బ్లాక్ స్పాట్స్ ఏర్పాటు.. డివిజన్ పోలీస్ అధికారి రాములు





కోరుట్ల మార్చి 23 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సురక్షిత ప్రయాణం కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మెట్పల్లి డివిజన్ పోలీస్ అధికారి రాములు కోరుట్ల మేడిపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో గల ఎన్హెచ్63 అర్థదారిపై ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలు (బ్లాక్ స్పాట్స్) ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ ఏరియా నంది చౌరస్తా బస్టాండ్ ఏరియా మాదాపూర్ ఎక్స్ రోడ్ గుమ్లాపూర్ విలేజ్ ఎక్స్ రోడ్ మోహన్రావు పేట ఎక్స్ రోడ్ అలాగే మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లమ్మ టెంపుల్ సురభి రైస్ మిల్ ఏరియా డాంబర్ ప్లాంట్ పిఎన్ఆర్ గార్డెన్ ఏరియాలను సందర్శించి ప్రమాదకర మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు స్పీడ్ బ్రేకర్లు ట్రాఫిక్ సిగ్నల్స్ స్ట్రీట్ లైట్లు ఏర్పాటుకు ట్యాగ్ సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే మున్సిపల్ ఆర్ అండ్ బి నేషనల్ హైవే అథారిటీలతో సమన్వయం చేసుకొని రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి ప్రజల విలువైన ప్రాణాలు కాపాడడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు సబ్ ఇన్స్పెక్టర్ రాంచంద్రం మేడిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ రాజ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రణాళికాబద్ధ కార్యాచరణతో క్షయ వ్యాధిని అంతం చేద్దాం !

"మైకోబ్యాక్టీరియమ్ ట్యుబర్క్యులోసిస్ బ్యాక్టీరియా గాలి ద్వారా ఊపిరితిత్తులకు సోకడంతో కలిగే ప్రమాదకర అంటువ్యాధిని "క్షయ" లేదా "ట్యుబర్క్యులోసిస్ (టిబీ)" వ్యాధిగా పిలుస్తున్నాం. క్షయ రోగులు దగ్గడం, తుమ్మడం, చీమిడి తీయడం, ఉమ్మి వేయడం లాంటి కారణాలతో ఈ వ్యాధి ఇతరులకు వ్యాపిస్తుంది. ప్రపంచ మానవాళి ఎదుర్కొంటున్న వ్యాధుల్లో అత్యంత ప్రమాదకరమైనదిగా గుర్తింపు పొందిన క్షయ వ్యాధిని నయం చేయడానికి, నివారించడానికి వీలు ఉన్నప్పటికీ అవగాహన లోపంతో ప్రపంచవ్యాప్తంగా అనేక నిండు ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. ఇలాంటి తీవ్ర పరిణామాలకు కారణమవుతున్న క్షయ పట్ల పూర్తి అవగాహన కల్పించటానికి 1982 నుంచి ప్రతి ఏట 24 మార్చిన "ప్రపంచ క్షయ దినం" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. 2025 ప్రపంచ టిబీ దినం ఇతివృత్తంగా "అవును ! టిబీని అంతం చేయవచ్చు : అంకితభావం, పెట్టుబడులు, కార్యాచరణ" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతోంది. టిబీ నివారణకు ఔషధ–నిరోధకత కూడా అడ్డుపడుతున్నది.

ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల టిబీ రోగులు:

అంతర్జాతీయ స్థాయిలో టిబీ నివారణకు నిధుల కొరత వల్ల 2030 వరకు ఈ అంటువ్యాధి అంతానికి విఘాతం ఏర్పడుతున్నది. క్షయ రోగంతో ప్రాణ నష్టం, ఆర్థిక ఇబ్బందులు, సామాజిక ప్రతికూల పరిణామాలు జనిస్తున్నాయి. ప్రపంచ జనాభాలో 170 కోట్ల మంది టిబీ బారిన పడ్డట్లు గణాంకాలు హెచ్చరిస్తున్నాయి. భారత్‌లో 2.6 మిలియన్ల టిబీ రోగులు ఉండగా, ప్రతి లక్ష జనాభాలో 188 మంది చనిపోవడం కూడా జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా 25 శాతం మంది టిబీ బారిన పడినట్లు కూడా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. నేటికీ అత్యధిక ప్రాణాలు తీస్తున్న టిబీ వ్యాధికి చికిత్స, నివారణ మార్గాలు ఉన్నాయని గమనించాలి.

టిబీ వ్యాధి లక్షణాలు, నివారణ మార్గాలు:

క్షయ వ్యాధిగ్రస్తుల్లో దగ్గు, ఛాతి నొప్పి, బరువు తగ్గడం, అలసట, జ్వరం, రాత్రి చెమట పట్టడం, అతి వణుకు లాంటి లక్షణాలు కనిపిస్తాయి. క్షయ నివారణ మార్గాల్లో వ్యాధి సోకిన వ్యక్తులు దగ్గినపుడు నోటిని కండువా కప్పుకోవడం, చేతులను తరుచుగా శుభ్రం చేసుకోవడం, ఆరోగ్యకర జీవనశైలి పాటించడం, సరైన వైద్య చికిత్స పొందడం, పోషకాహారం తీసుకోవడం, సరిగ్గా నిద్ర పోవడం లాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. ఇలాంటి ప్రమాదకర వ్యాధికి సరైన చికిత్స ఉందని, నివారణ మార్గాలు పాటించాలని తెలుసు కోవాలి. అనాదిగా మానవాళిని పట్టి పీడుస్తున్న టిబీ వ్యాధిని అశ్రద్ధ చేస్తే ప్రాణాలు పోతాయని గమనిస్తూ, రేగులకు సరైన చికిత్సతో పాటు ఇతరులకు సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం, అవగాహన గొడుగుతో క్షయకు చరమగీతం పాడడం సత్వరమే జరగాలి. ఈ చర్యలను తీసుకున్నపుడు తప్పకుండా క్షయ నివారణ సుసాధ్యం అవుతుందని, వ్యాధి కట్టడికి తగు నిధులు కేటాయించాలని, నివారణ చర్యలను నిర్దిష్టంగా తీసుకోవాలని, ఈ యజ్ఞంలో మనందరం మానవహారంగా పట్టడానికి సిద్ధంగా ఉందాం. క్షయ కానరాని ప్రపంచాన్ని నిర్మించుకుందాం.

# సురభి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ మంజూరు...

కోరుట్ల మార్చి 23 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 29వ వార్డు ప్రజల అభ్యర్థన మేరకు సురభి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కోరుట్ల పట్టణంలోని టీచర్స్ క్లబ్ రోడ్డులో తన సొంత నిధులతో వారి ఫౌండేషన్ ద్వారా ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈకార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ తో పాటు 29వ వార్డు ప్రజలు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువ మోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# విమానం ఎక్కనివ్వలేదని కుక్కను చంపి

న్యూయార్క్: విమానంలో కుక్కతో కలిసి ఎక్కనివ్వలేదని కుక్కను చంపి అనంతరం ఆమె విమానం ఎక్కి వెళ్లిపోయింది. దీంతో ఆమెను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ సంఘటన అమెరికాలోని ఫ్లోరిడా విమానాశ్రయంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం%ొ%. అలిసన్ లారెన్స్(57) అనే ప్రయాణికురాలి ఫ్లోరిడా విమానాశ్రయంలోకి వెళ్లగానే కుక్కను తీసుకెళ్లడానికి సరైన పత్రాలు లేవని సిబ్బంది ఆపారు. ఏమీ చేయాలో తోచక కుక్కను బాత్రమ్ కు తీసుకెళ్లి నీళ్లలో ముంచి చంపేసి బస్తాలో మూటకట్టి వెళ్లిపోయింది. అనంతరం విమానం ఎక్కి వెళ్లిపోయింది. సిబ్బంది గమనించి కుక్క కళేబరాన్ని స్వాధీనం చేసుకున్నారు. కుక్క మెడపట్టిపై యజమానురాలు పేరు, ఫోన్ నంబర్ ఉండడంతో ఆమెను అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా తానే హత్య చేశానని ఒప్పుకుంది. జంతుహింస నేరం కింద ఆమెను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

# సత్తుపల్లిలో ముస్లిం సోదరులకు సండ్ర ఇఫ్తార్ విందు



సత్తుపల్లి మార్చ్ 23 (వుదయం ప్రతినిధి) పవిత్ర రంజాన్ మాసాంతం ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక అని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. పట్టణంలోని రాజీవ్ నగర్ కాలని లోని మాజిద్ ఏ అయేషా ఎన్టీఆర్ నగర్ మస్జీద్ ల్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింపజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని,మనషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ కుసంపూడి మహేష్, అయూబ్ పాషా, అబ్దులా, అద్దంకి అనిల్, పర్వతనేని వేణు, మాధురి మధు, మేకల నర్సింహారావు, గండ్ర రఘు, అజార్, కృష్ణ, మిద్దె శ్రీను, బాబు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు జరిగి బ్లాక్ స్పాట్ ప్రదేశాలను సందర్శించిన పోలీసు అధికారులు





జగిత్యాల మార్చి 23 (వుదయం ప్రతినిధి) రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ప్రతిష్టాత్మక చేపట్టిన సురక్షిత ప్రయాణం కార్యక్రమంలో భాగంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రమాదకర ప్రాంతాలను బ్లాక్ స్పాట్లను సందర్శించి మున్సిపల్ ఆర్ అండ్ బి హైవే అధికారులతో సమన్వయం చేసుకొని రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి ప్రజల విలువైన ప్రాణాలను కాపాడాలని ఆదేశించారు ప్రమాదకర మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు స్పీడ్ బ్రేకర్లు ట్రాఫిక్ సిగ్నల్స్ స్ట్రీట్ లైట్లు ఏర్పాటు కోసం తగిన సూచనలు చేశారు పెట్టి చర్యలతో రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రయాణాన్ని సురక్షితంగా మార్చడానికి తీసుకుంటున్నామని సురక్షిత ప్రయాణం కార్యక్రమం ప్రజల రోడ్డు భద్రత మెరుగుపరిచేలా ఉంటుందని తెలిపారు ఈ సందర్భంగా అధికారులు వాహనాలు నడిపేవారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు వేగాన్ని తగ్గించాలి మూలమలుపులకు సమీపిస్తున్నప్పుడు వాహనాన్ని వేగాన్ని తగ్గించి నెమ్మదిగా వెళ్లాలి హెచ్చరిక బోర్డులను గమనించాలని మలుపుల వద్ద ఏర్పాటుచేసిన సైన్ బోర్డు హెచ్చరిక సూచనలను పాటించాలన్నారు హార్న్ ఇవ్వాలని ముందు వెనుక వాహనాలకు స్పష్టమైన సంకేతం ఇచ్చేందుకు హార్న్ వాయించాలని ఓవర్టేక్ చేయకూడదని మలుపు ప్రాంతాల్లో ఓవర్టేక్ చేయడం ప్రమాదకరం కాబట్టి దీన్ని పూర్తిగా నివారించాలి స్పీడ్ బ్రేకర్లను గమనించారని మలుపులకు ముందుగా ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లను గమనించి జాగ్రత్తగా వెళ్లాలన్నారు హెడ్లైట్లు ఇండికేటర్లు వాడాలని రాత్రి సమయంలో హెడ్లైట్లను ఉపయోగించి అవసరమైన చోట ఇండికేటర్లు చూపించి ప్రయాణించాలన్నారు డ్రైవింగ్లో అప్రమత్తంగా ఉండాలని మొబైల్ ఫోన్ వాడకూడదని దృష్టి మరలకుండా జాగ్రత్త పడాలన్నారు ఈ సూచనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించుకోవచ్చని ప్రయాణం సురక్షితంగా ఉండటానికి ఇది ఉపయోగపడుతుందని సూచించారు యాక్సిడెంట్ బ్లాక్ స్పాట్స్ను సందర్శించిన అధికారులు డిఎస్పి రాములు సిఐ సురేష్ కుమార్ కృష్ణారెడ్డి రవి రామ్ నర్సింహారెడ్డి ఎస్ఐలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# త్రాగునీటి సరఫరా పై దద్దరిల్లిన సమావేశం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వూ దయం ప్రతినిధి (బోడపాటి వరప్రసాద్ )

రామచంద్రపురం పురపాలక సంఘ సాధారణ సమావేశంత్రాగునీటి సరఫరాపైవాడివేడిగా చర్చ జరిగింది శనివారం చైర్పర్సన్ గాద%శీ%శెట్టి శ్రీదేవి శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పట్టణ ప్రజల త్రాగునీటి అవసరాల నిమిత్తం వేలలో నిర్మించిన తాగునీటి సరఫరా కేంద్రం నుండి సరఫరా అవుతున్న మంచినీరు మురికగా ఉందంటూ పలు ఫిర్యాదులు రావడంతో అధికారులను కౌన్సిలర్లు గుబ్బల గణపతి సాయి ప్రసాద్ కో ఆప్షన్ నెంబర్ మస్తాన్అలాగే పలు వార్డు కౌన్సిలర్లుమున్సిపల్ అధికారులను గట్టిగా నిలదీశారు దీంతో డిఈ సమాధానం ఇన్నా సాంకేతిక పరంగా కొన్ని ఇబ్బందులు ఉన్న మాట వాస్తవమేనని స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఉన్నతాధికారులకు విషయాన్ని నివేదించడం జరిగిందని అన్నారు

దీంతో సంతృప్తి చెందని కౌన్సిలర్లు

ప్రజల నుండి అనేక ఫిర్యాదులు వస్తున్నాయని ప్రజల్లో మేము తిరగలేకపోతున్నాం అంటూ తక్షణమే ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు 20 అంశాలతో కూడిన ఎజెండా లో 13 అంశం మినహా అన్నిటికీ ఆమోదం లభించింది

ఇంటి పన్ను లు డబల్ ఎంట్రీ రావడంతో డబల్ ఎంట్రీలు అన్నిటిని అపరాధ రుసుముతో సహా రద్దుచేసే ల కౌన్సిల్ ఆమోదించింది ఈ కార్యక్రమంలో కమిషనర్ అయ్యప్ప నాయుడు అన్ని శాఖల అధికారులు

కౌన్సిలర్లు పాల్గొన్నారు

# దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలి

**జాతీయస్థాయిలో సమన్వయం, కార్యాచరణ అమలుకు ఢిల్లీలో కార్యాలయం ఎంపిలతో కమిటీ డీలిమిటేషన్‌తో నష్టపోయే రాష్ట్రాల హక్కుల రక్షణకు తెలంగాణలో భారీ బహిరంగసభ జెఎసి సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనలు ఆమోదించిన జాయింట్ యాక్షన్ కమిటీ డీలిమిటేషన్ చేస్తే దక్షిణాదికి 33శాతం సీట్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి డిమాండ్**

హైదరాబాద్: జనాభా ధామాషా ప్రాతిపదిక పునర్విభజను దక్షిణాది వ్యతిరేకిస్తోందని బిజెపి అనుసరిస్తున్న ఈ విధానానికి వ్యతిరేకంగా దక్షిణాది ప్రజలు, పార్టీలు, నాయకులు ఏకం కావాలని సిఎం రేవంత్ పిలుపునిచ్చారు. డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాలు ఏకమయ్యాయని, ఈ ఘనత తమిళనాడు సిఎం స్టాలిన్‌దేనని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కుటుంబ నియంత్రణ విజయవంతం చేసినందుకు దక్షిణాది రాష్ట్రాలను శిక్షించడం తగదని సిఎం రేవంత్ పేర్కొన్నారు. ప్రస్తుతం దేశం పెద్ద సవాల్‌ను ఎదుర్కొంటోందని బిజెపి జనాభా జరిమానాల విధానాన్ని కొనసాగిస్తోందని రేవంత్ అన్నారు. తమిళనాడు సిఎం స్టాలిన్ నేతృత్వంలో డీలిమిటేషన్‌పై ఆల్ పార్టీ మీటింగ్ శనివారం జరిగింది. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ 1971లో జనాభాను నియంత్రించాలని దేశం నిర్ణయం తీసుకున్నప్పటి నుంచి దక్షిణాది రాష్ట్రాలు దానిని అమలు చేస్తే ఉత్తరాది లోని పెద్ద రాష్ట్రాలు జనాభా నియంత్రణలో విఫలమయ్యాయని ఆయన పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలన్నీ వేగంగా ఆర్థిక వృద్ధిని సాధించాయని, జీడిపి, తలసరి ఆదాయం, ఉద్యోగాల కల్పన, మెరుగైన మౌలిక వసతుల కల్పన, సుపరిపాలన, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణలో మంచి ప్రగతి సాధించాయని రేవంత్ అన్నారు. దేశ ఖజానాకు దక్షిణాది రాష్ట్రాలు పెద్ద మొత్తంలో నిధులు ఇస్తూ తక్కువ మొత్తాన్ని పొందుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీహార్‌కు కేంద్రం నుంచి రూ. 9.22లుతమిళనాడు పన్నుల రూపంలో కేంద్రానికి రూపాయి చెల్లిస్తే 29 పైసలే వెనక్కి వస్తున్నాయని, ఉత్తర ప్రదేశ్ రూపాయికి రూ. 2.73 పైసలు వెనక్కి వెళు తున్నాయని ఆయన ఆరోపించారు. బీహార్ రూపాయి చెల్లిస్తే 9.22 పైసలు వెనక్కి తీసుకుంటుంటే, కర్ణాటకకు కేవలం 14 పైసలు, తెలంగాణ 41 పైసలు, కేరళకు 62 పైసలు మాత్రమే వెనక్కి వస్తున్నాయని రేవంత్ అన్నారు. అదే సమయంలో మధ్యప్రదేశ్ రూపాయి పన్ను రూపంలో కేంద్రానికి ఇస్తే వెనక్కి రూ. 2.79 పైసలు వెళుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం కేటాయింపులు పన్ను చెల్లింపులు క్రమంగా తగ్గిస్తోందని చివరకు జాతీయ ఆరోగ్య మిషన్ కేటాయింపుల్లోనూ ఉత్తరాది రాష్ట్రాలకే 60 నుంచి 65 శాతం నిధులు దక్కుతున్నాయని రేవంత్ పేర్కొన్నారు. దేశాన్ని గౌరవిస్తాం, కానీ, పునర్విభజనను ఒప్పుకోమని రేవంత్ పేర్కొన్నారు. పునర్విభజన చేపట్టకుండా బిజెపిని అడ్డుకోవాలని సిఎం రేవంత్ సూచించారు. సీట్లు పెంచొద్దుసీట్లు పెంచకుండా ఉన్న సీట్లతోనే పునర్విభజన ప్రక్రియ చేపట్టాలని సిఎం రేవంత్ డిమాండ్ చేశారు. 1976లో ఇందిరా గాంధీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అలాగే పునర్విభజన చేపట్టిందని ఆయన గుర్తు చేశారు. లేకుంటే రాష్ట్రాల మధ్య అసమానతలు వచ్చేవని ఆయన అన్నారు. 2001లో అప్పటి ప్రధానమంత్రి వాజ్‌పేయి నేతృత్వంలోని ప్రభుత్వం పునర్విభజన ప్రక్రియను అలానే ప్రారంభించిందని లోక్‌సభ సీట్లను అదే సంఖ్యలో ఉంచుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అదే విధంగా చేయగలరా అని ఆయన ప్రశ్నించారు. ప్రోరేటా విధానానికి వ్యతిరేకంప్రోరేటా విధానాన్ని అంగీకరించలేమని, ప్రోరేటా విధానం కూడా దక్షిణాదికి నష్టమే కలిగిస్తుందని, ప్రోరేటా ప్రక్రియ కూడా రాజకీయ అంతరాలను పెంచుతుందని సిఎం అన్నారు. ప్రోరేటా విధానాన్ని పాటిస్తే సీట్ల మధ్య తేడా కేంద్ర ప్రభుత్వ ఏర్పాటును నిర్ణయిస్తుందని, ఒక్క సీటు కూడా తేడాను చూపుతుందని రేవంత్ పేర్కొన్నారు. ఒక్క సీటుతో కేంద్ర ప్రభుత్వం పడిపోయిన చరిత్ర మన దేశంలో ఉందని కాబట్టి ప్రోరేటా విధానం కూడా దక్షిణాది రాజకీయ ప్రయోజనాలకు భంగం కలిగిస్తుందని రేవంత్ అన్నారు. పునర్విభజన చేపడితే కొన్ని రాష్ట్రాలదే ఆధిపత్యం%ొ.

బిజెపి ప్రతిపాదిస్తున్న జనాభా దామాషా పద్ధతిలో పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాలైన మనం రాజకీయ గళం కోల్పోతామని సిఎం రేవంత్ అన్నారు. మనల్ని ఉత్తరాది ద్వితీయ శ్రేణి పౌరులుగా తగ్గించివేస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేపడితే ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘఢ్ వంటి రాష్ట్రాలు దేశంపై ఆధిపత్యం చలాయిస్తాయని ఇక్కడ ఉన్న ప్రతి ఒక్కరూ ఇదే విషయాన్ని అంగీకరిస్తారని, ఏ పరిస్థితుల్లోనూ మనం దీనికి అంగీకరించకూడదని రేవంత్ సూచించారు.

# సహనం కన్నా స్వాభిమానం అవసరం!

ఆమె... జాతీయ మహిళా కమిషన్ తొలి సభ్యురాలిగా 23 బిల్లుల తయారీలో కీలక పాత్ర పోషించారు. సత్వర న్యాయ పరిష్కార వేదిక 'మహిళా లోక్ అదాలత్' రూపకర్తల్లో ఒకరు! జాతీయ బాల భవన్ డైరెక్టర్‌గా పుష్కరకాల సేవలో ఎన్నో వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, రెండో లోక్‌సభ సభాధ్యక్షుడు మాడభూషి అనంతశయనం అయ్యంగార్ కూతురు పద్మాసేథ్ (87) 'అంకురం' నిర్వహణలోని రంగారెడ్డి జిల్లా 'సఖి' కేంద్రం సందర్శనకు విచ్చేసిన సందర్భంగా... తన జీవితస్మృతుల్లో కొన్నింటిని 'నవ్య'తో పంచుకున్నారు.



"నేను చిన్నప్పటి నుంచీ కాస్త రెబెల్ టైప్! మా కుటుంబానికి దుర్గాబాయమ్మ (దుర్గాబాయి దేశ్‌ముఖ్) ఆత్మీయురాలు. ఆమె వల్లే నా జీవితానికి ఒక సార్థకత చేకూరింది. నా మెట్రిక్యులేషన్ పూర్తయిన వెంటనే నాన్న నాకు పెళ్లిచేయాలనుకున్నారు. నాకేమో పెద్ద చదువులు చదవాలని కోరిక. ఒక రోజున దుర్గాబాయమ్మతో 'ఇదీ సంగతి' అని చెప్పాను. ఆమె నాన్నతో 'అమ్మాయిని చదివిస్తే బావుంటుంది' అనగానే, నన్ను చెన్నైలోని ఆంధ్రమహిళా సభ కాలేజీలో ఇంటర్మీడియేట్ చేర్పించారు.

అక్కడే నాకు కల్పగం (సీతారాం ఏచూరి అమ్మ), ఉషా భాటియా (కొమ్మూరి పద్మావతీదేవి కూతురు) మంచి స్నేహితులయ్యారు. మొదటి నుంచి నాలో స్వతంత్ర భావాలు ఎక్కువే. చదువు, కెరీర్, జీవిత భాగస్వామి ఎంపిక... ఇలా నా జీవితానికి సంబంధించిన ప్రతి విషయంలో పూర్తి నిర్ణయాధికారం నాదే! రాజీపడటం నా డిక్షనరీలోనే లేదు. ఒక సందర్భంలో జాతీయ మహిళా కమిషన్ వ్యవహారాల్లో బ్యూరోక్రాట్స్ జోక్యం మితిమీరడంతో, కమిషన్ సభ్యురాలిగా నేను నేరుగా ఆనాటి ప్రధాని దేవెగౌడని కలిసి 'మీ అధికారులు మమ్మల్ని స్వేచ్ఛగా పనిచేయనివ్వడం లేదు... ఇలాగైతే రాజీనామా చేస్తాం' అన్నాను. ఆయన వెంటనే స్పందించారు. ఆడవాళ్లకి సహనం కన్నా, స్వాభిమానమే అసలైన అలంకారం, అవసరం కూడా. పరాధీనతకు నేను పూర్తి వ్యతిరేకం.

నా భర్త సతీశ్ చంద్ర సేథ్. మాది ప్రేమ వివాహం. మా పెళ్లికి మొదట నాన్న ఒప్పుకోలేదు. 'నా పెళ్లంటూ జరిగితే సతీశ్‌తోనే' అని తెగేసి చెప్పడంతో చివరకు అంగీకరించారు. మా నాన్న సున్నిత స్వభావి. నా చిన్నతనంలో ఆయన ఇంట్లో కన్నా, జైల్లోనే ఎక్కువ గడిపారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నందుకు నాన్నని పోలీసులు అరెస్టు చేసి తీసుకెళుతున్న దృశ్యం ఇప్పటికీ నా కళ్లముందు మెదులుతుంది. అప్పుడు స్కూలు విద్యార్థిగా ఉన్న నేను జైలుకెళుతున్న నాన్నను చూసి, ఆయన కూతురిగా పుట్టినందుకు గర్వించాను. 1947లోనే నాన్న రెండు ప్రత్యేక బస్సుల్లో దళితులను తిరుమల తీసుకెళ్లి, ఆలయ ప్రవేశం చేయించారు. ఇక 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ' గీతం రాసిన శంకరంబాడి సుందరాచారి నాకు స్వయానా మేనబావ. టంగుటూరి ప్రకాశం పంతులు మా నాన్నకు గురువు.

మొదటి జాతీయ మహిళా కమిషన్‌లో సభ్యురాలిగా పనిచేయడం నాకు దక్కిన అరుదైన అవకాశం. తొలినాళ్లలో మాకు ఒక టైప్ రైటర్, ఒక పర్సనల్ అసిస్టెంట్ మినహా మరే ప్రాథమిక సదుపాయాలూ ఉండేవి కావు. అయినా, మా బాధ్యతను ఒక సవాల్‌గా తీసుకున్నాం. ఢిల్లీ వీధుల్లో చద్దర్లు అమ్ముకునే ఇరవై ఏళ్ల అమ్మాయిని ఒక సబ్-ఇన్‌స్పెక్టర్ అక్రమంగా అరెస్టు చేసిన విషయం మా దృష్టికొచ్చింది. అదే మాకు అందిన తొలి ఫిర్యాదు. ఢిల్లీలో నన్ను చాలామంది పోలీసులు గుర్తుపడతారు కాబట్టి, అసలు విషయం ఆరా తీసేందుకు మారు వేషంలో వెళ్లాలని మా ఛైర్మన్ జయంతీ పట్నాయక్‌కి సూచించాను.


అందుకు అంగీకరించిన ఆమె హ్యాండ్ బ్యాగ్‌లో రహస్యంగా వాయిస్ రికార్డర్ పెట్టుకొని, బాధితురాలి పిన్నిగా పోలీసుస్టేషన్‌కు వెళ్లారు. అప్పటికే సదరు ఎస్ఐ ఆ అమ్మాయిని నోటితో చెప్పరాని మాటలతో తిడుతూ.."నీవు అందంగా ఉన్నావు. దందా చేస్తే, మస్త్ పైసలొస్తాయి. ఆ బిజినె?సలో నాకు తెలిసిన వాళ్లను పరిచయం చేస్తాను. రోజుకి రూ. లక్ష కూడా సంపాదించుకోవచ్చు" అంటున్నాడు. ఆ మాటలన్నీ రికార్డు అయ్యాయి. అప్పటికే సమయం రాత్రి పది దాటింది. ఆ వేళప్పుడు నేనూ, జయంతీ కలిసి పోలీసు కమిషనర్ ఇంటికెళ్లి అసలు విషయం వివరించాం. "ఇలాంటి వ్యక్తులను డిపార్టుమెంటులో పెట్టుకొని, ప్రజలకు మీరేమి భద్రత కల్పిస్తార"ని ఆయనతో కాస్త కటువుగానే మాట్లాడాం. విజిలెన్స్ కమిషన్ విచారణలో నేరం రుజువు అయింది. ఆ ఎస్ఐని ఉద్యోగం నుంచి డిస్మిస్ చేశారు. మా తొలికేసు విజయాన్ని జాతీయ వార్తా పత్రికలు ప్రముఖంగా రాశాయి. దాంతో వివిధ రాష్ట్రాల నుంచి ఫిర్యాదుల వెల్లువ మొదలైంది. ఇలా ఒకటా, రెండా కొన్ని వందల కేసులను పరిష్కరించాం. రెండు సార్లు కమిషన్ సభ్యురాలిగా పనిచేశాను. తద్వారా బాధిత మహిళలకు నా వంతు సహకారాన్ని అందించగలిగానన్న తృప్తి ఉంది.

మహిళలు, పిల్లలకు సంబంధించిన దాదాపు 23 బిల్లులను డ్రాఫ్ట్ చేశాను. గృహహింస నిరోధక చట్టం వంటి పలు చట్ట సవరణల్లోనూ పాలుపంచుకొన్నా. పిల్లలపై 'ఇన్సె?స్ట' నేరాలకు సంబంధించి ఒక్క చట్టం లేదు. దానిపై ప్రత్యేకంగా ముసాయిదాను రూపొందించాను. కన్నతండ్రే కూతురిపై అఘాయిత్యానికి పాల్పడటం, రక్తసంబంధీకులు పిల్లలపై దౌర్జన్యానికి దిగడం వంటి నేరాలను అరికట్టడం ఆ బిల్లు ముఖ్య ఉద్దేశం. పిల్లలు, మహిళల అంశాలపై పలు కేసుల్లో సుప్రీం కోర్టు, హైకోర్టులు వెల్లడించిన కొన్ని అరుదైన తీర్పులతో 'ఏ విజన్ స్టేట్‌మెంట్ ఆన్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమన్' పుస్తకం రాశాను. ఆ పుస్తకాన్ని ఆనాటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆవిష్కరించారు. అందులోని విషయాలను చదివి, ఆయనే నిర్ఘాంతపోయారు. మహిళల కోసం ప్రత్యేకంగా స్థానిక కోర్టుల ఆవరణలో 'ఉమన్ లోక్ అదాలత్' నిర్వహించేందుకు అనుమతించాల్సిందిగా ఆనాటి లీగల్ సర్వీస్ అథారిటీలోని జస్టిస్ రామస్వామికి విన్నవించాం. మా మనవిని ఆలకించిన ఆయన, అన్నీ హైకోర్టులకూ లేఖ రాశారు. అలా ఒక్క రోజులో కొన్ని వందల కేసుల్లోని బాధితులకు సత్వర న్యాయం అందించగలిగాం. ఢిల్లీ న్యాయస్థానంలో ఒక్కరోజులో 256 కేసులను పరిష్కరించాం. మధ్యప్రదేశ్, భూపాల్ సెషన్స్ కోర్టులో ఒక్కరోజులో 700 కేసులను పరిష్కరించాం. నియమ, నిబంధనల చట్రానికే పరిమితం కాకుండా త్వరితగతిన బాధితులకు న్యాయం అందించే దిశగా న్యాయనిపుణులు పనిచేయడం వల్ల పెండింగ్ కేసుల సంఖ్య తగ్గుతుందనుకుంటున్నా. జాతీయ బాలభవన్‌కు 12ఏళ్లు డైరెక్టరుగా వ్యవహరించిన నాకు, ఆ బాధ్యత మధురానుభూతిని మిగిల్చింది. అప్పటి వరకు ఒక క్రాఫ్ట్ సెంటర్‌గా మాత్రమే ఉన్న బాలభవన్ కార్యకలాపాలను పూర్తి ప్రక్షాళన చేసే అవకాశం దక్కింది. పిల్లలు ఏదో ఒక ఆర్ట్‌ని నేర్చుకోవడం కోసమే శిక్షణా తరగతులు కాదు, అసలు వాళ్లు నేర్చుకునే ప్రక్రియే చాలా ముఖ్యం అంటాను. బాలభవన్‌ను ఒక క్రియేటీవ్ రీసోర్స్ సెంటర్‌గా తీర్చిదిద్దేందుకు కొత్త ప్రణాళికలు రూపొందించాను.

12ఏళ్ల లోపు పిల్లలను పలు పోటీలకు దూరంగా ఉంచాల్సిందిగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు సూచించాను. చిన్నారుల సృజనను పోటీ పేరుతో కట్టడిచేయడం భావ్యం కాదని నా ఉద్దేశం. మానసిక వైకల్యంతో బాధపడుతున్న ఒక అమ్మాయి మా క్యాంప్‌లో పాల్గొంది. ఆ చిన్నారి అమ్మ సైంటిస్టు. కూతురిని చూసి అనుక్షణం కుమిలిపోతున్న ఆమెకు కౌన్సెలింగ్ ఇవ్వడమేగాక, ఆ పాప ఆసక్తి మేరకు స్కేటింగ్‌లో శిక్షణ ఇప్పించాం. ఒకరోజు ఆ చిన్నారి నన్ను ఆలింగనం చేసుకొని, నా నుదురుపై ముద్దుపెట్టడం నేను అందుకున్న అరుదైన బహుమతి. నిజానికి ఆ పన్నెండేళ్లలో చిన్నారుల నుంచి నేను చాలా విషయాలు నేర్చుకున్నాను. తెలంగాణ రాష్ట్రంలో నాలుగేళ్లుగా మహిళా కమిషన్‌ను నియమించలేదు. ఆంధ్రప్రదేశ్‌లో కమిషన్ అంత యాక్టివ్‌గా ఉన్నట్లు అనిపించడంలేదు. ఇరు ప్రాంతాలలో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ పనితీరు గురించి చెప్పనక్కర్లేదు! ప్రభుత్వాలు, సేవాసంస్థలు కలిసి పనిచేయడం ద్వారా సమాజంలోని చాలా సమస్యలకు ముగింపు పలకవచ్చని నమ్ముతాను."

# అన్ని యోగాల లక్ష్యం ఒక్కటే!

కర్మయోగమైనా, భక్తియోగమైనా, రాజయోగమైనా, జ్ఞానయోగమైనా.. అన్నీ కూడా మనస్సును శుద్ధం చేసి హృదయంనందు నిలపడం కోసమే అని దీని అర్థం. భగవాన్ రమణులు రచించిన 30 శ్లోకాల 'ఉపదేశ సారం' గ్రంథంలోని పదో శ్లోకమిది. ఆధ్యాత్మిక సాధనలన్నీ ఎందుకోసం నిర్దేశించబడ్డాయో మహర్షి ఇందులో స్పష్టంగా వివరించారు. మనస్సు హృదయంలో చేరి స్వస్థత పొందడమే కర్మ, భక్తి, రాజ, జ్ఞాన యోగ మార్గాలన్నింటి లక్ష్యం అని తెలియజేస్తున్నారు. ఇక్కడ హృదయం అంటే ప్రత్యగాత్మయే. అంటే జీవుని యొక్క నిజస్వరూపమే. జీవుని నిజస్వరూపమైన ప్రత్యగాత్మ.. పరమాత్మే. అక్కడ మనస్సు స్వస్థత చెందడమే లక్ష్యం. స్వస్థత అనే పదాన్ని చక్కగా అర్థం చేసుకోవాలి. మనస్సు అనే ఒక కిరణం ఆత్మ నుండి వచ్చింది. అది ప్రపంచంలో విహరిస్తుంది. కష్టాలు, సుఖాలు అనుభవిస్తుంది. ఎంతకాలమైనా అంతే. ఎప్పుడైతే తను పుట్టిన చోటును, జన్మస్థలాన్ని తెలుసుకుని అటువైపునకు తిరిగి ప్రయాణించి ఆ చోటు (ఆత్మను) చేరి అందులో కలిసిపోతుందో ఇక దాని కష్టాలు, బాధలు అన్నీ అంతం అయిపోతాయి. పరమశాంతి కలుగుతుంది.



అన్ని నదుల పరిస్థితి కూడా ఇంతే. నదుల జన్మస్థానం సముద్రం, సముద్ర జలం ఆవిరై మేఘాలుగా మారి చల్లబడి వర్షాన్ని స్తే.. ఆ జలం వాగులుగా, వంకలుగా మారి, నదులను చేరి ఎన్నో వంపులు తిరుగుతూ ప్రయాణించి చివరకు సముద్రాన్ని చేరుతుంది. ఇదే కోవలో ఆత్మ సముద్రమైతే మనసు నది. మనసు ఆత్మను చేరితే ప్రశాంతి. ఆనందం. అంటే.. మనస్సు అంతర్ముఖం అయితే ఆనందం. బహిర్ముఖమైతే దుఃఖం. ఇలా మనస్సును అంతర్ముఖం చేసి ఆత్మలో నిలిపివేయడానికే అన్ని సాధనలు, అన్ని మార్గాలు, అన్ని యోగాలు. మరి అన్నిటి లక్ష్యమూ ఒకటే అయినప్పుడు ఇన్ని యోగాలు ఎందుకు? అంటే.. ఒక పల్లెటూరిలో ఉండేవాడు ముంబై వెళ్లాలంటే.. ముందు ఎద్దుల బండిలో ఇంటి దగ్గర్నుంచి మెయిన్‌రోడ్డుకు చేరాలి. అక్కడి నుంచి ఆటోలో బస్టాండుకు చేరాలి. అక్కడ బస్సెక్కి దగ్గరలో ఉన్న పట్టణానికి వెళ్లాలి. ఆ పట్టణం నుంచి రైల్లో ముంబైకి వెళ్లాలి. ఇందులో ప్రతి ప్రయాణమూ ముంబై చేరడానికే కదా! మనస్సు ఆత్మను చేరే క్రమంలో యోగాలూ అలాగే సందర్భావసరాలను బట్టి ప్రయాణసాధనాలుగా ఉపకరిస్తాయి. ఉదాహరణకు.. మనస్సు తమోగుణంలో ఉంటే కర్మలు చేస్తూ కర్మయోగాన్ని ఆచరించాలి. రజోగుణంలో ఉంటే భక్తి యోగాన్ని అనుసరిస్తూ మనస్సులోని అలజడులను తగ్గించుకుని శాంతిపరచాలి. రాజయోగం- అష్టాంగ యోగం ద్వారా చిత్తశుద్ధి పొందాలి. ఏ స్థితిలో ఉన్నవారికి ఆ యోగం అన్నమాట. అన్నీ ప్రయాణసాధనాలే. అవి మనస్సును మోసుకుని వెళ్లి హృదయంలో పడేస్తాయి. ఇదే అన్ని ఆధ్యాత్మిక సాధనల లక్ష్యం.- దేవిశెట్టి చలపతిరావు, ఛిట్ఫుఃటటజీఛిఝఝజ్చూఇ్టజిజీటౌ.

# అప్పటి తరానికి ఇప్పటి తరానికి తేడా?

తల్లి బిడ్డకు ఎవ్వరూ పంచలేనంత ప్రేమను పంచుతుంది. పాత కాలంలో తల్లులు ఇళ్ళలోనే ఉండేవారు. దాంతో తల్లి ప్రేమ పిల్లలకు అర్థమయ్యేది. ప్రతి విషయంలోనూ తన బిడ్డకు ఏం కావాలన్నా తానే దగ్గరుండి చూసుకునేది. ఉదయం లేచాక పాలుపట్టించే దగ్గర నుండి రాత్రి నిద్రపుచ్చేవరకు బిడ్డ తల్లి ఒడిని వదిలేవాడు కాదు. బిడ్డ ఆడుకునే సమయం, వాడి ఆహారపు అలవాట్లు ఇవన్నీ గ్రహించుకుంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటుంది. సమయానికి భజనం పెట్టడం టైమ్‌కి నిద్ర పుచ్చడం మారాం చేస్తే లాలించడం ఇవన్నీ ఒకప్పుడు తల్లులు తమ బిడ్డలకు చేసిన పనులు. కానీ నేటి తరం మోడ్రన్ తల్లులు ఇవేమి పట్టించుకోవడం లేదు. అంటే వారికి బిడ్డ మీద ప్రేమ లేక కాదు. ప్రస్తుతం రోజులు మారాయి. అంతా కష్టకాలం. ఒకప్పుడు ఒకరు సంపాదిస్తే ఇంట్లో మిగిలిన వారంతా కూర్చుని తినేవారు. ఇప్పుడు అలా కాదు భార్యా భర్తలు ఇద్దరూ సంపాదించాల్సి ఉంటుంది.

దానికి తోడు లగ్జరీ లైఫ్‌కి అలవాటుపడిన వారు మరి ఇంకాస్త బిజీగా ఉంటారు. ఉదయం లేవడం ఏదో వండుకోవడం పిల్లాడికి స్నానం చేయించడం. డబ్బాలో పాలు పొయ్యడం ఏదో వాడు తినే ఆహారం, బిస్కెట్, లేదా బ్రెడ్ ఇలా ఏదో ఒకటి ఇచ్చి ఇంట్లో ఆయమ్మలకో లేదా పెద్దవాళ్ళు ఎవరైనా ఉంటే వారికి అప్పజెప్పి వెళ్ళిపోతున్నారు. మరికొందరైతే వారికి ఇంట్లో చూసుకునే పెద్దవారు లేకపోతే ప్లేస్కూల్, డేకేర్ సెంటర్ల మీద ఆధారపడుతున్నారు. వాళ్ళు సంపాదించిన దాంట్లో పావు వంతు వాటికే పెట్టేస్తున్నారు. ఇక ఇదిలా ఉంటే... వారు అలా పెట్టి వెళ్ళడం వల్ల బిడ్డకి తల్లి పైన బెంగ ఎక్కువగా ఉంటుంది. కానీ పాపం వారు నోరు విప్పి చెప్పలేని పరిస్థితి.



ఎప్పుడో ఆఫీస్‌కి వెళ్ళి సాయంత్రం ఇంటికి వెళ్లే సమయంలో వారిని పికప్ చేసుకుని ఇళ్ళకు వెళతారు. పగలంతా అక్కడ ఉండడంతో వారి ఆలన పాలన వేరే వాళ్ళ చేతికి వెళుతుంది. దాంతో మంచి కావొచ్చ చెడు కావొచ్చు వారు ఎలా చూసినా కూడా పాపం ఆ బిడ్డలకీ భగవంతుడికి తప్ప తల్లికి అర్థంకాదు. మరి ఇలాంటి పరిస్థితులు నేటి తల్లుల్లో ఎక్కువగా కనపడుతుంది. అలాగే మరి కొంత మంది తల్లులైతే పాలు ఇవ్వడం వల్ల వారి శరీరాకృతి పాడవుతుందని తల్లి పాలు కూడా ఇవ్వడం లేదు. చిన్నప్పటి నుండే డబ్బా పాలు అలవాటు చేసేస్తున్నారు. దీని వల్ల చాలా ఆరోగ్య సమస్యలు కూడా ఎదురవుతాయి. ఇవన్నీ ఈ తరం తల్లులు గ్రహించుకుంటే బావుంటుంది.

# బాల్యం నుంచే...



పిల్లలు పసితనంలో ఎక్కువగా బయట తిరగడం, పరుగులు పెట్టడం, ఆటలాడటంతో చెమటవల్ల శరీరం అపరిశుభ్రంగా మారుతుంది. అదేవిధంగా తినేటప్పుడు ఆహార పదార్థాలు మీద పడేసుకుంటారు. వీటి ద్వారా పిల్లలకు చర్మ సమస్యలు, ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఇది సహజం. అయితే తల్లిదండ్రులు కొంచం శ్రద్ధ తీసుకొని వారికి బాల్యం నుంచే పరిశుభ్రత అలవరచడం వల్ల చర్మవ్యాధులు, ఇతరత్రా ఆరోగ్య సమస్యలు రాకుండా జాగ్రత్తపడవచ్చు.పిల్లలు ఆడుకునే ఆటబొమ్మలు, చేతులు, పాదాలు, ధరించే దుస్తులు, షూ, సాక్స్, జుట్టు విషయంలో బాల్యం నుంచే వారు పరిశుభ్రతను నేర్చుకునేవిధంగా పెద్దలు శిక్షణ ఇవ్వాలి. వారికి మంచి అలవాట్లను నేర్పించే బాధ్యత పెద్దలదే. పరిశుభ్రతను పాటించకపోతే ఆరోగ్యంమీద ఏవిధమైన దుష్ఫలితాలు ఉంటాయన్నది పిల్లలకు అర్థమయ్యే విధంగా చెప్పాలి.

నోటి శుభ్రత: పిల్లలకు బాల్యం నుంచే దంతాలను సరైన విధంగా తోముకోవడం నేర్పించాలి. బేబీ బ్రష్‌నే వాడాలి. బ్రెష్ హెడ్ చిన్నదిగా ఉండాలి. నీటితో శుభ్రపరచిన తర్వాతనే బ్రెష్‌ను ఉపయోగించాలి. తల్లికానీ, తండ్రికానీ దగ్గరుండి పళ్లు తోముకునే పద్ధతిని నేర్పించాలి. నాలుకను టంగ్ క్లీనర్‌తో శుభ్రపరచుకోమని చెప్పాలి. బిస్కెట్లు, చాక్‌లెట్స్ వంటి ఆహారం ఏం తిన్నా వెంటనే నోట్లో నీరు పోసుకుని పుక్కిలించి ఉమ్మడం అలవాటు చేయాలి. చిన్నతనం నుంచే నోటి పరిశుభ్రత విషయంలో పిల్లలు సరైన శ్రద్ధ తీసుకునే విధంగా పెద్దలు నేర్పాలి.

చేతుల శుభ్రత: సూక్ష్మక్రిములు ఎక్కువగా చేతుల ద్వారానే వ్యాపిస్తాయి. గోళ్ళల్లో మట్టిచేరకుండా, చిన్న పిల్లల గోళ్లను బేబీ నెయిల్ కట్టర్ ద్వారా కత్తిరించాలి. ముక్కులో చేతులు పెట్టుకోకూడదని చెప్పాలి. జలుబు చేసినప్పుడు, తుమ్ము వచ్చినప్పుడు చేత్తో ముక్కు తుడుచుకోకుండా, ఒక చేతి రుమాలునో, శుభ్రమయిన పాతబట్టనో ఉపయోగించమని చెప్పాలి. అయినప్పటికీ, చేతులు కడుక్కున్న తర్వాతనే ఆహారం తీసుకోమని చెప్పాలి.

దుస్తుల శుభ్రత: పిల్లలు పాఠశాల నుంచి రాగానే స్కూలు దుస్తులను మార్చాలి. పాదాలు, ముఖం, చేతులు సబ్బుతో శుభ్రపరచుకోమని చెప్పాలి. ఉతికిన యూనిఫాంనే ప్రతిరోజూ ధరించేవిధంగా చూడాలి. యూనిఫాంను ఎప్పుకప్పుడు శుభ్రపరచకుండా వేసుకుంటే ఆరోగ్య సమస్యలు ఏర్పడుతాయి.

పాదాల శుభ్రత: బయటి నుంచి రాగానే పిల్లలు పాదాలను శుభ్రపరచుకునే అలవాటు బాల్యం నుంచే అలవడాలి. కాటన్ సాక్స్ వాడటమే మంచిది. సాక్స్‌లను ప్రతిరోజూ ఉతకాలి. లిక్విడ్ లోషన్‌తో కానీ, సబ్బుతోకానీ పాదాలను మట్టిపోయేలా శుభ్రంగా తోముకుని, కడుక్కోవాలి.

ఆటబొమ్మల శుభ్రత: సాధారణంగా పిల్లలు ప్రతి వస్తువును నోట్లో పెట్టుకుంటారు. అందుకే పిల్లల ఆట వస్తువులు ఎంతో శుభ్రంగా ఉండాలి. అంటే, ఆ ఆటబొమ్మలు నీటితో శుభ్రపరిచే విధంగా ఉండాలి. బొమ్మలు శుభ్రంగా లేకపోతే, వాటితో ఆడుకునే పిల్లలకు జలుబు, దగ్గు, ఫ్లూ, ఆస్మా, ఎలర్జీ లాంటి అనారోగ్యాలు వస్తాయి: పిల్లలకు సంబంధించిన ప్రతి విషయంలోనూ జాగ్రత్తగా ఉండాలి. పరిశుభ్రతపై పిల్లలకు బాల్యం నుండే అవగాహన కల్పించాలి. దానితో వారు పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ పెరుగుతారు. అది వారికి జీవితాంతం ఉపయోగపడుతుంది.

# పిల్లలకు పద్ధతులు నేర్పించాలి... లేదంటే?



ఈ తరం పిల్లలకు చాలా మందికి కొన్ని పద్ధతులు తెలియడం లేదు. అందుకు పెద్దవారు సరిగా పట్టించుకోవడం లేదు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. అమ్మమ్మ, నాయనమ్మలు అందరూ కలిసి ఉండడంతో ఎలా ప్రవర్తించాలి, ఎలా ఉండాలి. పెద్దవారిని ఎలా గౌరవించాలి. ఇలాంటి విషయాలన్నీ నేర్పించేవారు. కానీ ప్రస్తుతం తరం అలా ఉండడం లేదు. ఎవరి జీవితం వారిది లాగా ఉంటున్నారు. నా భార్య, నా పిల్లలు అన్నట్లు ఉండడం వల్ల పిల్లలకు మంచిఏది, చెడు ఏది అని చెప్పేవాళ్ళే కరువయ్యారు. దాంతో ఆ బాధ్యత ఎక్కువగా తల్లిదండ్రుల మీద ఉంటుంది.

కానీ నేటి తరంలో భార్యా భర్తలు ఇద్దరూ బిజీగా ఉండడంతో మంచి చెడులు నేర్పే అంత సమయం వారికి ఉండడం లేదు.ఒకప్పుడు పిల్లలని తీసుకుని ఎవరింటికైనా వెళుతుంటే... ఇంట్లో ఉండగానే వారికి వంద రకాల కండీషన్లు చెప్పేవారు. అక్కడ అల్లరి చెయ్యకూడదు చక్కగా ఉండాలి.

అవి తీయకూడదు ఇవి తీయకూడదు. అలాగే మంచిఏది, చెడు ఏది పెద్దవాళ్ళను ఎలా గౌరవించాలి ఇలాంటివన్నీ నేర్పించేవారు. అందులోనూ ఆడపిల్లలకైతే ఆ కండీషన్స్ మరీ ఎక్కువగా ఉండేవి. ఎవరింటికైనా వెళ్ళినప్పుడు చాలా అణకువగా ఉండాలని. ఒక చోట కూర్చోవాలని అలాగే అతిగా మాట్లాడకూడదని, పెద్దగా నవ్వకూడదని ఇలా రక రకాలుగా చెప్పేవారు. కాని ఈ రోజుల్లో అవన్నీ ఎవ్వరూ చెప్పడంలేదు. పిల్లలు కూడా మంచి చెడు నేర్చుకోవడం లేదు.

మంచి చిన్నప్పటి నుంచి నేర్పించే పద్ధతులను బట్టే వారు పెద్దయ్యాక మన పట్లగౌరవమర్యాదలతో అలాగే పెద్దవాళ్ళను ఎలా చూసుకోవాలి ఎంత గౌరవంగా ఉండాలి అన్న విషయాలు తెలుస్తాయి.


కానీ నేటి తరం తల్లిదండ్రులకి అంత సమయం ఉండడం లేదు. ఒకప్పుడు ఒక్కరు సంపాదిస్తే మిగిలిన వారంతా ఇంట్లో కూర్చుని తినేవారు. కానీ నేడు ఇద్దరూ కలిసి సంపాదిస్తేగాని కుదరడం లేదు. దీంతో పిల్లలకు మంచి చెడు చెప్పేవారే కరువయ్యారు. ఇలాంటప్పుడు పిల్లలకు ఎప్పుడు ఎక్కడ ఎలా మసులుకోవాలో చాలా మందికి తెలియడం లేదు.

# ముందే చేరితే మేలు

వెళ్లవలసిన చోటికి, అనుకున్న సమయానికి చేరాలంటే ప్రణాళిక ఉండాలి. ముఖ్యంగా పరీక్షా కేంద్రాలకు వెళ్లే పిల్లలు ఇది గుర్తుంచుకోవాలి. ఉదయం లేవడం దగ్గర నుంచి అన్ని పనులూ రెగ్యులర్ షెడ్యూల్ కన్నా అరగంట ముందే పూర్తి చేసేలా ప్రణాళికి వేసుకోవాలి. అలారం పెట్టుకుని సకాలంలో మేలుకోవడంతో పాటు, స్నానం, బ్రేక్‌ఫాస్ట్ చేయడం, సంక్షిప్తంగా రాసుకున్న సినాప్సి?సలపైన ఒకసారి దృష్టి సారించడం... ఇవన్నీ ఒక క్రమానుగతంగా జరిగిపోవాలి. ఈ విషయంలో తల్లితండ్రులు అందించే తోడ్పాటు, పిల్లలు ఒత్తిడికి గురికాకుండా చేస్తాయి.

ఉదయం ఏ నాలుగింటికో లేవాలని చెప్పడంతో అయిపోదు. అందుకు అనుగుణంగా రాత్రివేళ కాస్త తొందరగానే పడుకునేలా చూడాలి.రాత్రివేళ తొందరగా పడుకోవాలంటే, ముందే అన్ని పాఠాలకు సంబరధించిన సినాప్సిస్‌లు (క్లుప్త పాఠాలు) వారికి అందుబాటులో ఉంచాలి.

పరీక్షల వేళల్లో... ప్రత్యేకించి రాత్రివేళ విటమిన్లు, లవణాలు పుష్కలంగా ఉన్న ద్రవాహారం ఇవ్వడం మేలు. ఘనాహారం ఇస్తే, జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది.ప్రశ్నలో నుంచే సగం సమాధానం లభిస్తుంది. ప్రశ్నను ఎన్ని రకాలుగా తిప్పి ఇస్తారోననే బెంగ పిల్లల్లో రాకుండా చూడాలి. పాఠ్యాంశాల్ని సమగ్రంగా చదివిన తర్వాత, ప్రశ్న ఎలా వచ్చినా సమాధానం రాయడం కష్టం కాదనే విషయాన్ని వారికి అర్థమయ్యేలా చెబుతూ ఉండాలి.ప్రణాళికా బద్ధంగా, అరగంట ముందే పరీక్షా కేంద్రానికి చేరడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది. దాంతో చదివిన విషయాల్ని గుర్తు చేసుకోవడం గానీ, వాటిని అర్థవంతంగా ప్రజెంట్ చేయడం గానీ సులువవుతుంది.ఎంత బాగా చదివిన వారికైనా, పరీక్షా హాల్‌లోకి ప్రవేశించగానే లోపల కొంత అలజడిగా ఉంటుంది. కాక పోతే అది ఒకటి రెండు నిమిషాలు మాత్రమే ఉంటుందని పిల్లలకు చెప్పాలి. మొదటి రోజు నుంచే పిల్లలు కచ్చితంగా పరీక్ష హాలు వద్దకు అరగంట ముందే చేరేలా చూడడం తల్లితండ్రుల బాధ్యత.



## బిజినెస్

### భారతీయ తయారీ రంగంలో సంచలనం హిందాల్కో




ఆదిత్య బిర్లా గ్రూప్ యొక్క ప్రధానమైన లోహ వ్యాపార సంస్థ అయిన హిందాల్కో ఇండస్ట్రీస్ లిమిటెడ్, మెటీరియల్ సరఫరాదారు నుండి ఇంజనీర్డ్ సొల్యూషన్స్ ప్రొవైడర్‌గా పరివర్తన చెందడాన్ని సూచిస్తూ ఒక ఆకర్షణీయమైన కొత్త బ్రాండ్ గుర్తింపును ఆవిష్కరించింది. ఈ బ్రాండ్ గుర్తింపును ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ శ్రీ కుమార్ మంగళం బిర్లా పరిశ్రమ నాయకులు, విధాన నిర్ణేతలు మరియు వ్యాపార భాగస్వాముల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ శ్రీ కుమార్ మంగళం బిర్లా మాట్లాడుతూ, "నేడు, హిందాల్కో ఒక చిన్న వ్యాపార సమ్మేళనంగా మారింది, 10 దేశాలలో 52 ప్లాంట్లు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు దోహదపడే విభిన్నమైన అధిక-నాణ్యత ఉత్పత్తులను ఉత్పత్తి చేస్తున్నాయి. అప్‌స్ట్రీమ్ మరియు తదుపరి తరం అధిక-ఖచ్చితమైన ఇంజనీరింగ్ ఉత్పత్తులను తీర్చిదిద్దడానికి మేము అల్యూమినియం, రాగి మరియు స్పెషాలిటీ అల్యూమినా వ్యాపారాల కోసం రూ. 45,000 కోట్లను పెట్టుబడి పెట్టనున్నాం" అని అన్నారు. ఆయనే మాట్లాడుతూ హిందాల్కో యొక్క కొత్త గుర్తింపు మార్పుకు ఉత్ప్రేరకంగా, సమస్య పరిష్కారిగా మరియు పరిశ్రమలలో పురోగతికి శక్తినిచ్చే కొత్త పరిష్కారాల సహ-సృష్టికర్తగా మా పాత్రను ప్రతిబింబిస్తుంది" అని అన్నారు. హిందాల్కో ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సతీష్ పాయ్ మాట్లాడుతూ" కొత్త బ్రాండ్ గుర్తింపు, ఇంజనీరింగ్ బెటర్ ఫ్యూచర్స్, మా ప్రధాన సూత్రాలు : పర్యావరణ పరిరక్షణ , వృత్తాకారత, మన్నిక మరియు ప్రెసిషన్ ఇంజనీరింగ్- లను ప్రతిబింబిస్తుంది.." అని అన్నారు.

### తెలుగు రాష్ట్రాల్లో రూ.1,000 కోట్ల వ్యాపారం లక్ష్యం




వచ్చే రెండేళ్లలో తెలుగు రాష్ట్రాల్లో రూ.1,000 కోట్ల వ్యాపారం లక్ష్యంగా పెట్టుకున్నామని గోద్రేజ్ అగ్రోవెట్ లిమిటెడ్‌కు చెందిన గోద్రేజ్ జెర్సీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భూపేంద్ర సూరీ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఇక్కడ పలు ఉత్పత్తులను ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎపి, తెలంగాణలో రూ.650 ఆదాయాన్ని కలిగి ఉన్నామన్నారు. ఇక్కడి మార్కెట్‌లో విస్తరణకు 3ఎక్స్3 ఎత్తుగడలను అవలభించనున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా బాదం మిల్క్, పనీర్, పెరుగు వాల్యూయేడెడ్ ఉత్పత్తులపై దృష్టి కేంద్రీకరిస్తున్నామన్నారు. రెండేళ్లలో బాదం మిల్క్ విభాగం నుంచి రూ.100 కోట్ల రెవెన్యూ అంచనా వేస్తున్నామన్నారు. తమ సంస్థ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, నాగ్‌పూర్, మహారాష్ట్రలో కార్యకలాపాలను కలిగి ఉండగా.. ఎనిమిది డైరీ ప్లాంట్లు సహా ఒంగోల్‌లో ఒక్క పాల పౌడర్ ప్లాంట్‌ను కలిగి ఉన్నామన్నారు. ఆంధ్ర, తెలంగాణలో వచ్చే 12 నెలల్లో మా పంపిణీ నెట్‌వర్క్‌ను 20,000 అవుట్‌లెట్‌లకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని గోద్రేజ్ జెర్సీ మార్కెటింగ్ హెడ్ శంతను రాజ్ తెలిపారు.

## ఆకర్షిస్తున్న హోండా షైన్ 2025 వేరియంట్



ఇటీవల కాలంలో పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా బైక్స్ వినియోగం పెరిగింది. ముఖ్యంగా ప్రతి ఇంటికి వారి అవసరాలను తీర్చుకోవడానికి బయటకు వెళ్లేలా ఓ బైక్ ఉంటుంది. భారతదేశ జనాభాలో అధిక శాతం మధ్యతరగతి ప్రజలు ఉంటారు. అందువల్ల తక్కువ నిర్వహణ ఖర్చు అయ్యే బడ్జెట్ బైక్స్ కొనుగోలుకు ఆసక్తి చూపుతూ ఉంటారు. హెరీండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా లిమిటెడ్ 2025 హెరీండా షైన్ 100 బైక్‌ను రూ.68,767 (ఎక్స్- షోరూమ్) ధరతో భారతదేశంలో విడుదల చేసింది, ఈ బైక్ డిజైన్‌తో మెకానికల్ అప్‌డేట్స్‌తో కంపెనీ లాంచ్ చేసింది. కొత్త హెరీండా షైన్-100 పాత మోడల్ కంటే రూ.1,867 ధర ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా 2025 హెరీండా షైన్ 100 కొత్త కలర్ ఆప్షన్లు, కొత్త బాడీ గ్రాఫిక్స్, అప్ గ్రేడ్ చేసిన ఇంజిన్‌తో పాటు ఇతర అప్‌డేట్స్‌తో ఆకట్టుకుంటుంది. డిజైన్ విషయానికి వస్తే 2025 హెరీండా షైన్-100 కొత్త బ్లాక్ విత్ ఆరెంజ్ కలర్ స్కీమ్‌తో పాటు బ్లాక్ విత్ గోల్డ్ కలర్ స్కీమ్‌లో ఆకర్షిస్తుంది. అలాగే బ్లాక్ విత్ రెడ్, బ్లాక్ విత్ బ్లూ, బ్లాక్ విత్ గ్రే, బ్లాక్ విత్ గ్రీన్ వంటి కలర్ ఆప్షన్స్‌లో కొనుగోలుదారులకు ఈ బైక్ అందుబాటులో ఉంది. హోండా షైన్-100 కలర్స్ విషయంలో అప్‌డేట్ అయినప్పటికీ ప్రాథమిక సీల్ అవుట్ మారలేదు. అయితే హెరీండా కొన్ని చిన్న మార్పులతో డిజైన్‌ను మాత్రం అప్‌డేట్‌చేసింది. కొత్త హెరీండా షైన్-100 హెడ్ల్యాంప్ కౌల్, ఫ్యూయల్ ట్యాంక్, సైడ్ ఫెయిరింగ్ కోసం కొత్త గ్రాఫిక్స్‌ను జోడించింది. అప్‌డేటెడ్ షైన్-100 లో హోండా వింగ్ లోగో లేదు. అయితే సైడ్ ఫెయిరింగ్ మాత్రం గత మోడల్స్‌లో ఉన్న 'షైన్' బ్యాడ్జ్ స్థానంలో 'షైన్-100' బ్యాడ్జ్‌తో వస్తుంది. ఈ బైక్ అల్యూమినియం గ్రాబ్ రైల్, సింగిల్-పీస్ సీటుతో వస్తుంది. 2025 హెరీండా షైన్-100 అదే 98.98 సీసీ సింగిల్-సిలిండర్, ఎయిర్-కూల్డ్, ఫ్యూయల్-ఇంజెక్ట్ చేసిన ఇంజిన్ నుంచి శక్తిని పొందుతుంది. హోండా షైన్-100 2025 వేరియంట్‌లో బైక్ ఇంజిన్ ఓబీడీ-2సమ్మతితో వస్తుంది. అలాగే ఫోర్ స్పీడ్ గేర్ బాక్స్‌తో వచ్చే ఇంజిన్ 7,500 ఆర్‌పీఎం వద్ద 7.28 బీహెచ్‌పీ గరిష్ట శక్తిని, 5,000 ఆర్‌పీఎం వద్ద 8.04 ఎన్‌ఎం గరిష్ట టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. అలాగే 2025 హెరీండా షైన్-100 కాంబి బ్రేకింగ్ సిస్టమ్‌తో వస్తుంది. సస్పెన్షన్ డ్యూటీ కోసం షైన్-100 టెలిస్కోపిక్ ఫ్రంట్ ఫోర్కులతో ట్విన్ రియర్ షాక్ అబ్జార్బర్లతో ఆకట్టుకుంటుంది.

## మన రూపాయి బలపడుతున్నదా?

ఎన్నాళ్లకెళ్లకు రూపాయి బలపడింది. ఫిబ్రవరి 10న రూపాయి విలువ జీవితకాల కనిష్ట స్థాయి 87.94కి చేరుకుంది. అప్పటి నుండి, ఇది రూ. 1.94 రికవరీని చూసింది. అంటే 2.20 శాతం పెరుగుదల నమోదు చేసుకుంది. జనవరి నెలలో డాలర్ ఇండెక్స్ 110 స్థాయికి పడిపోయింది. ఇందులో ఇప్పటివరకు 5 నుండి 6 శాతం క్షీణత కనిపించింది. డబ్బు ప్రపంచాన్ని శాసిస్తోందన్నది అక్షర సత్యం. ఒక్కో దేశానికి ఒక్కో కరెన్సీ ప్రాతినిధ్యం వహిస్తూ ఉంటుంది. మన దేశానికి రూపాయి.. అమెరికాకు డాలర్, రష్యాకు రూబుల్, బ్రిటన్‌కు పౌండ్ వంటివి ఆయా దేశాలకు ప్రధాన కరెన్సీ లుగా ఉన్నాయి. వివిధ దేశాల కరెన్సీలతో పోల్చి చూసినప్పుడు ఒక్కో దేశపు కరెన్సీకి ఒక్కో విలువ ఉంటుంది. సాధారణంగా ప్రపంచ మార్కెట్లకు పెద్దన్న అమెరికాయే కాబట్టి డాలర్‌తో పోల్చి ఆయా దేశాల కరెన్సీ ల విలువను నిర్ధారిస్తూ ఉంటారు. గత కొంతకాలంగా నేల చూపులు చూస్తున్న మన రూపాయి బలపడుతోంది. ఏకంగా రెండేళ్ల గరిష్టానికి చేరుకుంది. గత వారం రోజులుగా ట్రేడింగ్ స్థిరమైన పెరుగుదలను చూపడం ద్వారా రూపాయి రెండు సంవత్సరాలలో అత్యధిక స్థాయికి చేరుకుంది. మెల్ల మెల్లగా డాలర్ గోడ కూలిపోతుంది. ప్రస్తుతం డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రూ.1.23 పెరిగింది. దీని అర్థం రూపాయి దాదాపు ఒకటిన్నర శాతం పెరిగింది. ప్రత్యేకత ఏమిటంటే, ఈ ఏడాది ఫిబ్రవరి 10న రూపాయి జీవితకాల కనిష్ట స్థాయి 87.94కి చేరుకుంది. అప్పటి నుండి, ఇది రూ. 1.94 రికవరీని చూసింది. అంటే 2.20 శాతం పెరుగుదల నమోదు చేసుకుంది. జనవరి నెలలో డాలర్ ఇండెక్స్ 110 స్థాయికి పడిపోయింది. ఇందులో ఇప్పటివరకు 5 నుండి 6 శాతం క్షీణత కనిపించింది. దేశీయ ఈక్విటీ మార్కెట్లలో పదునైన పెరుగుదల, తాజాగా విదేశీ మూలధన ప్రవాహం కారణంగా శుక్రవారం(మార్చి 21) వరుసగా ఆరో సెషన్‌లో రూపాయి విలువ 36 పైసలు పెరిగింది. ఖూ డాలర్‌తో పోలిస్తే 86 వద్ద ముగిసింది. ఇంటర్‌బ్యాంక్ విదేశీ కరెన్సీ ఎక్స్ఛేంజ్ మార్కెట్లో రూపాయి 86.26 వద్ద ప్రారంభమైంది. ఆ తర్వాత రోజు ట్రేడింగ్‌లో గరిష్టంగా 85.93 కనిష్టంగా 86.30కి చేరుకుంది. సెషన్ ముగింపులో, డాలర్‌తో పోలిస్తే రూపాయి 86 వద్ద ముగిసింది. ఇది మునుపటి ముగింపు కంటే 36 పైసలు పెరిగింది. గురువారం(మార్చి 20) నాడు రూపాయి దాదాపు స్థిరంగా ఉండి 86.36 వద్ద ముగిసింది. ఇది ఖూ డాలర్‌తో పోలిస్తే కేవలం 1 పైసా పెరిగింది. రూపాయి విలువ 123 పైసలు పెరగడం ఇది వరుసగా ఆరో సెషన్.



## స్పోర్ట్స్

## క్రికెట్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్.. వైజాగ్‌లో టీమిండియా మ్యాచ్




దక్షిణాఫ్రికా క్రికెట్ జట్టు ఈ ఏడాది ఆఖరిలో భారత పర్యటనకు రానుంది. ఈ టూర్‌లో భాగంగా సౌతాఫ్రికా ఆతిథ్య టీమిండియాతో రెండు టెస్టులు, మూడు వన్డేలు, ఐదు టీ20ల సిరీస్‌లో తలపడనుంది. ఈ క్రమంలో ఈ సిరీస్‌లకు సంబంధించిన షెడ్యూల్‌ను ఇరు దేశాల క్రికెట్ బోర్డులు ఖారారు చేసినట్లు తెలుస్తోంది. బీసీసీ వర్గాల సమాచారం ప్రకారం.. టెస్టు సిరీస్‌తో ప్రోటీస్ జట్టు భారత పర్యటన ప్రారంభం కానుంది. ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియం వేదికగా తొలి టెస్టు జరగనుంది. అయితే ఈ మ్యాచ్‌కు సంబంధించిన తేదీలను ఇంకా వెల్లడించలేదు. ఇక రెండో టెస్టు మాత్రం గౌహతిలోని బర్సాపర క్రికెట్ స్టేడియం వేదికగా నవంబర్ 22 నుండి నవంబర్ 26 వరకు జరగనుంది. గౌహతి టెస్ట్ మ్యాచ్‌కు ఆతిథ్యం ఇవ్వడం ఇదే తొలిసారి కావడం విశేషం. అనంతరం నవంబర్ 30న రాంచీ వేదికగా జరగనున్న తొలి వన్డేతో వైట్‌బాల్ సిరీస్ ప్రారంభం కానుంది. రెండో వన్డే డిసెంబర్ 3న రాయ్‌పూర్, మూడో వన్డే డిసెంబర్ 6న వైజాగ్ వేదికలగా జరగనుంది.

**మరో టీ20 వరల్డ్‌కప్‌పై కన్ను..**

ఐపీఎల్-2025 ముగిసిన తర్వాత టీమిండియా టీ20 వరల్డ్‌కప్-2026కు సన్నద్ధం కానుంది. వచ్చే ఏడాది ఆరంభంలో జరగనున్న పొట్టి ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని బీసీసీఐ ఎక్కువగా టీ20 సిరీస్‌లను షెడ్యూల్ చేసింది. ఈ మెగా టోర్నీకి ముందు భారత జట్టు ఏకంగా 23 టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. ఇందులో భాగంగానే స్వదేశంలో సౌతాఫ్రికాతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో టీమిండియా అమీతుమీ తెల్చుకోనుంది. డిసెంబర్ 9న కటక్ వేదికగా జరగనున్న తొలి టీ20తో ఈ సిరీస్ ప్రారంభం కానుంది.

### అతడిని ఆపటం ఎవరితరం కాలేదు.. ఆర్సీబీ స్పిన్నర్లే కీలకం: భారత మాజీ క్రికెటర్




ఇండియన్ ప్రీమియర్ లీగ్ -2025లో డిఫెండింగ్ చాంపియన్‌గా కోల్‌కతా నైట్ రైడర్స్ బరిలోకి దిగనుంది. తాజా సీజన్‌లో తొలి మ్యాచ్‌లో భాగంగా సొంతమైదానం ఈడెన్ గార్డెన్స్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో శనివారం తలపడనుంది. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ ఓపెనర్ ఆకాశ్ చోప్రా.. కోల్‌కతా స్టార్ సునిల్ నరైన్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్-2025 ఆరంభ మ్యాచ్‌లో అందరి కళ్లు నరైన్‌పైనే ఉన్నాయని.. ఈసారి కూడా గతేడాది మాదిరి అతడు రాణిస్తే కేకేఆర్‌కు తిరుగు ఉండదని పేర్కొన్నాడు. బ్యాట్‌తో, బంతితో రాణించగల ఈ వెస్టిండీస్ ఆటగాడు మరోసారి కోల్‌కతాకు కీలకం కాబోతున్నాడని ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు.

**పవర్ ప్లేలో ధనాధన్ ఇన్నింగ్స్‌తో**

కాగా గతేడాది కేకేఆర్ చాంపియన్‌గా నిలవడంలో సునిల్ నరైన్‌ది కీలక పాత్ర. ఈ స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ ఓపెనర్‌గా బరిలోకి దిగి పరుగుల సునామీ సృష్టించాడు. పవర్ ప్లేలో ధనాధన్ ఇన్నింగ్స్‌తో దంచికొట్టి కేకేఆర్ విజయాలకు బాట వేశాడు. గత సీజన్‌లో పద్నాలుగు ఇన్నింగ్స్‌లో మొత్తంగా 488 పరుగులు సాధించాడు ఈ ఎడమచేతి వాటం బ్యాటర్. 180.74 స్ట్రైక్‌రేటుతో పరుగులు రాబట్టి కేకేఆర్ తరఫున టాప్ రన్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ నేపథ్యంలో కామెంటేటర్ ఆకాశ్ చోప్రా మాట్లాడుతూ.. "ఓపెనర్ సునిల్ నరైన్. నాలుగు ఓవర్లపాటు పూర్తి స్థాయిలో బౌలింగ్ చేయగలడు కూడా! అయితే, ఈసారి బ్యాట్‌తో ఎలా విజృంభిస్తాడన్నది ఆసక్తికరం.

**అతడిని ఆపటం ఎవరితరం కాలేదు**


గతేడాది కేకేఆర్ విజయాలను నిర్దేశించింది అతడే! అతడి అద్భుత ప్రదర్శన కారణంగా కేకేఆర్ రాత మారిపోయింది. నరైన్ బ్యాట్ నుంచి సెంచరీ కూడా జాలువారింది. ముఖ్యంగా పవర్‌ప్లేలో నిలకడైన బ్యాటింగ్‌తో పరుగులు రాబట్టిన తీరు అద్భుతం. టీ20 క్రికెట్‌కు ఏం కావాలో నరైన్ అది చేసి చూపించాడు. పరుగులు రాబట్టుకుంటూ పోయాడు. అతడిని ఆపటం ఎవరితరం కాలేదు. బౌలర్లు ఎన్ని వ్యూహాలు మార్చినా నరైన్‌ను కట్టడి చేయలేకపోయారు.

### క్రికెట్ లవర్స్‌కి గుడ్ న్యూస్.. పీవీఆర్‌లో ఐపీఎల్ మ్యాచ్‌లు




భారత అతిపెద్ద మల్టీప్లెక్స్ నిర్వహణ సంస్థ పీవీఆర్ సినిమాస్ మూవీ లవర్స్‌కి అదిరిపోయే ఆఫర్‌లు ప్రకటిస్తు వస్తున్న విషయం తెలిసిందే. ఇక తాజాగా ఐపీఎల్ ప్రారంభమవుతుండడంతో క్రికెట్‌ను ఇష్టపడే ప్రేక్షకుల కోసం మరో ఆఫర్‌తో మన ముందుకు వచ్చింది. నేటి నుంచి ఐపీఎల్ ప్రారంభం కానుండటంతో ఈ వేడుకలతో పాటు లైవ్ మ్యాచ్‌లను పీవీఆర్‌లో వీక్షించవచ్చని తెలిపింది. దీనికోసం భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)తో ఒప్పందం చేసుకున్నట్లు తెలిపింది. దేశంలోనే 30 నగరాల్లో ఈ సేవలు అందుబాటులో ఉండగా.. వీకెండ్ మ్యాచ్‌లతో పాటు ప్లేఆఫ్‌లను మ్యాచ్‌లను థియేటర్‌లలో పదర్శించనున్నట్లు వెల్లడించింది. ఈ విషయంపై పీవీఆర్ ఐనాక్స్ రెవెన్యూ మరియు ఆపరేషన్స్ సీఈఓ గౌతమ్ దత్తా మాట్లాడుతూ.. అత్యుత్తమ విజువల్స్, సౌండ్, సీటింగ్ వ్యవస్థతో మ్యాచ్‌ను స్టేడియంలో చూసినట్లే అనుభూతిని అందిస్తామని తెలిపాడు. సినిమాను క్రికెట్‌ను ఒక వేదికపై తీసుకురావడం ఎంతో ఆనందంగా ఉందని గత సంవత్సరం క్రికెట్ మ్యాచ్‌ల ప్రసారానికి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చిందని, అందువల్ల ఈ ఏడాది కూడా ప్రీమియం క్వాలిటీ అనుభవాన్ని అందించేందుకు ప్రసారం చేయాలని నిర్ణయించామని వివరించారు. ఇండియాలోని ప్రధాన మెట్రో నగరాలతో పాటు టైర్-2, టైర్-3 నగరాల్లోనూ ఈ స్క్రీనింగ్‌లు జరగనున్నట్లు పీవీఆర్ ఐనాక్స్ తెలిపింది. మరిన్ని వివరాల కోసం పీవీఆర్ వెబ్‌సైట్‌ను విజిట్ చేయడంటూ సీఈఓ గౌతమ్ దత్తా వెల్లడించాడు.

# చక్కని ఆరోగ్యం




## డయాబెటిస్ ను తగ్గించాలంటే ఈ చిట్కా పాటించాల్సిందే..?

ఇటీవల కాలంలో చాలా మంది వయసుతో తేడా లేకుండా డయాబెటిస్ కు గురి అవుతున్నారు .

ఇందుకు కారణం ఒకే చోట ఎక్కువసేపు కూర్చోవడం లేదా ఎక్కువ సేపు నిల్చోనే ఉండడం.. శరీరానికి శ్రమ లేకపోవడం తినే ఆహారంలో కొన్ని రకాల పోషకాలు లోపించడం వంటి కారణాల వల్ల డయాబెటిస్ వచ్చే అవకాశం ఉంది. అంతేకాదు అధిక బరువు ఉన్న వారిని కూడా బాగా బాధిస్తోందని చెప్పవచ్చు. డయాబెటిస్ సైలెంట్ కిల్లర్ అని అంటారు. ఎందుకంటే డయాబెటిస్ వచ్చిన తర్వాత ఇక జీవితాంతం మందులు వాడాల్సిందే కాబట్టి ఈ మందుల వాడకం వల్ల శరీరంలోని మిగతా అవయవాల పనితీరు నెమ్మదిస్తుంది. చివరి దశకు చేరుకునే సరికి అవయవాలు కూడా పనిచేయడం ఆగిపోతాయి ఫలితంగా మనిషి మరణించే ప్రమాదం ఉంటుంది. డయాబెటిస్ నుంచి మనల్ని మనం పూర్తిగా కాపాడుకోలేమా కాబట్టి కొంత వరకు ఉపశమనం అయితే ఉండవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా కొన్ని రకాల చిట్కాలను పాటిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చు. ఇకపోతే ఒక జ్యూస్ ని తయారు చేయాల్సి ఉంటుంది. జ్యూస్ కోసం కావలసిన పదార్థాలు ఏమిటంటే.. ఉసిరికాయ రసం నాలుగు టేబుల్ స్పూన్లు.. దాల్చిన చెక్క ఒక టేబుల్ స్పూన్.. కరివేపాకు ఆరు లేదా ఏడు ఆకులు తీసుకోవాలి. తయారీ విధానం.. బ్లెండర్ తీసుకొని పైన చెప్పిన అన్నింటిని వేసి రెండు కప్పుల నీటిని పోసి బాగా బ్లెండ్ చేయాలి.రుచి కోసం ఎప్పుడూ లేదా చక్కెరను ఎప్పుడు ఉపయోగించకూడదు కేవలం అల్పాహారానికి ముందు ఉదయం అలాగే సాయంత్రం రోజుకు ఒక గ్లాస్ తీసుకోవడం వల్ల డయాబెటిస్ అదుపులో ఉంటుంది. మెంతికూర, నేరేడు పండ్లు కూడా మీరు మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల డయాబెటిస్ అదుపులో ఉంచుకోవచ్చు. శరీరానికి కావాల్సిన వ్యాయామం, నడక వంటివి తప్పనిసరి. కాబట్టి ఈ చిట్కాలు పాటించి మీరు డయాబెటిస్ కంట్రోల్ లో ఉంచుకోవచ్చు సుమా.

## బెల్లం వల్ల ఎన్ని బెనిఫిట్స్ వున్నాయో తెలుసా?



తియ్యటి బెల్లం అంటే చాలా మందికి కూడా ఇష్టం. బెల్లంతో చేసిన వంటకాలనే కాదు, ఉత్తి బెల్లాన్ని కూడా కొరుక్కుని తినేందుకు చాలా మంది బాగా ఇష్టపడతారు. ఇక ఆరోగ్యానికి మేలు చేస్తుందనే ఉద్దేశంతో చాలామంది కూడా దీన్ని రోజుకు రెండు మూడుసార్లు బాగా తింటుంటారు.బెల్లం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. వైద్యులు కూడా కొంతమంది పేషెంట్లకు షుగర్ కు బదులు బెల్లం తీసుకోమని ఎక్కువగా చెబుతుంటారు.బెల్లంతో ఆరోగ్యానికి ఎటువంటి హానీ లేదు..అందులోని ఔషధ గుణాలు శరీరానికి ఎంతగానో మేలు చేస్తాయి. బెల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, మినరల్స్, ఐరన్ ఇంకా అలాగే జింక్ కారణంగా కొన్ని రకాల ఆరోగ్య సమస్యలకు ఈజీగా పెట్టొచ్చు. ఇంకా అలాగే దీని వల్ల కలిగే ప్రయోజనాలు గురించి మనం ఇప్పుడు చూద్దాం.ఇక చెక్కెరకు బదులుగా బెల్లం కనుక ఉపయోగిస్తే.. ఎన్నో రకాల అనారోగ్య సమస్యలకు చాలా ఈజీగా చెక్ పెట్టొచ్చని వైద్య నిపుణులు తెలుపుతున్నారు. ఇక ఈ బెల్లంను ఆయుర్వేద చికిత్సలో కూడా ఉపయోగిస్తారు. దీంతో హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్న వారు బెల్లం తినాలని డాక్టర్లు సూచిస్తున్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు బెల్లం ఎక్కువగా తింటే..

వారి ఆరోగ్యానికి ఎంతగానో మేలు జరుగుతుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. అయితే ఆరోగ్యానికి ఇంత మేలు చేసే బెల్లాన్ని ప్రతి రోజు ఉదయాన్నే తింటే ఆరోగ్యానికి చాలా మంచిది. రోజూ కూడా 50 గ్రాముల బెల్లం తీసుకుంటే ఎంతోమంచిదని ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని నిపుణులు తెలుపుతున్నారు.ఉదర సమస్యలను తగ్గించడంలో బెల్లం బాగా సహకరిస్తుంది. బెల్లంని రోజూ తినడం వల్ల కడుపు నొప్పి సమస్యలు, జీర్ణ సమస్యలు, ఎసిడిటీ ఇంకా అలాగే గ్యాస్ లాంటి సమస్యలకు చాలా ఈజీగా చెక్ పెట్టొచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. బెల్లం తినడం వల్ల మోకాళ్ల నొప్పులు కూడా ఈజీగా తగ్గుతాయి. ఉదయం పూట అల్లం ఇంకా బెల్లం కలిపి తీసుకున్నా మోకాళ్ల నొప్పుల నుంచి మంచి ఉపశమనం లభిస్తుంది. ఎముకలు కూడా చాలా దృఢంగా మారుతాయి. బెల్లంలో క్యాల్షియం ఇంకా అలాగే ఫాస్ఫరస్ ఎక్కువగా ఉంటాయి. ఇవి ఎముకల్ని బాగా దృఢంగా చేయడంలో ఎంతగానో సాయపడతాయి.అలాగే దీంతో పాటు చెక్కర ఉపయోగించకుండా.. ఓన్లీ బెల్లంను ఉపయోగించడం వల్ల రక్తం ఇంకా షుగర్ సంబంధిత అనారోగ్య సమస్యలకు ఈజీగా చెక్ పెట్టొచ్చని ఆరోగ్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు

## చియా విత్తనాలతో అద్భుతమైన ప్రయోజనాలు..



చియా విత్తనాలు ఆరోగ్యానికి మేలు చేయడమే కాకుండా..శరీరాన్ని ఫిట్‌గా ఉంచడంలోనూ సహాయపడతాయి. అంతేకాకుండా.. అనేక వ్యాధుల నుంచి రక్షిస్తాయి. బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నవారు.. చియా విత్తనాలను జ్యూస్?గా లేదా.. సలాడ్?గా తీసుకోవచ్చు. ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్?ను బర్న్ చేయడంలోనూ సహయపడుతాయి. పీచు, ఒమేగా 3, ఫ్యాటీ యాసిడ్స్, ప్రోటీన్స్ పుష్కలంగా ఉండే చియా విత్తనాలలో పోషకాలు అధికంగా ఉన్నాయి. అలాగే ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి గుండెకు.. పేగుల ఆరోగ్యాన్ని కాపాడడంలో సహాయపడతాయి. అలాగే మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి అనేక విధాలుగా సహాయపడడమే కాకుండా.. ప్రమాధకర వ్యాధుల నుంచి రక్షిస్తాయి.చియా విత్తనాలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కడుపు సమస్యలను తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థను మెరుగుపరచడంతోపాటు.. రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది. చియా గింజలు శరీరానికి అమైనో ఆమ్లాలు అందుతాయి. ఆహారాన్ని జీర్ణం చేయడానికి సహయపడతాయి. అలాగే ఈ చియా విత్తనాలు అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఇవి కణాలు.. ప్రోటీన్స్, డీఎన్ఏ దెబ్బతినే ఫ్రీ రాడికల్స్ తో పోరాడతాయి. ఫ్రీ రాడికల్స్ కాకుండా.. చియా విత్తనాలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ మూలకాలు చర్మం, ఆరోగ్యం, జుట్టుకు మేలు చేస్తాయి.

అలాగే ఇవి రక్తపోటును తగ్గించడంలో సహయపడతాయి. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తాయి. గుండె ఆరోగ్యంగా ఉంచడంలో సహయపడతాయి. మధుమేహం.. రక్తపోటు సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. చియా గింజల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి దీర్ఘకాలిక గుండె జబ్బులు, క్యాన్సర్.. అంతర్గత మంటలను తగ్గించడంలోనూ సహాయపడతాయి. చియా విత్తనాల్లో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్?లు ఉండడం వలన ఎముకలు బలంగా ఉంటాయి. నివేదికల ప్రకారం.. పాల ఉత్పత్తుల కంటే చియా గింజలు శరీరంలో ఎక్కువ కాల్షియంను తయారు చేస్తాయి. చియా విత్తనాల్లో పెరుగు, కూరగాయాలతో కలిసి తీసుకోవచ్చు. దీనిని స్మూతీస్ చేయడానికి ఉపయోగిస్తారు. పాలలో రాత్రంతా నానబెట్టిన చియా గింజలు.. ఉదయానికి మృదువుగా మారతాయి. ఈ పాలను తాగడం వలన ఆరోగ్యానికి మంచిది. అలాగే పిండితో కలిపి రోటీని తయారు చేసుకోవచ్చు.

## 1 గ్లాస్ తాగితే చాలు డయాబెటిస్,అధిక బరువు అనేవి జీవితంలో ఉండవు



ఈ రోజుల్లో మారిన జీవనశైలి కారణంగా చాలా చిన్న వయస్సులోనే డయాబెటిస్ వచ్చేస్తుంది. డయాబెటిస్ వచ్చిందంటే జీవితకాలం మందులు వాడాలి. అలా మందులు వాడుతూ డయాబెటిస్ ని నియంత్రణలో ఉంచే ఆహారాలను తీసుకోవాలి. డయాబెటిస్ నిర్వహణలో ఆహారం కూడా కీలకమైన పాత్రను పోషిస్తుంది.ఇప్పుడు చెప్పే డ్రింక్ ప్రతి రోజు ఉదయం తాగితే డయాబెటిస్ నియంత్రణలో ఉండటమే కాకుండా డయాబెటిస్ కారణంగా వచ్చే సమస్యలను కూడా తగ్గిస్తుంది. డయాబెటిస్ ఉన్నవారిలో నరాల బలహీనత అనేది కొంతమందిలో కనిపిస్తుంది. ఆ సమస్యను కూడా ఈ డ్రింక్ తగ్గిస్తుంది. ఈ డ్రింక్ తయారీ కోసం మూడు ఇంగ్రిడియన్స్ ఉపయోగిస్తున్నాం.ఒక ఉసిరికాయలను తీసుకొని ముక్కలుగా కట్ చేసి రసం తీసి పక్కన పెట్టుకోవాలి. పొయ్యి మీద గిన్నె పెట్టి ఒక గ్లాస్ నీటిని పోసి 10 కరివేపాకు ఆకులు, అంగుళం దాల్చినచెక్క ముక్క వేసి 5 నుంచి 7 నిమిషాలు మరిగించి ఆ నీటిని గ్లాసులోకి వడకట్టి గోరువెచ్చగా అయ్యాక ఉసిరిరసం కలిపి తాగాలి. ఈ డ్రింక్ ప్రతి రోజు ఉదయం తాగాలి. గ్యాస్ సమస్య ఉన్నవారు పరగడుపున తాగకూడదు. బ్రేక్ ఫాస్ట్ చేసిన అరగంట తర్వాత తాగితే సరిపోతుంది. ఈ డ్రింక్ చాలా సమర్ధవంతంగా పనిచేస్తుంది. ఈ డ్రింక్ అధిక బరువు, శరీరంలో అదనంగా ఉన్న కొవ్వును కరిగించటానికి కూడా సహాయపడుతుంది.

## ఈ గింజలతో షుగర్‌కు చెక్



వాల్ నట్స్ శరీరానికి చాలా బాగా ఉపయోగపడతాయి. వాల్ నట్స్ ని అక్రోట్స్ అని కూడా అంటారు. వాల్ నట్స్ లో ఉండే ప్రోటీన్స్ , మినరల్స్ ,విటమిన్ ఇ ,కే ,సి,ఏ,సోడియం, పొటాషియం, కాల్షియం, కాపర్, ఇలా అనేక రకాల పోషక విలువలు దీనిలో ఉన్నాయి. వాల్ నట్స్ ని తినడం వల్ల ముఖ్యంగా మెదడు చాలా చురుకుగా పనిచేస్తుంది. పిల్లలకి వీటిని తినిపించడం వల్ల వారు చదువులో ఒత్తిడిని సులువుగా జయిస్తారు. ఈ వాల్ నట్స్ అధికంగా ఒమేగా ఫ్యాటీ యాసిడ్స్ ని కలిగి ఉండే కారణంగా గుండెకి సరఫరా అయ్యే రక్తం చిక్కబడకుండా, రక్త్రంలో గ్లూకోజ్ స్థాయి సమానంగా చేస్తూ గుండెని హార్ట్ ఎటాక్ నుంచి కాపాడుతుంది. అంతేకాదు రక్తంలో షుగర్ లెవల్స్ కంట్రోల్ చేయడంలో ఇది ముఖ్య భూమిక పోషిస్తుంది. అందువల్ల షుగర్ వ్యాధిగ్రస్తులు ఈ వాల్ నట్స్ రోజుకు నాలుగు చొప్పున తీసుకోవడం వల్ల షుగర్ లెవెల్స్ కంట్రోల్ చేసుకోవచ్చు.వాల్ నట్స్ రోగ నిరోధక శక్తి ని పెంచుతాయి.చర్మం ముడతలు పడకుండా కాంతివంతంగా చేయడంలో వీటికి మించిన వేరే డ్రై ఫ్రూట్స్ లేవు. సంతాన సమస్యలు ఉన్నవారికి, వీర్యకణాల ఉత్పత్తి పెంచడానికి ఇది బాగా ఉపయోగ పడుతుంది. శరీరంలో ఉండే చాలా అవయవాలమీద దీని ప్రభావం ఉంటుంది. అందుకే వాల్ నట్స్ అన్ని గింజలు కంటే ఎక్కువ రోగ నిరోధక శక్తి కలిగిన,ఎక్కువ ప్రయోజనాలు కలిగిన డ్రై ఫ్రూట్ గా వైద్యులు పేర్కొన్నారు. చిన్న పిల్లలు,యుక్త వయస్సులు,ఇలా అన్ని రకాల వారు వాల్ నట్స్ ని రోజుకి ఒకటి నుండి ఐదు గింజల వరకూ తీసుకుంటే.ముందుగానే చాలా రకాల సమస్యలని మనం కంట్రోల్ చేసుకోవచ్చు .

## ఈ గింజలని విసిరేయకండి..

### వాటి విలువ తెలిస్తే ఆశ్చర్యపోతారు..!



కొన్ని పండ్లు, కూరగాయల విత్తనాలు మీ ఆరోగ్యానికి ఒక వరం అని చెప్పవచ్చు. చాలా మంది వీటి విలువ తెలియక పారేస్తారు. ఇందులో అద్భుతమైన పోషకాలు దాగి ఉంటాయి.ఫైబర్, కొవ్వు, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు కలిగి ఉంటాయి. కాబట్టి వీటిని ఏదైనా వంటకంలో చేర్చవచ్చు. ఈ గింజలని చెత్తకుండీలో వేసే బదులు ఎలా ఉపయోగించాలో తెలుసుకుంటే చాలా బెటర్. అందులో మొదట చెప్పుకోవాల్సింది గుమ్మడికాయ గింజలు. వీటిని చాలా మంది పారవేస్తారు. కానీ ఈ విత్తనాలలో చాలా పోషకాలు ఉంటాయి. కొవ్వు, విటమిన్లు పెద్ద మొత్తంలో ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. గుమ్మడికాయ గింజలను పచ్చిగా తినవచ్చు కానీ కాల్చిన గింజలు మరింత రుచికరంగా ఉంటాయి. అంతే కాకుండా బొప్పాయి గింజలలో కూడా చాలా పోషకాలు ఉంటాయి. కొన్ని వ్యాధులకి చికిత్స చేయడంలో ఉపయోగిస్తారు. ఇవి ఒత్తిడిని నిరోధించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. బొప్పాయి గింజల్లో ఫ్లేవనాయిడ్స్, పాలీఫెనాల్స్ పుష్కలంగా ఉంటాయి. మీరు బొప్పాయి గింజలను పచ్చిగా తినవచ్చు. కానీ వాటిని తినేటప్పుడు కొంచెం జాగ్రత్తగా ఉండండి. ఎందుకంటే అవి ఘాటైన వాసన కలిగి ఉంటాయి. ఇది కాకుండా చింతపండు గింజలు కూడా ఆరోగ్యానికి మంచిదని ఎన్న పరిశోధనలలో రుజువైంది. ఈ విత్తనాలు మీ గుండె ఆరోగ్యానికి మాత్రమే కాకుండా దంతాలకు కూడా మేలు చేస్తాయి. అంతే కాదు వీటిని తినడం వల్ల ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశాలు కూడా తక్కువగా ఉంటాయి. కొంతమంది పెద్దలు ఇప్పటికి వీటిని కాల్చుకొని తింటారు. ఇవి కీళ్ల నొప్పులని కూడా దూరం చేస్తాయి.

## అధిక బరువుకి, పచ్చి కొబ్బరికి లింకేంటో తెలుసా?



అందంగా, నాజుగ్గా కనిపించాలని అందరూ కోరుకుంటారు. కానీ, అందుకు భిన్నంగా అధిక బరువు సమస్య తెగ వేధిస్తుంటుంది. పెద్దలే కాదు.. పిల్లలు కూడా ఈ సమస్యను ఫేస్ చేస్తున్నారు.దీంతో బరువు తగ్గేందుకు చేయని ప్రయత్నం ఉండదు. అయితే బరువు తగ్గాలనుకునే వారిలో చాలా మంది ముందుగా చేసే పని నోరు కట్టేసుకోవడం. అంటే కడుపు కాలుతున్నా తినడం ఆపేస్తుంటారు. కానీ, వాస్తవానికి సరైన ఆహారం సరైన సమయంలో తీసుకున్నప్పుడే బరువు తగ్గుతారని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.ముఖ్యంగా కొన్ని కొన్ని ఆహారాలు తీసుకోవడం వల్ల అధిక బరువును నియంత్రించవచ్చని అంటున్నారు. అయితే అలాంటి ఆహారాల్లో పచ్చి కొబ్బరి కూడా ఒకటి. చాలా మంది పచ్చి కొబ్బరిని నిర్లక్ష్యం చేస్తుంటారు. కానీ, పచ్చి కొబ్బరిలో మన ఆరోగ్యానికి కావాల్సిన ఎన్నో పోషకాలు నిండి ఉంటాయి. అలాగే అధిక బరువుతో బాధ పడుతున్న వారు పచ్చి కొబ్బరిని డైట్‌లో చేర్చుకుంటే మంచిదంటున్నారు నిపుణులు.ఎందుకంటే, పచ్చి కొబ్బరిలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఫైబర్ ఉండే ఏ ఆహారం తీసుకున్నా బరువు తగ్గొచ్చు. అందువల్ల, పచ్చి కొబ్బరిని డైట్‌లో చేర్చుకుంటే.. శరీరంలో పేరుకుపోయిన కొవ్వు కరిగి బరువు అదుపులోకి వస్తుందని అంటున్నారు. ఇక పచ్చి కొబ్బరిని తీసుకోవడం వల్ల తక్షణ శక్తి లభించడంతో పాటు.. ఎక్కువ సమయం పాటు ఆకలి, నీరసం రాకుండా ఉంటుంది. పచ్చి కొబ్బరితో మరిన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయి. పచ్చి కొబ్బరిని రెగ్యులర్‌గా తగిన మోతాదులో తీసుకుంటే.. అందులో ఉండే విటమిన్ సి శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే పచ్చి కొబ్బరిని తినడం వల్ల మధుమేహం, గుండె జబ్బులు, థైరాయిడ్, మలబద్ధకం ఇలా ఎన్నో సమస్యలకు దూరంగా ఉండొచ్చు. ఎదిగే పిల్లలకు పచ్చి కొబ్బరి పెట్టడం వల్ల వారి బ్రెయిన్ షార్ప్‌గా పని చేస్తుందట. కాబట్టి, అధిక బరువు ఉన్న వారే కాదు.. అందరూ పచ్చి కొబ్బరిని డైట్‌లో చేర్చుకోవడం ఉత్తమం.

## భగవంతుడికి నైవేద్యం పెట్టే సమయంలో ఈ తప్పులు చేయవద్దు..

హిందూ మతంలో.. దేవతలను పూజించే విషయంలో అనేక నియమనిబంధనలున్నాయి. దేవీదేవతల ప్రత్యేక ఆరాధన సమయంలో.. భగవంతుడికి ప్రసాదాన్ని నైవేద్యంగా సమర్పించడం చాలా పవిత్రంగా పరిగణించబడుతుంది.

భగవంతుడు ప్రసాదాన్ని స్వీకరిస్తాడని భావిస్తారు. అందుకనే భగవంతుని ఆరాధనలో నైవేద్యాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. భారతదేశంలో భగవంతుడికి వివిధ రూపాల్లో నైవేద్యాలు సమర్పిస్తారు. దేవుడిని ప్రసన్నం చేసుకోవడం కోసం కోరిన కోర్కెలు నెరవేరడం కోసం.. జీవితంలో ఆనందం కోసం ఇలా తమకు నచ్చిన దేవుడిని పూజిస్తూ.. దేవతలకు తమకు నచ్చిన నైవేద్యాన్ని సమర్పిస్తారు. అయితే ఇలా దేవుడికి ప్రసాదం సమర్పించేటప్పుడు చాలా ముఖ్యమైన విషయాలను గుర్తుంచుకోవాలి. నైవేద్యం సమర్పించే విషయంలో కొన్ని నియమాలను కూడా ఏర్పరిచారు. అయినప్పటికీ చాలామంది ప్రజలు ఆహారాన్ని అందించే సమయంలో చాలా తప్పులు చేస్తారు. ఈ తప్పిదాల వలన దేవుడి నిరాదరణకు గురికావాల్సి వస్తుందని అంటున్నారు. నైవేద్యం పెట్టె విషయంలో భక్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు.. నియమాల గురించి ఈరోజు తెలుసుకుందాం..ప్రసాదం తయారీలో నూనె: ఈ రోజుల్లో చాలా మంది దేవుడికి సమర్పించే నైవేద్యాలను నూనెతో ఎక్కువగా తయారు చేయడం మొదలుపెట్టారు. జ్యోతిష్య శాస్త్రం, దేవుడికి నెయ్యితో చేసిన వస్తువులను నైవేద్యంగా సమర్పించాలని పేర్కొంది. అలాగే మిరపకాయలతో కూడిన వస్తువులను దేవుడికి ప్రసాదంగా సమర్పించకూడదు. ఈ పొరపాటు ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. కనుక ప్రసాదం తయారీకి ఎల్లప్పుడూ నెయ్యిని ఉపయోగించండి.


ఈ తప్పు చేయవద్దు: దేవుడికి భక్తితో నైవేధ్యాన్ని సమర్పిస్తారు. అయితే కొన్ని సార్లు దేవుడికి ఆహారపదార్థాలను నైవేద్యంగా సమర్పించి.. వెంటనే వాటిని అక్కడ నుంచి తీసివేస్తారు. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం, భగవంతుని ముందు ఉన్న నైవేద్యాన్ని అలా వెంటనే తొలగించడం అశుభం. ఆహారపదార్థాలను, పండ్లను, ఇలా ఏ పదార్థాలను నైవేద్యంగా సమర్పించినా.. వెంటనే అక్కడ నుంచి కొంతసేపు అక్కడ నుంచి వెళ్లాలని.. కొంత సమయం తర్వాత, దేవునికి నమస్కరిస్తూ, భగవంతుని ముందు నుండి నైవేద్యంగా సమర్పించిన వస్తువులను తీసుకోవాలని సూచించారు.

తులసిని సమర్పించవద్దు: శివుడికి పూజ చేసేటప్పుడు తులసి ఆకులను సమర్పిస్తుంటారు.

తులసి ఆకులను శివునికి, గణేశుడికి సమర్పించకూడదని చెబుతారు. శివుడిని ప్రసన్నం చేసుకోవాలనుకుంటే.. ఎల్లప్పుడూ బిల్వ పత్రాలను సమర్పించండి.. అదే సమయంలో.. గణేశుడికి దర్భలను సమర్పించండి.

ఆవుకు ఆహారం: వండిన ఆహారాన్ని మాత్రమే దేవునికి సమర్పించాలి. అయితే అలా దేవుడికి నైవేద్యం సమర్పించిన తర్వాత, మీరు ఈ ప్రసాదాన్ని స్వీకరించకండి, అయితే ముందుగా ఈ ప్రసాదాన్ని ఆవుకి పెట్టడం మేలు చేస్తుంది. ఆవుకి నైవేద్యం పెట్టిన అనంతరం ఆ ఆహారాన్ని ప్రసాదంగా తీసుకోండి. ఆవుకు ఆహారం అందించడం ద్వారా సమస్త దేవతలు చాలా సంతోషిస్తారని.. ఆ దేవతల అనుగ్రహం భక్తులపై ఉంటుందని చెబుతారు.

# సినిమా



## హద్దులు దాటి అసభ్యంగా.. కరెక్ట్ కాదు!

హీరోయిన్లు చాలామంది సినిమా అవకాశాల కోసం ఎదురుచూస్తుంటారు. ఈ క్రమంలో ఛాన్సుల్ని అందుకునే విషయంలో పలు సవాళ్లు ఎదురవుతుంటాయి. కానీ నిధి అగర్వాల్ కి మాత్రం తొలి మూవీ చేసేటప్పుడు వింతైన కండీషన్ పెట్టారట. అది చూసి ఈమె షాకైందట. "మున్నా మైకేల్' మూవీతో నా కెరీర్ మొదలైంది. ఇదో బాలీవుడ్ మూవీ. టైగర్ ష్రాఫ్ హీరో. ఈ సినిమాకు ఓకే చెప్పిన తర్వాత నాతో ఓ కాంట్రాక్ట్ పై సంతకం చేయించారు. అందులో నో డేటింగ్ అనే కండీషన్ కూడా ఉంది. అంటే సినిమా పూర్తయ్యేవరకు హీరోతో నేను డేటింగ్ చేయకూడదనమాట.కాంట్రాక్ట్ మీద సంతకం పెడుతున్నప్పుడు ఇవన్నీ గమనించలే గానీ తర్వాత వీటి గురించి తెలిసి ఆశ్చర్యపోయాను' అని నిధి అగర్వాల్ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం తెలుగులో హరిహర వీరమల్లు, రాజాసాబ్ సినిమాలు చేస్తున్న నిధి.. ట్రోలింగ్ గురించి కూడా మాట్లాడింది. 'మంచి, చెడు చెప్పడానికి పద్ధతి ఉంది. హద్దులు దాటి అసభ్యంగా మాట్లాడటం మాత్రం సరికాదు. నేను అస్సలు ఇలాంటివి పట్టించుకోను' అని నిధి చెప్పుకొచ్చింది

## తెలుగులో సినిమా చేయకపోవడానికి కారణం అదే



పా. రంజిత్‌తో తంగలాన్ వంటి సూపర్ హిట్ అందుకున్న నటుడు చియన్ విక్రమ్ ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెడుతున్నాడు. ఇందులో భాగంగానే ఆయన నటిస్తున్న ఒక చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. విక్రమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'వీర ధీర శూరన్' ఎస్.యు.అరుణ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను హెచ్.ఆర్.పిక్చర్స్ బ్యానర్‌పై రియా శిబు నిర్మిస్తుంది. ఈ చిత్రం మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్‌ను వదలగా మంచి స్పందన తెచ్చుకుంది. అయితే విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో తాజాగా తెలుగులో ప్రమోషన్స్ నిర్వహించింది చిత్రయూనిట్. ఈ వేడుకకు నటులు విక్రమ్‌తో పాటు ఎస్‌జే సూర్య వచ్చి సందడి చేశారు. అయితే వేడుకలో ఒక రిపోర్టర్ విక్రమ్‌ని అడుగుతూ.. తెలుగులో స్ట్రెయిట్ సినిమాలు ఎందుకు చేయట్లేదని అడుగుతాడు. దీనికి సమాధానంగా విక్రమ్ మాట్లాడుతూ.. దానికి రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి మంచి కథ దొరకకపోవడం. మరోకటి.. ఇండియన్ సినిమా ఇండస్ట్రీ ప్రస్తుతం వరల్డ్ వైడ్‌గా పాకడం. పాన్ ఇండియా సినిమాల వలన నేను తమిళంలో చేసిన సినిమాను మీరు తెలుగులో ఇక్కడ చూస్తున్నారు. తెలుగులో వచ్చిన సినిమాలను నేను ఓటీటీలో తమిళంలో చూస్తున్నాను. ఇలా ఎక్కడ చేసిన చూసే భాష ఒకటే అవుతుంది కాబట్టి తెలుగులో చేయడం లేదంటూ విక్రమ్ చెప్పుకోచ్చాడు. ఈ చిత్రంలో మలయాళ విలక్షణ నటుడు సూరజ్ వెంజరముడ్‌తో పాటు ఎస్.జె.సూర్య, దుశరా విజయన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జి.వి.ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి తేని ఈశ్వర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

## 'లుసిఫర్ 2' సినిమాకి మోహన్‌లాల్ పారితోషికం ఎంతంటే.!



మలయాళ నటుడు, దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం ఎల్2 ఎంపురాన్ బ్లాక్ బస్టర్ చిత్రం లుసిఫర్ సినిమాకి ఈ చిత్రం సీక్వెల్‌గా వస్తుంది. మలయాళీ సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. మంజు వారియర్ టోవినో థామస్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు పృథ్వీరాజ్. అయితే ఈ సినిమాకు మోహన్ లాల్ తీసుకున్న పారితోషికం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు పృథ్వీరాజ్. ఆయన మాట్లాడుతూ.. లల్లెట్టన్ (మోహన్‌లాల్) వలనే ఈ సినిమా సాధ్యమైంది. మోహన్‌లాల్ ఈ చిత్రం కోసం చాలా కష్టపడ్డాడు. ఒక దర్శకుడిగా, నేను నిర్మాతల గురించి ప్రతి క్షణం ఆలోచిస్తాను. మనం ఖర్చు చేసే ప్రతి రూపాయికి విలువ ఇవ్వాలని భావిస్తాను. 'లూసిఫర్ 2: ఎంపురాన్' కోసం మోహన్‌లాల్ ఒక్క పైసా కూడా రెమ్యూనరేషన్ తీసుకోలేదు. ఆయన పారితోషికం వదులుకోవడం వల్లే ఈ సినిమా తెరకెక్కిందని చెప్పడంలో సందేహం లేదు. ఆయన రెమ్యూనరేషన్‌ను కూడా సినిమా నిర్మాణానికి ఉపయోగించాం. స్క్రీన్‌పై చూస్తే ఆ విషయం మీకు స్పష్టంగా అర్థమవుతుంది. గేమ్ ఆఫ్ థోర్న్స్ నటుడు జెరోమ్ ఫ్లిన్‌తో పాటు చాలా మంది విదేశీ నటులు ఇందులో పాల్గొన్నారు. వారంతా సినిమాకి చాలా సహకారం అందించారంటూ పృథ్వీరాజ్ చెప్పుకోచ్చాడు.

### అందరూ నన్ను తెలుగమ్మాయనుకుంటారు..

## కోపం వస్తే తెలుగులోనే తిడతా!



పదిహేనేళ్ల వయసులోనే కెమెరా ముందుకు వచ్చేసింది మిల్కీ బ్యూటీ తమన్నా. హీరోయిన్‌గా ఎన్నో సినిమాలు చేసింది. ప్రస్తుతం ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం ఓదెల 2. ఇది 2021లో వచ్చిన ఓదెల రైల్వే స్టేషన్‌కు సీక్వెల్‌గా తెరకెక్కింది. హెబ్బా పటేల్, వశిష్ట సింహ కీలక పాత్రలు పోషించారు. సంపత్ నంది పర్యవేక్షణలో అశోక్ తేజ దర్శకత్వం వహించాడు. శనివారం నాడు ఈ సినిమా రిలీజ్ డేట్ ప్రకటించారు. ఏప్రిల్ 17న ఓదెల 2 ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. అందులో తమన్నా ముఖం రక్తసిక్తంగా కనిపిస్తోంది. ఈ సందర్భంగా తమన్నా మాట్లాడుతూ.. అందరూ నన్ను తెలుగమ్మాయే అనుకుంటారు. నేను కూడా అలాగే ఫీలవుతాను. నాకు కోపం వచ్చినప్పుడు తెలుగే మాట్లాడతాను. తెలుగులోనే తిడతాను అని చెప్పుకొచ్చింది. ఇకపోతే ఓదెల 2 కోసం తమన్నా మాంసాహారం తినడం కూడా మనేసింది.




## యష్ 'టాక్సిక్' రిలీజ్ డేట్ ఫిక్స్

'కేజీఎఫ్' పేరుతో డైరెక్టర్ ప్రశాంత్ నీల్, హీరో యష్ గుర్తొస్తారు. ఈ ఫ్రాంచైజీలో వచ్చిన రెండు సినిమాలతో వీళ్ల కెరీరే మారిపోయింది. ప్రస్తుతం నీల్.. తారక్ తో మూవీ చేస్తుండగా, యష్ 'టాక్సిక్' అనే చిత్రంలో నటిస్తున్నాడు. మలయాళ దర్శకురాలు గీతూ మోహన్ దాస్ తీస్తున్న 'టాక్సిక్'.. భారీ స్థాయిలో తీస్తున్నారు. కొన్నిరోజుల క్రితం బెంగళూరులో షూటింగ్ వల్ల ఈ మూవీ వివాదంలోనూ చిక్కుకుంది. సరే ఇవన్నీ పక్కనబెడితే ఇప్పుడు చిత్ర విడుదల తేదీని అధికారికంగా ప్రకటించారు. వచ్చే ఏడాది మార్చి 19న థియేటర్లలోకి వస్తామని పేర్కొన్నారు. మార్చిలో అంటే పరీక్షల సీజన్. అయినా సరే యష్ వస్తున్నాడంటే సాహసమనే చెప్పాలి. మరోవైపు తర్వాత వారమే అంటే మార్చి 26న నాని 'ప్యారడైజ్' రిలీజ్ కానుంది. మరోవైపు రామ్ చరణ్-బుచ్చిబాబు ప్రాజెక్టుని కూడా 26నే రిలీజ్ చేయాలని అనుకుంటున్నారు. ఒకవేళ ఇది ఫిక్స్ అయితే మాత్రం 'టాక్సిక్' వల్ల చరణ్ కి కాస్త ఇబ్బంది ఉండొచ్చు. ఎందుకంటే యష్, చరణ్.. ఇద్దరివీ పాన్ ఇండియా మూవీసే. వారం గ్యాప్ లో ఈ రెండు సినిమాలు రిలీజై హిట్ అయితే పర్లేదు. లేదంటే మాత్రం ఒకరి వల్ల మరొకరికి వసూళ్లపై దెబ్బ పడే ఛాన్స్ ఉండొచ్చు.

# సొంత దేశంలోనే రాజకీయ అధికారాలు కోల్పోతాం

**చెన్నై :** కేంద్రం చేపట్టబోయే నియోజకవర్గాల పునర్విభజనకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని చెన్నైలో సమావేశమైన దక్షిణాది రాష్ట్రాల్లోని కొన్ని పార్టీలు తీర్మానించాయి. ఒక జేఏసీగా ఏర్పడి పోరాటం చేయాలని నిర్ణయించాయి. ప్రస్తుతానికి జనాభాప్రాతిపదికన జరిగే డీలిమిటేషన్‌తో కొన్ని రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతుందని భావించాయి. అందుకే పాతికేళ్ల పాటు ఈ డీలిమిటేషన్ ప్రక్రియను వాయిదా వేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు చేసిన కొన్ని తీర్మానాలను సమావేశానికి హాజరైన నేతలు చర్చించి ఆమోదించాయి. కేంద్రం చేపట్టే చర్యలపై పోరాటానికి ప్రత్యేకంగా జేఏసీ ఏర్పాటు చేయబోతున్నట్టు నిర్ణయించారు. వివిధ పరిస్థితులు కారణంగా వివిధ పార్టీలు సమావేశానికి రాలేకపోయాయని నేతలు వివరించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వైసీపీ కూడా కూడా ఈ సమావేశానికి రాలేకపోయిందని అన్నారు. ఆ పార్టీ తమతోనే ఉందని ఎంపీ కనిమొళి ప్రకటించారు. వచ్చే సమావేశానికి ఆ పార్టీ కచ్చితంగా వస్తుందని అభిప్రాయపడ్డారు. రెండో సమావేశం హైదరాబాద్‌లో పెట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టాలిన్‌కు విజ్ఞప్తి చేశారు. మిగతా నేతలతో చర్చించి ఓ నిర్ణయానికి వద్దామని ఆయనకు స్టాలిన్ సూచించారు. జేఏసీని ఎవరు లీడ్ చేయాలనే వాటిపై త్వరలోనే క్లారిటీ వస్తుందని నేతలు తెలిపారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణ భారత రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోందనే అంశంపై చర్చించేందుకు తమిళనాడు రాజధాని చెన్నైలో అధికార పార్టీ అయిన డీఎంకే ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం శనివారం ప్రారంభమైంది. ఈ సమావేశంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ మాట్లాడారు. జనాభా ఆధారిత పునర్విభజన వల్ల దక్షిణ భారత రాష్ట్రాలకు చట్టాల రూపకల్పనలో ప్రాతినిధ్యం తగ్గుతుందని ఆయన ఆరోపించారు. సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామని అన్నారు. డీలిమిటేషన్‌పై ఈ అఖిలపక్ష సమావేశం చరిత్రాత్మకంగా నిలిచిపోతుంది. ప్రస్తుత జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరగకూడదు. దీన్ని మనమంతా వ్యతిరేకించాలి. పార్లమెంట్‌లో మన ప్రాతినిధ్యం తగ్గితే, అభిప్రాయాలను వ్యక్తీకరించే బలం కూడా తగ్గుతుంది. కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే నిధుల కోసం మనం పోరాటం చేయాల్సి వస్తుంది. మన సమ్మతి లేకుండానే చట్టాలు రూపొందుతాయి. ఆ నిర్ణయాలు మన ప్రజలపై ప్రభావం చూపుతాయి. విద్యార్థులు అవకాశాలు కోల్పోవాల్సి



వస్తుంది. రైతులకు మద్దతు తగ్గుతుంది. మన సంప్రదాయాలు, వృద్ధి ప్రమాదంలో పడతాయి. సామాజిక న్యాయం దెబ్బతింటుంది. ఈ కొత్త పరిణామాలతో సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతాం" అని సిఎం స్టాలిన్ వ్యాఖ్యానించారు. తమ నిరసన పునర్విభజనకు వ్యతిరేకంగా కాదని స్టాలిన్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. న్యాయబద్ధంగా, పారదర్శకంగా డీలిమిటేషన్ చేయాలనే తాము డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ.. "జనాభా పెరుగుదలను అరికట్టేందుకు కొన్ని దశాబ్దాలుగా పలు దక్షిణ భారత రాష్ట్రాలు కీలక చర్యలు చేపడుతున్నాయి. ఇందుకోసం అనేక విధానాలు కూడా తీసుకొచ్చాం. కానీ, కొన్ని రాష్ట్రాల్లో మాత్రం జనాభా వృద్ధి విపరీతంగా ఉంది. జనాభా నియంత్రణపై మన చర్యలకు ఎలాంటి రివార్డ్ లభించలేదు సరికదా, ఇప్పుడు రాజకీయ ప్రాతినిధ్యం కోల్పోయే ప్రమాదంలో పడ్డాం" అని అన్నారు. చెన్నై వేదికగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ నేతృత్వంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, విపక్ష నేతలు హాజరయ్యారు. తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. పంజాబ్, కేరళ రాష్ట్రాల ముఖ్యమంత్రులు భగవంత్ మాన్, పినరయి విజయన్, శిరోమణి అకాలీదళ్ అధ్యక్షుడు బల్వీందర్ సింగ్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. డీలిమిటేషన్ విషయంలో దక్షిణ భారత రాష్ట్రాలకు అన్యాయం జరిగేలా కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంతకుముందు కూడా చెప్పారు. అయితే ఈ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ తరపున ఏ పార్టీ రాకపోవడం గమనార్హం. అధికారంలోని టిడిపి, జనసేన పార్టీలు బిజేపీతో కూటమిలో ఉండగా.. రాష్ట్ర అధికారాల కోసం వైసీపీ కూడా హాజరుకాకపోవడం ఆశ్చర్యకరం. మరోవైపు ఈ సమావేశంపై బిజేపీ విమర్శలు చేసింది. నేతలు తమ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే ఈ సమావేశం నిర్వహిస్తున్నారని బిజేపీ నాయకురాలు తమిళిసై సౌందరరాజన్ ఆరోపించారు. కావేరీ జలాలు, ఇతర కీలక అంశాలపై ఇలాంటి అఖిలపక్ష సమావేశాలు ఎందుకు నిర్వహించట్లేదని ఆమె ప్రశ్నించారు.

# అప్పుడు కూడా జడ్జి యశ్వంత్ ఇంట్లో నోట్ల కట్టల కుప్ప!

**న్యూఢిల్లీ:** జస్టిస్ యశ్వంత్ వర్మ.. ఇప్పుడు దేశ వ్యాప్తంగా సంచలనంగా మారిన పేరు. భారీ అవినీతి ఆరోపణ నడుమ యశ్వంత్ పేరు ఇప్పుడు ప్రముఖంగా వినిపిస్తోంది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న యశ్వంత? వర్మ ఇంట్లో ఇటీవల అగ్ని ప్రమాదం జరగ్గా, అక్కడ పెద్ద ఎత్తున నోట్ల కట్టలు కనిపించాయని ఒకవైపు ఆరోపణలు.. వీటి విలువ కోట్ల రూపాయిలు ఉంటుందని మరొవైపు అంచనాలు. ఒకవైపు జస్టిస్ ఇంట్లో ఏమీ నగదు దొరకలేదని ఢిల్లీ అగ్ని మాపక చీఫ్ అన్నట్లు ఒకవైపు, తాను అనలేదని మళ్లీ మరొకవైపు. ఇవే వార్తలు గత రెండు రోజుల నుంచి. చక్కర్లు కొడుతున్నాయి. అంటే ఈ కేసుపై సమగ్ర దర్యాప్తు జరిగితేనే అసలు విషయం బయటకురాదు. న్యాయవవస్థలో ఉన్న ఒక జడ్జిపై ఆరోపణ వచ్చినప్పుడు దాన్ని 'లెక్క సరిచేసుకునే' బాధ్యత సదరు జడ్జిపై కూడా ఉంటుంది. ఇప్పటివరకూ జస్టిస్ యశ్వంత్ వర్మ నుంచి ఒక్క మాట పెదవి దాటలేదు.



మరి ఆయన మౌనం పాటిస్తున్నారా.. వెనుక ఉండి ఏమైనా 'కథ' నడిపిస్తున్నారా అనేది కూడా ప్రజల్లో అనుమానాలు రేకెత్తిస్తోంది.

2018లోనే వర్మపై సీబీఐ ఎఫ్ఐఆర్..!

తాజాగా జరిగింది ఒకటైతే,. 2018లో జస్టిస్ యశ్వంత్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదైంది. సింబాలి సుగర్ మిల్స్ కుంభకోణానికి సంబంధించి యశ్వంత్ పై కేసు ఫైల్ చేసింది సీబీఐ. దానికి ఆ సమయంలో యశ్వంత్ నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా వ్యవహరించారు. ఆ సమయంలో యశ్వంత్ వర్మ ఇంట్లో లెక్కల్లో చూపని భారీ నగదు దొరకడంతో సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. అయితే 2012 సంవత్సరంలో జనవరి, మార్చి నెలల మధ్యలో ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్(ఓబీసీ)కి సింభోలి షుగర్ మిల్స్ వందల కోట్లలో టోకరా వేసి ఘటన అప్పట్లో సంచలనమైంది.. సదరు బ్యాంకును మోసం సుమారు రూ. 148.59 కోట్లను అక్రమ మార్గంలో సింభోలి షుగర్ మిల్స్ ఖాతాలోకి మళ్లించారు. 5వేలు మంది రైతులకు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయడానికి బ్యాంక్ రుణానికి వెళ్లి, ఆ రైతుల పేర్లతో తప్పుడు పత్రాలు(కేవైసీ) సృష్టించి మోసానికి తెరలేపారు సింభోలి షుగర్ మిల్స్.

# చైనా దురాక్రమణను భారత్ ఎన్నటికీ అంగీకరించబోదు



సరిహద్దుల్లో చైనా దుందుడుకు వ్యవహారశైలిపై భారత్ మరోసారి మండిపడింది. తమ భూభాగాన్ని చైనా ఆక్రమించడాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించబోదని స్పష్టం చేసింది. కాగా, సరిహద్దు వివాదం పరిష్కారానికి చర్చల దిశగా ప్రయత్నాలు జరుగుతుంటే.. చైనా మాత్రం కవ్వింపులకు పాల్పడుతోంది. లఢఖ్ భూభాగంలోని కొన్ని ప్రాంతాల్లో కౌంటీలను ఏర్పాటు చేస్తోంది. ఈ విషయంపై ప్రతిపక్ష సభ్యులు పార్లమెంట్‌లో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. చైనా కౌంటీల నిర్మాణంపై కేంద్రానికి సమాచారం ఉందా..? అంటూ అడిగారు. ఈ ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. కౌంటీలతో పాటు సరిహద్దు ప్రాంతాల్లో చైనా చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టుల గురించి కూడా తమకు సమాచారం ఉందని వెల్లడించారు. భారత భూభాగాన్ని చైనా అక్రమంగా ఆక్రమించడాన్ని భారత ప్రభుత్వం ఎన్నటికీ అంగీకరించబోదని స్పష్టం చేశారు. చైనా పాల్పడుతున్న చట్టవిరుద్ధమైన, బలవంతపు ఆక్రమణను భారత్ చట్టబద్ధం చేయబోదన్నారు.

# విమానాలు సమయానికి రావట్లేదు..
# ఎయిర్ ఇండియాపై సుప్రియా సూలే అసహనం

దేశీయ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా సేవలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మొన్న ఈ మధ్య విమానంలో విరిగిపోయిన సీటును తనకు కేటాయించారంటూ కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ ఎయిర్ ఇండియాపై మండిపడిన విషయం తెలిసిందే. ఆ తర్వాత కూడా ఎయిర్ ఇండియా సేవలపై పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే సైతం అసహనం వ్యక్తం చేశారు. ఎయిర్ ఇండియా విమానాలు సమయానికి రావట్లేదని ఆమె ఆరోపించారు.



తాను గంటలకుపైగా వేచి ఉండాల్సి వచ్చిందంటూ అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'ఎయిర్ ఇండియా విమానాలు నిరంతరం ఆలస్యం అవుతున్నాయి. ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. మేం ప్రీమియం ఛార్జీలు చెల్లిస్తాము.. అయినప్పటికీ విమానాలు సమయానికి రావు. ఆలస్యం కారణంగా పిల్లలు, సీనియర్ సిటిజన్స్, నిపుణులు ఇలా ఎంతో మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నేను ఎయిర్ ఇండియా సంస్థకు చెందిన %ూ×%0508 విమానంలో ప్రయాణించా. దీని కోసం గంట 19 నిమిషాలు వేచి చూడాల్సి వచ్చింది. ఇలాంటి జాప్యాలు పునరావృతం కాకుండా ఆయా సంస్థలు బాధ్యతగా వ్యవహరించాలి. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలి. విమానయాన సంస్థలు జవాబుదారీతనంతో వ్యవహరించేలా కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి చర్యలు తీసుకోవాలి' అని ఆమె ఎక్స్ పోస్ట్‌లో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.

**విరిగిపోయిన సీటు ఇచ్చారు..**

విమానంలో విరిగిపోయిన సీటును తనకు కేటాయించినందుకు కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ గత నెల ఎయిర్ ఇండియాపై మండిపడ్డారు. ప్రయాణికుల నుంచి పూర్తి చార్జీలను వసూలు చేసి వారికి విరిగిపోయిన సీట్లను కేటాయించడాన్ని అనైతిక చర్యగా ఆయన అభివర్ణించారు. విమాన ప్రయాణంలో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని ఆయన ఎక్స్ వేదికగా పంచుకున్నారు. దీనికి వెంటనే ఎయిర్ ఇండియా స్పందించి మంత్రికి క్షమాపణలు చెప్పింది. ఆయనకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు కోరింది. తన అనుభవాన్ని చౌహాన్ వివరిస్తూ పూసాలో జరగనున్న రైతుల ప్రదర్శన శాలను, ప్రారంభించి కురుక్షేత్రలో ప్రకృతి సేద్యం మిషన్ సమావేశంలో పాల్గొనేందుకు తాను భోపాల్ నుంచి ఢిల్లీకి విమానంలో ప్రయాణించానని తెలిపారు. తనకు కేటాయించిన సీటులో కూర్చోగా అది విరిగిపోయి, కుంగిపోయి ఉండడాన్ని గమనించానని ఆయన చెప్పారు. ఇక ఆ తర్వాత బీజేపీ నేత జైవీర్ షెర్గిల్ సైతం ఎయిర్ ఇండియా సేవలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎయిర్ ఇండియాకు 'చెత్త ఎయిర్‌లైన్స్' విభాగంలో ఆస్కార్ అవార్డు ఇవ్వాలంటూ వ్యాఖ్యానించారు. సంస్థ అన్ని రికార్డులను బద్దలు కొట్టిందని వ్యాఖ్యానించారు. 'చెత్త ఎయిర్‌లైన్స్ విభాగంలో ఎయిర్ ఇండియా అన్ని రికార్డులను బద్దలు కొట్టింది. ఈ విభాగంలో ఎయిర్‌లైన్స్‌కు ఆస్కార్ అవార్డు ఇవ్వాలి. విరిగిన సీట్లు, చెత్త సిబ్బంది, దయనీయమైన గ్రౌండ్ సపోర్ట్ స్టాఫ్..' అంటూ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## బుల్లెట్లను పెనంపై వేడి చేసిన పోలీస్ అధికారి.. తర్వాత ఏం జరిగిందంటే?



**తిరువనంతపురం:** ఖాళీ బుల్లెట్లను పెన్నంపై వేడి చేసేందుకు పోలీస్ అధికారి ప్రయత్నించాడు. వాటిల్లో గన్‌పౌడర్ ఉండటంతో పేలుడు సంభవించింది. అయితే మంటలు వ్యాపించక పోవడంతో ప్రమాదం తప్పింది. ఈ విషయం తెలుసుకున్న పోలీస్ ఉన్నతాధికారులు ఈ సంఘటనపై దర్యాప్తునకు ఆదేశించారు. కేరళలోని కొచ్చిలో ఈ సంఘటన జరిగింది. మార్చి 10న త్రిపుణితురలోని కొచ్చి సిటీ పోలీసులకు చెందిన ఆర్మ్‌డ్ రిజర్వ్ క్యాంపులోని కిచెన్‌లో ఖాళీ బుల్లెట్లను పెన్నంపై వేడి చేసేందుకు ఒక పోలీస్ అధికారి ప్రయత్నించాడు. వాటిల్లో గన్‌పౌడర్ ఉండటంతో పేలుడు సంభవించింది. గ్యాస్ సిలిండర్లు ఉన్న ఆ కిచెన్‌లో మంటలు వ్యాపించకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ నేపథ్యంలో ఆ అధికారి నిర్లక్ష్యంపై అంతర్గతంగా దర్యాప్తు జరుపుతున్నారు.

కాగా, పోలీసు అధికారులు, ప్రముఖుల అంత్యక్రియల కోసం గన్‌పౌడర్ ఉన్న ఖాళీ బుల్లెట్లను వినియోగిస్తారని పోలీస్ అధికారి తెలిపారు. తుప్పు పట్టిన వాటిని వినియోగించేందుకు ఎండలో ఉంచుతారని చెప్పారు.

మరోవైపు ఒక పోలీస్ అధికారి అంత్యక్రియల కోసం ఖాళీ బుల్లెట్లను ఎస్ఐ సిద్ధం చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. అయితే కాస్త తుప్పుపట్టిన వాటిని ఎండలో ఉంచడం బదులుగా పెన్నంపై ఆయన వేడి చేసినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో వేడికి ఖాళీ బుల్లెట్లలో ఉన్న గన్‌పౌడర్ వల్ల పేలుడు సంభవించినట్లు వివరించారు. గ్యాస్ సిలిండర్లు ఉన్న ఆ కిచెన్‌లో మంటలు పెద్దగా వ్యాపించకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని అన్నారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## ఆన్‌లైన్ గేమింగ్ వెబ్‌సైట్స్‌పై కేంద్రం కొరడా



ఆన్‌లైన్ గేమింగ్ వెబ్‌సైట్లపై కేంద్రం కొరడా ఝుళిపించింది. జీఎస్టీ ఇంటెలిజెన్స్ అధికారులు అక్రమ ఆఫ్‌షోర్ ఆన్‌లైన్ గేమింగ్ సంస్థల 357 వెబ్‌సైట్‌లను బ్లాక్ చేశారని.. దాదాపు 2,400 బ్యాంక్ ఖాతాలను అటాచ్ చేసినట్లుగా ఆర్థిక మంత్రిత్వ శాఖ శనివారం తెలిపింది. రూ.126 కోట్లను ఫ్రీజ్ చేసినట్లు పేర్కొంది. మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్స్‌తో అప్రమత్తంగా ఉండాలని.. వాటిని ఎవరూ వినియోగించొద్దని డీజీజీఐ సూచించింది. కొన్ని సంస్థలను నమోదు చేయకుండా, ఆదాయాన్ని దాచిపెడుతూ జీఎస్టీ ఎగవేతలకు పాల్పడుతున్న చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్స్‌పై చర్యలు తీసుకున్నామని.. 357 వైబ్‌సైట్స్‌ని ఐటీశాఖ సమన్వయంతో బ్లాక్ చేసినట్లు మంత్రిత్వశాఖ పేర్కొంది. బెట్టింగ్, గ్యాంబ్లింగ్‌కు పాల్పడుతోన్న సుమారు 700 సంస్థలపై నిఘా వేసినట్లు పేర్కొంది. దేశం వెలుపల ఈ తరహా సంస్థలు నడుపుతోన్న పలువురు భారతీయులపై డీజీజీఐ మరో ఆపరేషన్ చేపట్టి.. వారికి సంబంధించిన 166 ఖాతాలను బ్లాక్ చేసింది. ఈ సందర్భంగా ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నది. చాలామంది బాలీవుడ్ ప్రముఖులు, క్రికెటర్లు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్స్ ఈ ప్లాట్‌ఫామ్స్‌కు ప్రచారం నిర్వహిస్తున్నట్లుగా గుర్తించినట్లు పేర్కొంది. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. ఆ ప్లాట్‌ఫామ్స్ వ్యక్తుల ఆర్థిక భద్రతను దెబ్బతీసే అవకాశం ఉందని.. దేశ భద్రతను దెబ్బతీసే కార్యకలాపాలకు అవి పరోక్షంగా మద్దతు ఇచ్చే అవకాశాలున్నాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. జీఎస్టీ చట్టం ప్రకారం.. ఆన్‌లైన్ గేమింగ్‌కు 28శాతం జీఎస్టీ విధిస్తున్నారు. ఈ రంగంలో పని చేస్తున్న సంస్థలు జీఎస్టీ కింద రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుంది. రాబోయే ఐపీఎల్ సీజన్‌తో సహా చట్టవిరుద్ధమైన గేమింగ్ కార్యకలాపాలను అరికట్టేందుకు మరింత కఠిన చర్యలు ఉంటాయని పేర్కొంది.

## డీలిమిటేషన్ మెడపై వేలాడుతున్న కత్తి
## కేరళ సీఎం విజయన్

డీలిమిటేషన్ అంశంపై చెన్నైలో విపక్షాల నేతలు సమావేశమయ్యారు.



తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. డీలిమిటేషన్‌పై న్యాయ పోరాటం చేస్తామని స్టాలిన్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కేరళ సీఎం పీ విజయన్ మాట్లాడారు. పార్లమెంట్ నియోజకవర్గాల డీలిమిటేషన్ అంశంపై మెడపై వేలాడుతున్న కత్తిలా ఉందన్నారు. ఎవరితోనూ చర్చించకుండానే డీలిమిటేషన్ అంశంపై బీజేపీ అడుగులు వేసిందని ఆరోపించారు. ఇది రాజ్యాంగానికి వ్యతిరేకమని, ప్రజాస్వామ్య ప్రక్రియకు విరుద్ధమని అభివర్ణించారు. జనాభా ప్రాతిపదికన లోక్‌సభ స్థానాల డీలిమిటేషన్ జరిగితే సీట్లు తగ్గుతాయన్నారు. బీజేపీ అధినేత, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్ ఓ వీడియో సందేశంలో జేఏసీ సమావేశం చాలా కీలకమైందన్నారు. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్.. జనాభాను నియంత్రించే రాష్ట్రాలకు అన్యాయమన్నారు. జనాభా ప్రాతిపదికన మాత్రమే డీలిమిటేషన్ చేయకూడదనేది తమ డిమాండ్ అన్నారు. అన్ని సందేహాలను నివృత్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని పార్టీలతో సవివరంగా చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో డీలిమిటేషన్‌పై నేతలు తీర్మానం చేశారు. డీలిమిటేషన్ అంశంపై ప్రజాస్వామ్య పద్ధతిలో అన్ని వాటాదారులతో సవివరమైన చర్చలు జరపాలని తీర్మానం డిమాండ్ చేశారు. 42వ, 84వ, 87వ రాజ్యాంగ సవరణలను పరిరక్షించాలని.. అందులో జనాభా నియంత్రణ చర్యలు అమలు చేయబడినట్లుగా నేతలు పేర్కొన్నారు. తద్వారా దేశ జనాభాను నియంత్రించవచ్చని.. జనాభా నియంత్రణ చేసిన రాష్ట్రాలను శిక్షించకూడదని నేతలు పేర్కొన్నారు. జేఏసీ తర్వాతి మీటింగ్ హైదరాబాద్‌లో జరుగనున్నది. ఇంకా తేదీ ఖరారు కాలేదు. సమావేశంలో డీఎంకే ఎంపీ కనిమొళి మాట్లాడుతూ ప్రతిపాదిత డీలిమిటేషన్‌లో పారదర్శకత లోపించిందని, ఇందుకు సంబంధించి వివిధ వాటాదారులతో ఎలాంటి చర్చ జరగలేదని అన్నారు. 1971 జనాభా లెక్కల ఆధారంగా పార్లమెంట్ స్థానాలపై విధించిన నిషేధాన్ని మరో 25 ఏళ్ల పాటు పొడిగించాలని డిమాండ్ చేశారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.